RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 ‖ సంచిక : 61 ‖ గుంటూరు ‖ గురువారం, జూలై 03, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

## రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా కుప్పం

- ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి
- గ్యాస్ కనెక్షన్ల నుంచి సౌర విద్యుత్ వరకు..
- కుప్పంలో సంక్షేమ కార్యక్రమాలు శుభారంభం
- శాశ్వతంగా విద్యుత్ ఛార్జీలు చెల్లించే పనిలేకుండా ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు
- కుప్పం రూపురేఖలు మార్చబోతున్నాం
- రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా నియోజకవర్గం నిలవబోతోంది
- "అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా ఉండాలి
- సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి.



చిత్తూరు/కుప్పం

కుప్పంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం బెంగళూరు నుంచి కుప్పం చేరుకున్న సీఎంకు జిల్లా, కుప్పం నియోజకవర్గ నేతలు, కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆపై కుప్పంలో పలు కార్యక్రమాలను ప్రారంభించిన సీఎం.. శాంతిపురం మండలం తుంశి వద్ద ఏపీ మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొన్నారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా మొత్తం రూ.1292.74 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి .



## నాకు ఇంకేం ఆప్షన్ ఉంది చెప్పండి?

- డీకేఎస్ ఆసక్తికర వ్యాఖ్యలు
- బీజేపీ, జేడీఎస్‌ల సెటైర్లతో అది జరగొచ్చని జోరుగా ప్రచారం
- కర్ణాటకలో ముఖ్యమంత్రి త్వరలోనే మారతారంటూ ఊహాగానాలు
- "నన్ను సీఎంగా చేయాలని నేరు ఎవరినీ కోరలేదు
- నాకు మద్దతుగా మాట్లాడమని ఎవరినీ పురమాయించలేదు



## ఇదంతా రాజకీయ డ్రామా

- భారాస ఉనికి కోసమే తెరపైకి బనకచర్ల అంశం
- మిగతావాళ్లు ఆయన ట్రాప్‌లో పడి మాట్లాడుతున్నారు.
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ అంశంపై ఎక్కడా మాట్లాడటం లేదు
- బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకి ఏ విధమైన నష్టమూ జరగదు.



## హిమాచల్‌ప్రదేశ్‌కు కేంద్రం సవతితల్లి ట్రీట్‌మెంట్

- ఆ రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధుల మంజూరులో కేంద్రం తాత్సారం చేస్తోంది
- భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో 2023లో హిమాచల్‌ప్రదేశ్‌కు భారీ నష్టం వాటిల్లింది
- హిమాచల్‌ప్రదేశ్‌లో పరిస్థితులను చక్కదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ రూ.4,500 కోట్లు ఇచ్చింది
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే

## కోవిడ్19 వ్యాక్సిన్ వల్ల గుండెపోటు

- ఆకస్మిక మరణాలకు.. కొవిడ్ టీకాలకు సంబంధం లేదు..
- స్పష్టం చేసిన ఐసీఎంఆర్-ఎయిమ్స్ స్టడీ..!
- భారత వైద్య పరిశోధనా మండలి ఎయిమ్స్ సంయుక్తంగా అధ్యయనం
- కరోనా మహమ్మారి తర్వాత 40 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారిలో హార్ట్ ఎటాక్స్ పెరిగినట్లు నివేదికలు






## సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణకు చర్యలు

- రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత
- అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు
- జైళ్లలో గత ఐదేళ్లుగా కనీసం సీసీ కెమెరాలు కూడా పని చేయని పరిస్థితి ఉంది
- గ్రామస్థాయి నుంచి దాదాపు లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యం

## అండగా ఉంటాం

### సింగయ్య, జయవర్ధన్ కుటుంబాలకు వైఎస్ జగన్ భరోసా
### పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని, ఆదుకుంటాం

- తొలుత చీలి సింగయ్య భార్య లూర్దు మేరి, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులు జగన్‌ను కలిశారు.
- సత్తెనపల్లికి చెందిన పాపసాని వెంకట జయవర్ధన్‌రెడ్డి గుండెపోటుకు గురై మృతి చెందిన సంగతి తెలిసిందే
- ఈ కుటుంబానికి కూడా వైఎస్సార్‌సీపీ అండగా నిలిచింది.



తాడేపల్లి

తన రెంటపాళ్ల పర్యటనలో మృతి చెందిన చీలి సింగయ్య, పాపసాని వెంకట జయవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి ఆ రెండు కుటుంబాలను రప్పించుకున్న ఆయన.. పార్టీ తరపున అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. తొలుత చీలి సింగయ్య భార్య లూర్దు మేరి, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులు జగన్‌ను కలిశారు. ఇప్పటికే ఆ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా నిలిచింది. రూ.10 లక్షల ఆర్థిక సాయం కూడా అందజేసింది. ఈ తరుణంలో సింగయ్య కుటుంబ సభ్యులను ఓదార్చిన వైఎస్ జగన్.. పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని, ఆదుకుంటామని .



## షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్ష

- ఆడియో లీక్ వ్యవహారంలో.. ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ కోర్టు ధిక్కరణ కింద ఆమెకు ఈ శిక్ష విధించిందని సమాచారం.
- గత ఏడాది అక్టోబర్‌లో షేక్ హసీనా.. రాజకీయ నాయకుడు షకీల్ అకాండ్ బుల్బుల్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ లీక్
- ఆమెతో పాటు అప్పటి నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదు

## మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ రిలీఫ్

- ఆ వస్తువులపై పన్ను తగ్గించే యోచనలో కేంద్రం..?
- నిత్యావసర వస్తువులపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారాన్ని తగ్గించాలని యోచనలో కేంద్రం
- ఈ మార్పుల వల్ల ప్రభుత్వ ఖజానాపై సుమారు రూ. 40,000 కోట్ల నుంచి రూ. 50,000 కోట్ల భారం పడొచ్చని అంచనా.

## 'బాబు అనుకూల మీడియానే జగన్ బలం చూసింది.. ఒప్పుకుంది'

- పార్టీ కోసం పనిచేసిన వారికి తప్పకుండా ప్రాధాన్యం ఉంటుందని హామీ
- ఇదే సమయంలో చంద్రబాబు మోసాలను ప్రజల్లో ఎండగట్టాల్సిన బాధ్యత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై ఉంది
- పెన్షన్లు పెంచామని చంద్రబాబు చెప్పుకుంటున్నారు
- దీనిపై ప్రజలే సమాధానం చెబుతారు : ఎంపీ వైవీ సుబ్బారెడ్డి.



## సంపాదకీయం

### రహదారి భద్రతకు 'ఎఐ' సాయం

దేశంలో రోడ్డు ప్రమాదాలు రానురాను విపరీతంగా పెరుగుతున్నాయి. 2023 లో దాదాపు 1.73 లక్షల మంది ప్రాణాలు కోల్పోగా, 2024లో 4.8 లక్షల మంది కన్నా ఎక్కువ మంది చనిపోయారు. అంటే 2023 కన్నా 4.2 శాతం ఎక్కువ. ప్రతి మూడు నిమిషాలకు ఒకరు వంతున రోజుకు 474 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. బాధితుల్లో ఐదో వంతు మంది పాదచారులు కాగా, టూవీలర్లు నడిపేవారు, ముఖ్యంగా హెల్మెట్ ధరించని వారు 44 శాతం వరకు ఉన్నారు. ఎక్కువగా మనుషులను చంపుతున్నది ఓవర్ స్పీడే. మరణాల్లో రెండింట మూడొంతులు ఓవర్‌స్పీడ్ వల్లనే జరుగుతున్నాయి. ఇది మేలుకోవలసిన హెచ్చరిక. ఈ ధోరణిని అరికట్టడానికి కృత్రిమ మేధ (ఎఐ) వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలు ఉపయోగపడతాయని అధ్యయనాల్లో తేలింది. పుణె వంటి నగరాల్లో ప్రజా రవాణా వ్యవస్థలు స్మార్ట్ కెమెరాలను వినియోగించడం ప్రారంభించాయి. డ్రైవర్లు మగతగా ఉన్నారా? పరధ్యానంలో ఉన్నారా? సిగ్నల్స్‌ను దాటుకుని స్పీడ్‌గా వెళ్తున్నారా? ఇలాంటి అపసవ్య విధానాలను ఈ స్మార్ట్ కెమెరాలు పట్టేస్తాయి. కెమెరాల నుంచి, స్టీరింగ్ నమూనాల నుంచి బ్రేకుల ఒత్తిడినుంచి డేటా సేకరిస్తారు. అలాగే డ్రైవర్ ఎన్నిసార్లు కనురెప్పలు మూస్తూ తెరుస్తూ ఉన్నాడో, తరచుగా వాహనం ఎన్నిసార్లు అదుపు తప్పిందో, రెడ్‌లైట్ సిగ్నల్ వద్ద డ్రైవర్ ఎలా ప్రమాదకరంగా ప్రవరిస్తున్నాడో తెలిసిపోతుంది. అలాంటి సమయాల్లో హెచ్చరికలు వస్తాయి. కొన్ని సార్లు కీచుమని శబ్దం రూపంలోనూ, మరికొన్ని సార్లు స్టీరింగ్ వీల్ ప్రకంపించడం ద్వారాను హెచ్చరికలు వస్తుంటాయి. డ్రైవర్ల జీవితం ఎక్కువగా రోడ్లపైనే సాగుతుంది. ఎఐ వ్యవస్థ డ్రైవింగ్ అవర్స్‌ను ట్రాక్ చేయడమే కాదు, వారు స్మార్ట్‌గా డ్రైవ్ చేయడానికి సహాయపడుతుంది. ఎప్పుడు కళ్లు మత్తుతో పడినా లేదా సిగ్నల్స్‌కు స్పందించే సమయం జారిపోయినా విపత్తును పసిగట్టి తక్షణం విశ్రాంతి తీసుకోవాలని డ్రైవర్‌లకు హెచ్చరిస్తుంది.

ఓవర్ స్పీడ్‌తో వాహనం వెళ్తున్నప్పుడు స్వయం చాలకంగా నియంత్రించడం, ముందున్న వాహనానికి ఈ వాహనానికి మధ్య దూరాన్ని గమనించి అవసరాన్ని బట్టి వేగాన్ని తగ్గించడం లేదా పెంచడం చేస్తుంది. డ్రైవర్లు ఒత్తిడికి గురికాకుండా సౌకర్యవంతంగా ఉండే వరకు ఏకాగ్రతను పెంచుతుంది. అయితే ఇక్కడ కీలకమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎఐ ఆధారిత డ్రైవింగ్ వ్యవస్థ విఫలమైతే ఎవరు బాధ్యత వహిస్తారు? డ్రైవర్లా లేక సాంకేతిక గణాంకాలా? ఈ ఆటోమేషన్‌పై ఆధారపడడం పెరిగితే డ్రైవర్లకు అవగాహన, సహజమైన ప్రతిస్పందన సామర్థం తగ్గిపోతాయా? ఇవన్నీ ముమ్ముందు జాగ్రత్తగా క్రమాంకనం చేయవలసి ఉంది. కృత్రిమ మేధ వ్యవస్థలకు వాతావరణ మార్పులు, నిలకడ లేని మానవ ప్రవర్తన, అస్థిరమైన మౌలిక సదుపాయాలు వంటి కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. వీటి నమూనాలు నియంత్రిత అమరికల్లో బాగానే పనిచేస్తాయి. కానీ అస్తవ్యస్తమైన ట్రాఫిక్ జామ్‌లోకి ప్రవేశించినా లేదా గ్రామీణ రహదారుల్లో వెలుతురు సరిగ్గా లేకపోయినా వాటి పనితీరు సరిగ్గా ఉండదు. అమెరికా, జర్మనీ వంటి దేశాల్లో ఎఐ డేటా ఆధారిత పర్యవేక్షక వ్యవస్థలను ప్రయోగాత్మకంగా వాణిజ్య నౌకల్లో వినియోగించగా, నౌకలు ఢీకొనే ప్రమాదాలు 30 శాతం వరకు తగ్గాయని తేలింది. అదే విధంగా భారత దేశంలో బస్సుల్లో డ్రైవర్లకు సహాయక హెచ్చరికల పైలట్ ప్రణాళికలను కొన్ని చోట్ల అమలు చేయగా, ప్రమాదాలు చాలా వరకు తగ్గాయని తేలింది. రవాణా వ్యవస్థలో కృత్రిమ మేధ సహాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం ఏమంత కష్టం కాదు. ఇదిలా ఉండగా కృత్రిమమేధ సాయంతో అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఢిల్లీ గురుగ్రామ్ ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవేపై అందుబాటులోకి కేంద్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా తీసుకు రావడం చెప్పుకోదగిన విశేషం. దీంతో దేశంలోనే మొట్టమొదటి ఎఐ ఆధారిత స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్ కలిగిన డిజిటల్ హైవేగా ఈ రహదారి గుర్తింపుపొందింది. ట్రాఫిక్‌ను పర్యవేక్షించడం, ప్రమాదాలను గుర్తించి హెచ్చరించడం ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం. ఈ రహదారిపై సీటు బెల్టు ధరించకుండా ప్రయాణిస్తే అత్యాధునిక కెమెరాలు టక్కున పట్టేస్తాయి. ఒకే టూవీలర్‌పై ముగ్గురు ప్రయాణించడం, ఓవర్ స్పీడ్ తదితర 14 రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలను ఈ ఎటిఎంఎస్ వ్యవస్థ పట్టుకుంటుంది. దీనికి ఎన్ఐసి ఇ చలానా పోర్టల్‌ను కూడా అనుసంధానం చేశారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే పోలీసులకు సమాచారం వెంటనే అందుతుంది. ఈ ఎటిఎంఎస్‌లో ఐదు రకాల వ్యవస్థలు ఉంటాయి.

ట్రాఫిక్ మోనిటరింగ్, ప్రమాదాల వీడియో చిత్రీకరణ, వాహన వేగం, వివిధ సందేశాలతో కూడిన సైన్‌బోర్డులు, సెంట్రల్ కంట్రోల్ రూమ్ వంటివి ఇందులో ఇమిడి ఉంటాయి. ఇందులోని కమాండ్ సెంటర్ అనేది డిజిటల్ బ్రెయిన్‌గా వ్యవహరిస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే స్థానిక , జాతీయ రహదారి సిబ్బందికి సమాచారం అందిస్తుంది. దట్టమైన పొగమంచు ఏర్పడినా, రహదారిపై అడ్డంకులు ఉన్నా, రహదారుల్లోకి జంతువులు ప్రవేశించి స్వైరవిహారం చేసినా, సంబంధిత సిబ్బందిని ఈ వ్యవస్థ అప్రమత్తం చేస్తుంది. ఈ ప్రక్రియను దేశవ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై అమలు చేయడానికి కేంద్రం యోచిస్తోంది. ఇది కార్యరూపం దాల్చితే రహదారులపై ప్రమాదాలు చాలా వరకు తగ్గుతాయి. అలాగే రహదార్లు ఆధునిక సాంకేతికతను సంతరించుకుంటాయి.

# 63 వసంతాల చిత్రరాజం

తెలుగు ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసి, నాటి, నేటి తరాల సినిమా ప్రేక్షకుల ఆదరాన్ని చూరగొన్న అలనాటి చిత్ర రాజం గుండమ్మ కథ. తెలుగు చిత్ర సీమలో క్షణం తీరిక దొరకని అగ్రశ్రేణి నటులతో నిర్మించిన మల్టీ స్టారర్ సినిమా అది. 1962 జూన్ 7న విడుదలై 63 వసంతాలు పూర్తి చేసుకున్న ఆ చిత్రం నిర్మాణం వెనక విశేషాలు ఎన్నో...ఎన్నెన్నో... ఎన్టీఆర్, ఏఎన్నార్ లాంటి హీరోలు ఉన్నా, "గుండమ్మ కథ" అని సూర్యకాంతం పాత్ర పేరుమీద సినిమా పేరు పెట్టడమే గొప్ప వైవిధ్యం. జానపద బ్రహ్మగా పేరొందిన విఠలాచార్య కన్నడంలో "మనె తుంబిద హెణ్ణు" పేరిట కుటుంబ కథాచిత్రాన్ని ముందుగా తీశారు. నిర్మాత అయిన విఠలాచార్య, చిత్ర నిర్మాణానికి వాహినీ స్టూడియోస్ అధినేత బి.నాగిరెడ్డి సహకారం తీసుకున్నారు. ఆ కృతజ్ఞతతో నాగిరెడ్డి అడగగానే సినిమా హక్కులను విఠలాచార్య ఆయనకి ఇచ్చేశారు.. అయితే ఇందులో గుండమ్మ కుటుంబ వ్యవహారాలు నాటకీయంగా సాగుతూ, నాగిరెడ్డికి తమాషాగా అనిపించాయి. దాంతో విజయా ప్రొడక్షన్స్ చరిత్రలోనే "తొలిసారి ఓ రీమేక్" చేసేందుకు సిద్ధపడ్డారు. కథలో చిన్న చిన్న మార్పులు చేసి డి.వి.నరసరాజుతో ట్రీట్మెంట్, మాటలు రాయించారు నాగిరెడ్డి. సినిమాకు దర్శకునిగా నాగిరెడ్డి సోదరుడు బి.ఎన్.రెడ్డిని అనుకున్నారు. అయితే బి.ఎన్.రెడ్డి కళాత్మక చిత్రాల తరహా దర్శకుడు కావడమూ, ఇది ఆయన తరహా సినిమా కాకపోవడంతో పాటు బి.ఎన్.రెడ్డి లాంటి అగ్ర దర్శకుడు ఓ రీమేక్ సినిమా చేస్తే బాగుండ దన్న ఆలోచనతో, నాగిరెడ్డే ఇతర దర్శకునితో చేద్దామని నిర్ణయించు కున్నారు. పి.పుల్లయ్య దర్శకత్వం వహిస్తే బావుంటుందని, ఆయనకు నరసరాజు సిద్ధం చేసిన డైలాగ్ వెర్షన్ పంపారు. అది చదివిన పుల్లయ్య ఈ కథ, ట్రీట్మెంట్ నాకు నచ్చలేదు అని ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారు. దాంతో సినిమా నిర్మాణం మళ్ళీ వెనుక బడింది. ఈ స్క్రిప్ట్ తన సన్నిహితుడు, సహ నిర్మాత, రచయిత అయిన చక్రపాణికి ఇచ్చారు నాగిరెడ్డి. అయితే చక్రపాణికి గుండమ్మ కుటుంబ వ్యవహారాలు, ఆ పాత్రలు బాగా నచ్చిన నాగిరెడ్డి మాత్రం ఎలాగైనా సినిమా తీయాల్సిందేనన్న పట్టుదలతో ఉండిరి. ఇక చక్రపాణి మొత్తం స్క్రిప్టును తిరగరాసే పనిలో, "విలియం షేక్స్పియర్ రాసిన ద టేమింగ్ ఆఫ్ ద ష్రూ" నాటకంలో కథానాయికల పాత్రలను, వారి స్వభావాలను ఆధారం చేసుకుని కథను తిరగ రాశారు.సినిమాకు దర్శకునిగా చివరకు కమలాకర కామేశ్వరరావుని ఎంచుకున్నారు నాగిరెడ్డి. తర్వాత చక్రపాణి తిరగ రాసిన కథకు ట్రీట్మెంట్, సీనిక్ ఆర్డర్ కోసం చక్రపాణితో, కమలాకర కామేశ్వరరావు, డి.వి.నరసరాజు కథా పర చర్చలు జరిపారు. ఆ చర్చల్లో భాగంగా అప్పటివరకూ ఉన్న గుండమ్మ భర్త పాత్రను తొలగించి, గుండమ్మను వితంతువుగా చూపిద్దామని చక్రపాణి నిర్ణయించారు. మిగతా గుండమ్మ కుటుంబాన్నంతా యధాతథంగా వాడుకున్నారు. సినిమా అనుకున్ననాడే గుండమ్మ పాత్రకు సూర్యకాంతం అయితేనే సరిపోతారని భావించారు. గుండమ్మ నిజానికి తెలుగుపేరు కాదు కన్నడ పేరు. కన్నడంలోని ఈ సినిమా మాతృకలో ఓ పాత్ర పేరు గుండమ్మ. కథను తిరగరాసే క్రమంలో ఆ గుండమ్మ పాత్రను ప్రధానపాత్రగా చేసుకుని, అదే పేరు పెట్టాలని నిర్ణయించారు చక్రపాణి. , "ఇందులో ఏముంది, పెడితే అదే తెలుగు పేరు అవుతుంది" అని గుండమ్మ అన్న పేరే ఖాయం చేశారు. సినిమాలో నటించిన ఇద్దరు కథానాయకులు ఎన్టీఆర్, ఏఎన్నార్ అప్పటికే తెలుగు సినిమా పరిశ్రమలో టాప్ హీరోలు. సినిమా విడుదల సమయంలో టైటిల్స్ లో ఎవరి పేరు ముందు వేయాలి, ఎవరిది తర్వాత వేయాలి వంటి సందేహాలు వచ్చాయి. అయితే పరిష్కార మార్గంగా అసలు తెరపై పేర్లే వేయకుండా ఫోటోలు చూపించాలని నిర్ణయించుకున్నారు. మొదట ఎన్టీ రామారావు, నాగేశ్వరరావు, సావిత్రి, జమున, ఎస్వీ రంగారావుల ఫోటోలు ఒకేసారి తెరపై వేసి, తర్వాత ఒకేసారి సూర్యకాంతం, ఛాయాదేవి, రమణారెడ్డి, హరనాథ్, ఎల్.విజయలక్ష్మిల ఫోటోలు వేశారు. సినిమాలో ముఖ్యపాత్రలు వేసిన ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి, ఎస్.వి. రంగారావు, సూర్యకాంతం తదితరులు పరిశ్రమలో చాలా బిజీ ఆర్టిస్టులు. వీళ్ళందరిపై ఒకేసారి షూటింగ్ చేయాలంటే వాళ్ళ డేట్స్ కలిసేవి కాదు. విజయా వారికి చెందిన వాహినీ స్టూడియోలో గుండమ్మ ఇంటి సెట్ వేసి ఉంచారు. రోజూ ఉదయం చక్రపాణి ఆఫీసుకు వెళ్లి, రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, ఎస్వీఆర్ మొదలైన నటులకు ఫోన్ చేసేవారు. ఫోన్లో ఆరోజు వాళ్ళ షెడ్యూల్ ఏమిటో కనుక్కునే వారు. వచ్చిన వాళ్ళలో స్క్రిప్ట్ ని బట్టి వాళ్ళ మధ్య కాంబినేషన్ సీన్లు చూసుకుని షూటింగ్ చేసేవారు. సినిమాలో "కోలో కోలోయన్న" పాట ఎన్టీఆర్ – సావిత్రి, ఏఎన్నార్ – జమున జంటలు పక్కపక్కనే ఉండి పాడుకుంటున్నట్టు చూపించారు. కానీ నలుగురు ఒకేసారి కలిసి చేయనే లేదు. ఎవరికి ఎప్పుడు ఖాళీవుంటే వారితో అప్పుడు పాటను తీసేశారు. ఎడిటింగ్ లో ఆ తేడాలు తెలియ కుండా బహు జాగ్రత్తపడ్డారు.సినిమా విడుదలకు ఇంకా పదిరోజుల సమయం ఉందనగానే, ఎల్వీ ప్రసాద్ ఇంట్లో జరిగిన పెళ్ళి వేడుకల్లో గుండమ్మ కథ సినిమాను ప్రదర్శించగా సినీ రంగ ప్రముఖులు పలువురు విమర్శనాస్త్రాలు సంధించారు. నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి, జమున, ఎస్.వి.రంగారావు, సూర్యకాంతం, ఛాయాదేవి , రమణారెడ్డి , హేమలత , హరనాథ్ , ఎల్ విజయలక్ష్మి , ముక్కామల, ఋష్యేంద్ర మణి, రాజనాల తదితర అగ్ర నేతల మేలు కలయిక కూర్పుతో, గుండమ్మకథ సినిమా జూన్ 7, 1962న రాష్ట్ర వ్యాప్తంగా విడుదలై హౌస్ ఫుల్ కలెక్షన్లతో నడిచి సదరు విమర్శలను త్రిప్పి కొట్టి, రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే.ఎంత హాయి ఈ రేయి, ఎంత మధుర మీ హాయిబీ కోలోకోలో యన్నకోలో నాసామి కోమ్మలిద్దరు మాంచిజోడుబీ ప్రేమయాత్రలకు బృందావనము నందనవనము ఏలనోబీ మౌనముగా నీ మనసు పాడిన వేణుగానమును వింటిలేబీ లేచింది నిద్ర లేచింది మహిళాలోకం దద్దరిల్లింది పురుష ప్రపంచంబీ వేషము మార్చెనూ భాషను మార్చెను మోసము నేర్చెను అసలు తానే మారెనుబీ సన్నగవీచే చల్లగాలికి కనులు మూసినా కలలాయేబీ అలిగిన వేళనే చూడాలి గోకుల కృష్ణుని అందాలూ లాంటి పాటలు చిరస్థాయిగా నిలిచాయి.

# రాంచందర్ రావు చేతుల్లో బీజేపీ భవితవ్యం

తెలంగాణ బీజేపీకి కొత్త ఆశగా నిలిచిన పేరు – ఎన్. రాంచందర్ రావు. ఆలోచనలతో నడిచే ఈ న్యాయవాది నాయకుడు, ఉద్యమ కాలం నుంచి పార్టీకి అంకితంగా పనిచేస్తూ స్వచ్ఛత, మితభాష, సుశీల రాజకీయాల ప్రాతినిధ్యంగా ఎదిగిన వ్యక్తిత్వం. తెలంగాణ రాష్ట్రంలోని బీజేపీ రాజకీయాల్లో ఆయా కాలాల్లో వచ్చిన ఒడిదుడుకులను పక్కదారి మళ్ళించి, పార్టీకి గౌరవాన్ని, నాయకత్వాన్ని, సామర్థ్యాన్ని కలిగించే బాధ్యత ప్రస్తుతం ఆయన భుజాలపై ఉంది. రాంచందర్ రావు రాజకీయ జీవితానికి మూలం న్యాయవాదిగా ఉన్న సుదీర్ఘ అనుభవమే. హైకోర్టు అడ్వకేట్‌గా తన వృత్తిలో ప్రశంసలు అందుకుంటూనే, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. బహుళ విభాగాల సమస్యలపై లోతుగా అవగాహన ఉన్న ఆయనకు ప్రజల సమస్యలపై స్పందించే తీరు ప్రత్యేకత. ఓనాటి ఉద్యమం లోనే కాదు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో సభ్యుడిగా ఉన్నపుడూ బలమైన వాదనలతో ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆయన వాక్చాతుర్యంతో, సూత్రబద్ధమైన నడవడికతో బీజేపీ గొప్ప ప్రతినిధిగా నిలిచారు. రాంచందర్ రావులోని ప్రధాన బలమేది అంటే – అంతర్గత కలహాలను ప్రశాంతంగా ఎదుర్కొని, వర్గ పోరాటాలను దరి చేరకుండా వహరించగల నైపుణ్యం. ఆయనకు పార్టీలో అనేక వర్గాల్లోనూ మంచి సంబంధాలు ఉన్నాయి. క్రమశిక్షణ, కార్యకర్తల పట్ల గౌరవం, భావోద్వేగాలకు లొంగకుండా వ్యవహరించగల నిబద్ధత వంటి లక్షణాలు ఆయన నాయకత్వాన్ని ప్రత్యేకంగా నిలబెడు తున్నాయి. పార్టీలోకి వచ్చిన నూతన నేతలతో పాటు పాత క్యాడర్‌ను సమన్వయపరిచే లోక నాయకత్వ ధోరణి ఆయనది. ఒక్కసారిగా ఉత్తరాధికారాన్ని సొంతం చేసుకోవాలన్న ఆతురత ఆయనలో కనిపించదు. బదులుగా, నిశ్చింతగా, నిర్లక్ష్యంగా కాకుండా సమగ్ర వ్యూహంతో పార్టీని ముందుకు నడిపించే శక్తి ఆయనకు ఉంది. కార్యకర్తల మూడ్, వర్గీయ పరస్పర అభిప్రాయ భేదాల నేపథ్యంలో కలుపుగోరుగా వ్యవహరించే నేతగా ఆయనపై ఆంతర్గతంగా విశ్వాసం పెరుగుతోంది. రాంచందర్ రావు బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లగల నాయకుడు. ఆయన మాటల్లో ప్రత్యేక ధ్వని, ప్రజల పట్ల గౌరవ భావం, అధిపత్య భావన లేకుండా వ్యవహరించే మానవతా శైలి – ఇవన్నీ సమకాలీన రాజకీయాల్లో అరుదైన విలువలు. ఆయన వ్యక్తిత్వంలో రాజకీయ ప్రతిభతో పాటు సాంస్కృతిక అభిరుచి, సామాజిక స్పృహ, చట్టాలపై లోతైన అవగాహన కనిపిస్తుంది.తెలంగాణ బీజేపీకి ప్రస్తుతం ఉన్న అనేక సమస్యలు – వర్గీయ పోరు, అసంతృప్తులు, కమ్యూనికేషన్ లోపం, ప్రజల్లో నమ్మక బలహీనత వంటి వాటిని అధిగమించాలంటే ఒక మిశ్రమ నేత అవసరం. బహుళ విభాగాలపై పట్టు ఉన్నవాడు కావాలి. ప్రజల్లో విశ్వసనీయత కలిగినవాడు కావాలి. పార్టీ కార్యచరణను నిర్వాహకంగా పటిష్టంగా మలచ గలవాడు కావాలి. ఆ మూడింటి కలయిక రాంచందర్ రావులో ఉంది.ఆయన పార్టీకి పరిమితమైన నేత మాత్రమే కాదు. నైతిక విలువలతో కూడిన ప్రజా ప్రతినిధిగా, కార్యకర్తలకు మార్గదర్శిగా, సమర్థ శక్తిగా మారగల నాయక శక్తి ఆయనలో స్పష్టంగా కనిపిస్తుంది. రాజకీయ లబ్దులకోసం కాదు, పార్టీ పునర్నిర్మాణం కోసం ఆత్మార్పణ పూరితంగా పనిచేయగల తీరు ఆయనకి ప్రత్యేకమైన స్థానం కల్పిస్తుంది. ఈ సమయంలో బీజేపీకి కావాల్సినది రాద్ధాంత శబ్దాలు చేసే నేతలు కాదు. శబ్దాన్ని కార్యాచరణగా మార్చగల సుదీర్ఘ దృక్కోణం కలిగిన నాయకత్వం. అలాంటి నాయకుడే రాంచందర్ రావు. రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీకి తిరిగి ప్రతిష్ఠను తీసుకు రావాలంటే, ఆయన వంటి నాయకుల నైతిక బలమే దారి దీపం కావాలి. రాష్ట్రీయ రాజకీయాలు తిరుగుబాటులో ఉన్న ఈ వేళ, రాంచందర్ రావు నాయకత్వంలో బీజేపీ తన లోతును గుర్తించుకుని మళ్లీ సమర్థ రాజకీయ శక్తిగా మారే అవకాశం ఉంది. ఇది ఒక నాయకుడి మీదే కాదు, పార్టీ వ్యూహం మీద, సహచరుల సహకారం పైనే ఆధారపడి ఉంటుంది. అయితే, ఈ యాత్రకు మార్గ నిర్దేశకుడిగా రాంచందర్ రావు తగిన నాయకుడని చెప్పడంలో సందేహం లేదు.

# ప్రాణాంతకంగా మారుతున్న ప్లాస్టిక్ బ్యాగుల వ్యర్థాలు

నేడు ప్రపంచమంత ప్లాస్టిక్‌మయం అయ్యింది. ప్లాస్టిక్ కనబడని గృహం లేదు, వాడని మనిషి లేడు. ఎక్కడ చూసినా ఏమున్నదా గర్వకారణం, సర్వం గరళ ప్లాస్టిక్ బ్యాగుల బూతమే. వాడడానికి సౌకర్యంగా, మన్నిక కలిగిన గుణాలు ప్లాస్టిక్స్ స్వంతం. చెవులను శుభ్రం చేసుకునే ఇయర్ బడ్ నుంచి, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, పాలు/ నూనె/ ద్రవాల ప్యాకెట్లు, వాటర్ పాటిల్స్, పానీయాలు తాగే స్ట్రాలు, వంటింటి సరుకులు నిల్వ చేసే డబ్బాలు, కుర్చీలు, పలు రకాల పర్నీచర్లు, పిల్లల ఆట బొమ్మల వరకు ఎక్కడ చూసినా, ఏ దుకాణానికి వెళ్లినా సర్వం ప్లాస్టిక్ వస్తువులు లేదా ప్యాకేజ్‌లు కనిపిస్తున్నాయి. నాడు కర్రకు ప్రత్యామ్నాయంగా, వరప్రసాదంగా 1930ల్లో కనుగొనబడి, 1970–1980లో వాడకం మొదలైన ప్లాస్టిక్ ఉత్పత్తులు నేడు సముద్ర జలాలు, సాగు నేలలను సహితం విషతుల్యం చేసే దుస్థితి వరకు ప్లాస్టిక్ బూతం చేరింది. వాడి పడేసిన ప్లాస్టిక్ ఉత్పత్తులు జీవ విచ్చిన్నం కావడానికి 100 నుంచి 1000 ఏండ్లు పడుతున్నది. రసాయనశాస్త్ర పరంగా చిన్న చిన్న అణువు అనేకం రసాయన చర్యల ద్వారా కలిసి అతి పెద్ద శృంఖలాలు ఏర్పడి, ప్లాస్టిక్ బృహదణువులుగా లేదా పాలిమర్స్‌గా పిలువబడతాయి. పాలిథీన్ కవర్స్, పివిసి పైప్స్ లాంటి ప్రధాన ప్లాస్టిక్ ఉత్పత్తుల గూర్చి మనకు తెలుసు. ఒకనాడు షాపుల్లో పర్యావరణహిత పేపర్ ప్యాకింగ్ చేసే అలవాటు ఉండేది. మనం ఏ వస్తువును కొన్నా ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల్లోనే ఇంటికి తెచ్చుకుంటాం. ప్రపంచవ్యాప్తంగా సాలీనా 5 ట్రిలియన్ల ప్లాస్టిక్ బ్యాగులు తయారు చేయబడడం, నిమిషానికి 1 మిలియన్ బ్యాగులు వాడడం, ప్రతి మనిషి సగటున 25 నిమిషాలకు ఒక ప్లాస్టిక్ బ్యాగు వాడడం జరుగుతున్నది. విచ్చలవిడిగా, విచక్షణారహితంగా వాడుతున్న ప్లాస్టిక్ బ్యాగుల పర్యావరణానికి అత్యంత ప్రమాదకరమని మేల్కొనవలసిన సమయం ఆసన్నమైంది.

ప్లాస్టిక్ బ్యాగుల వినియోగంతో దాదాపు ఒక లక్ష సముద్ర జంతువుల మనుగడ ప్రశ్నార్థకం అయ్యింది. ఈ ప్రమాదాన్ని గుర్తించిన అంతర్జాతీయ పౌర సమాజం ప్రమాదకర ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం పట్ల అవగాహన కల్పించడానికి, వాటి దుష్ప్రభావాలను వివరించడానికి ప్రతి ఏట 03 జూలై రోజున "అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినం" పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినం వేదికగా ప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని పూర్తిగా తగ్గించడం, వాటి విష ప్రభావాలను వివరించడం, వాటికి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వెతకడం, పర్యావరణ పరిరక్షణకు కంకనబద్దులు కావడం లాంటి అంశాలను అవగాహన పరుస్తారు. మన ఇంట్లో ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించుకోవడం, ప్లాస్టిక్ కవర్స్‌కు బదులుగా పేపర్ లేదా క్లాత్ బ్యాగులు వాడడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించడం, తప్పనిసరి అయినపుడు ఒక్క ప్లాస్టిక్ బ్యాగును తిరిగి పలు మార్లు వాడడం, ప్లాస్టిక్ బ్యాగులు లేని మార్కెటింగ్ రోజులను తిరిగి పొందడం, సహజ ఉత్పత్తులతో బ్యాగులను తయారు చేసుకొని వాడడం లాంటి చర్యలకు పూనుకోవలసిన సమయం ఆసన్నమైంది.

ఇలాగే నిర్లక్ష్యం చేస్తే మైక్రో ప్లాస్టిక్ అవశేషాలు మానవ శరీరంలోకి చేరి తీవ్ర అనారోగ్యాలకు కారణం కావడం, సకల జీవ కోటి మనుగడ ప్రశ్నార్థకం కావడం జరుగుతుంది. నేడు ప్లాస్టిక్ వ్యర్థాలు భూగ్రహానికి శాపాలుగా మారుతున్నాయి. సారవంతమైన నేలల్ని, సముద్ర నదీ జలాలను ప్లాస్టిక్ బ్యాగులు కలుషితం చేస్తున్నాయి. అన్నీ తెలిసిన నరుడు నరకానికి నిచ్చెనలు వేస్తున్నాడు. తను ప్రమాదంలో పడడమే కాకుండా సకల జీవరాశులను కూడా ప్రమాదంలోకి నెడుతున్నాడు నేటి డిజిటల్ యుగపు మానవుడు. అందుకే తక్షణమే ప్లాస్టిక్ బ్యాగు రహిత సమాజ స్థాపనకు ప్రతినబూనుదాం, మన రేపటి ఆరోగ్యాలను మనమే కాపాడుకుందాం.

# విలక్షణ నటుడు ఎస్వీ రంగారావు

తెలుగు సినీ చరిత్రలో ఒక ప్రత్యేక విలక్షణ నటులు ఎస్వీ రంగారావు. రంగారావు తన నటనలో ఆంగిక, వాచిక, ఆహార్య, సాత్వికా భినయాలు కలబోసిన నటుడు. సహజ నటుడిగా పేరు గాంచారు. పౌరాణిక, సాంఘిక, చారిత్రిక, ఐతిహాసిక పాత్రలు ఏవైనా వాటిల్లో పరకాయ ప్రవేశం చేసి, అందరి మన్ననలు పొందిన మహానటులు యస్వీఆర్. నవరసాలను అలవోకగా అవలీలగా పాత్రల ద్వారా ఒలికించిగల అతికొద్ది మంది నటుల్లో ఎస్వీఆర్ ది అగ్రస్థానం. ఎస్వీ రంగారావు కృష్ణా జిల్లా లోని నూజివీడులో, 1918 జూలై 3 వ తేదీన జన్మించారు. మద్రాసు హిందూ హైస్కూలులో తన పదిహేనవ ఏట మొదటి సారిగా నాటకంలో నటించారు. తన నటనకు అందరి నుంచి ప్రశంసలు రావడంతో ఆయనలో నటుడు కావాలన్న కోరికకు బీజం పడింది. తర్వాత పాఠశాలలో ఏ నాటకం వేసినా ఏదో ఒక పాత్రలో నటించేవారు. వక్తృత్వ పోటీల్లో పాల్గొనేవారు. క్రికెట్, వాలీబాల్, టెన్నిస్ క్రీడల్లోనూ ప్రవేశం ఉండేది. 1936 లో జరిగిన ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలలో రంగారావు బళ్ళారి రాఘవ, గోవిందరాజు సుబ్బారావు లాంటి ప్రఖ్యాత నటులను చూసి తాను కూడా ఎలాగైనా నటుడు అవ్వాలనుకున్నారు. మద్రాసులో ఎక్కడ తెలుగు నాటకాలు జరుగుతున్నా హాజరయ్యేవారు. అన్ని భాషల సినిమాలు శ్రద్ధగా చూసేవారు. వాటిని విశ్లేషించేవారు. ఇంటర్ పరీక్షకు 45 మంది హాజరయితే అందులో రంగారావు ఒక్కడే ఉత్తీర్ణుడు కావడం విశేషం. రంగారావు కు మాత్రం నటుడు కావాలనే కోరిక బలంగా ఉండేది. బాగా చదువుకుంటూనే నటనను కూడా వదిలి పెట్టలేదు. కాకినాడ లోని యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ లో చేరి ఎన్నో నాటకాల్లో పాల్గొన్నారు. ఆయనకు ఇక్కడ అంజలీదేవి, ఆదినారాయణ రావు, బి.ఎ.సుబ్బారావు, రేలంగి వంటి వారితో పరిచయం ఏర్పడింది. నాటకాల్లో రంగారావు అనేక వైవిధ్యమైన పాత్రలు పోషించారు. పీష్వా నారాయణరావు వధ నాటకంలో రంగారావు ఇరవై రెండేళ్ళ వయసులో అరవై ఏళ్ళ వృద్ధుని పాత్ర ధరించి మెప్పించారు. ఖిల్జీ రాజ్యపతననం నాటకంలో మాలిక్ కపూర్ పాత్రలో, స్ట్రీట్ సింగర్ నాటకంలో విలన్ పాత్ర మొదలైన పాత్రలు పోషించారు. రంగారావు కు ఇంగ్లీషు మీద కూడా పట్టు ఉండటంతో షేక్స్‌పియర్ నాటకాల్లోని సీజర్, ఆంటోనీ, షైలాక్ లాంటి పాత్రలు పోషించేవారు. నాటకాలు వేస్తూనే బి. ఎస్. సి పూర్తి చేశారు. మొదట బందరు లో తర్వాత విజయ నగరంలో ఫైర్ ఆఫీసరు గా పనిచేశారు. ఈ ఉద్యోగంలో రంగారావుకు పెద్దగా పని ఉండేది కాదు. కానీ ఉద్యోగ స్వభావ రీత్యా ఖాళీ సమయాల్లో నటించడానికి వీలులేదు. తాను కళకు దూరం అవుతున్నేనేమో నని భావించిన రంగారావు ఆ ఉద్యోగం నుంచి బయటకు వచ్చేశారు. ఆయన నటించిన మొట్టమొదటి చిత్రం 1946లో వచ్చిన వరూధిని అనే చిత్రం. తొలి సినిమాలో పాత్ర పోషించినందుకు గాను రూ.750 పారితోషికంగా అందుకున్నారు. ఎల్. వి. ప్రసాద్ దర్శకత్వంలో వచ్చిన మనదేశం, పి. పుల్లయ్య దర్శకత్వంలో వచ్చిన తిరుగుబాటు చిత్రంలో కూడా అంతగా ప్రాధాన్యం లేని పాత్రలే వచ్చాయి. అయినా రంగారావు నిరుత్సాహ పడకుండా మంచి అవకాశం కోసం ఎదురుచూడ సాగారు. నాగిరెడ్డి, చక్రపాణి కలిసి విజయా ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థను స్థాపించారు. ఈ సంస్థ తొలిసారిగా నిర్మించిన షావుకారు సినిమాలో సున్నపు రంగడు అనే కీలకమైన పాత్రను రంగారావు కిచ్చారు. ఈ సంస్థలో ప్రవేశించడం రంగారావు కెరీర్ కు గట్టి పునాది పడింది. తర్వాత అదే సంస్థ నిర్మించిన పాతాళ భైరవి (1951) సినిమాలో అతి ముఖ్యమైన మాంత్రికుడి పాత్రను రంగారావు కిచ్చారు. పరభాషా సినిమాలు కూడా ఎన్నో పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాయి. హిందీ భాషలో ప్రవేశమున్న రంగారావు తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకున్నారు. భానుమతి దర్శక నిర్మాత వచ్చిన నాది ఆడజన్మే ఆధారంగా హిందీలో తీసిన మై భీ లడ్కీ హూ లాంటి హిందీ చిత్రాల్లో నటించారు. భూకైలాస్, మాయాబజార్ లాంటి కన్నడ చిత్రాలలోనూ, విదయాగలే ఎతిలే ఎతిలే, కవిత వంటి మలయాళ చిత్రాలలో కూడా నటించారు.నటసామ్రాట్, విశ్వనట చక్రవర్తి మొదలగు బిరుదులతో తెలుగు ప్రేక్షకులు ఆయన్ను గౌరవించారు. ఎస్వీయార్ నటించిన నర్తనశాల ఇండొనేషియా లోని జకార్తాలో ఆఫ్రో–ఆసియా అంతర్జాతీయ చిత్రోత్సవము?లో ప్రదర్శించబడడమే కాకుండా కీచకపాత్రకు గాను ఎస్వీయార్ అప్పటి ఎన్నో చిత్రాల కథానాయకులను వెనుకకు నెట్టి భారతదేశం నుంచి తొలి అంతర్జాతీయ ఉత్తమ నటుడుగా బహుమతి పొందారు. కొన్ని చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. ముఖ్యంగా ఆయన దర్శకత్వం వహించిన చదరంగం చిత్రానికి రెండో ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం లభించింది. రెండో చిత్రం బాంధవ్యాలు ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం అందుకున్నది. మొదటి సినిమా వైఫల్యం తర్వాత రంగారావు జంషెడ్పూర్ లో టాటా కంపెనీలో ఉద్యోగం లో చేరారు. ఇదే సమయంలో ఆయన మేనమామ బడేటి వెంకట రామయ్య, కోటేశ్వరమ్మ దంపతుల కుమార్తె లీలావతిని 1947 డిసెంబరు 27న వివాహం చేసుకున్నారు. వ్యక్తిగా రంగారావు చమత్కారి, సహృదయుడు. సినిమా సెట్స్ మీద గంభీరంగా ఉండేవారు. వ్యక్తిగత విషయాలు సహనటులతో చర్చించడానికి ఇష్టపడేవారు కాదు.ఆయన ఇష్టదైవం శివుడు. ప్రతిరోజూ శివపూజ చేసిన తర్వాత దినచర్య ప్రారంభించేవారు. యస్వీఆర్ ఒక వేదాంతి. ఆయన ఇంటి లైబ్రరీలో వివేకానందునికి సంబంధించిన పుస్తకాలు ఎన్నో ఉండేవి. తానే స్వయంగా కొన్ని రచనలు కూడా చేశారు. ప్రజాహిత సంస్థలకు లెక్కలేనన్ని విరాళాలు ఇచ్చారు. చైనాతో యుద్ధం వచ్చినపుడు ఏర్పాటు చేసిన సభలో పదివేల రూపాయలు విరాళం ఇచ్చారు. తర్వాత పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చినపుడు కూడా ఎన్నో సభలు నిర్వహించి, మిగతా నటులతో కలసి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి, విరాళాలు సేకరించి, ఆ డబ్బును రక్షణ నిధికి ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో ఏలూరు, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, పాలకొల్లు, సామర్లకోట, పెనుగొండ, అనకాపల్లి లాంటి ఊర్లలో ఆయనకు సన్మానాలు జరిగాయి. జకార్తాలో పురస్కారం అందుకుని మద్రాసు వచ్చాక మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ , ఆంధ్రా ఫిల్మ్ జర్నలిస్టు సంఘం , దక్షిణ భారత ఫిల్మ్ వాణిజ్య మండలి, మద్రాసు సినిమా ప్రేక్షక సంఘాలు ఘనంగా సన్మానించారు. అన్నై, శారద, నానుం ఒరుపెణ్, కర్పగం, నర్తనశాల సినిమాలకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పారితోషికం స్వీకరించారు. విశ్వనటచక్రవర్తి, నటసార్వభౌమ, నటసింహ, నటశేఖర తదితర బిరుదులు పొందారు. రంగారావు దర్శకత్వం వహించిన మొదటి చిత్రం చదరంగం ద్వితీయ ఉత్తమ చిత్రంగా నంది అవార్డును, రెండవ చిత్రం బాంధవ్యాలు తొలి ఉత్తమ చిత్రంగా నంది అవార్డును గెలుచుకున్నాయి. నర్తనశాల చిత్రంలో నటనకు ఇండోనేషియా ఫిలిం ఫెస్టివల్లో ఉత్తమ నటుడి అవార్డు, అదే పాత్రకు రాష్ట్రపతి అవార్డు అందుకున్నాడు. 2013 లో భారత సినీ పరిశ్రమ వందేళ్ళ సందర్భంగా విడుదలయిన తపాళాబిళ్ళలలో ఒకటి ఎస్వీ రంగారావు మీద విడుదలయింది.రంగారావుకు తొలినాళ్ళలో మంచి పేరు తెచ్చిన షావుకారు చిత్రంలోని సున్నం రంగడి పాత్ర కోసం తన స్వగ్రామంలో కోడి రంగడు అనే రౌడీని మనసులో పెట్టుకుని అతని మాట తీరుని, ప్రవర్తనా విధానాన్ని అనుకరించారు. సంతానం చిత్రంలో ఆయన పోషించిన గుడ్డివాని పాత్ర కోసం కొన్నాళ్ళు పాటు అంధుల ప్రవర్తనను గమనించారు.

# మంత్రి సీతక్క పై నమస్తే తెలంగాణ పత్రిక తప్పుడు వార్తను ఖండించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



కొత్తగూడ జులై 02(వుదయం ప్రతినిధి ):జులై 1న మంత్రి సీతక్క పై .. కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు ఫైడాకుల అశోక్ పటేల్ పై నిరాధారమైన ఆరోపణలతో తప్పుడు వార్త ను ప్రచురితం చేసిన నమస్తే తెలంగాణ వార్తను కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఖండించారు.వారు మాట్లాడుతూ... నిరంతరం ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తున్న మంత్రి సీతక్క ను ప్రజల నుండి ఎవరు దూరం చేయలేరు ఆనాడు ఉద్యమం లో వున్న.. నిన్న ప్రతిపక్షంలో ఉన్న. నేడు అధికారంలో ఉన్న ప్రజల కోసమే ప్రజల అభివృద్ధి కోసమే పనిచేస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ వారు సీతక్క .. స్ఫూర్తితోనే జిల్లా మొత్తంలో ఎక్కడ సమస్య ఉన్నా గానీ ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్నా గాని వెంటనే స్పందించి అట్టి సమస్యలకు పరిష్కారం చూపి రాష్ట్రమంత్రి సీతక్క కు అట్టి సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేసి ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ ప్రాంతాలు వందల కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు దూసుకుపోతున్నాయి దీనిని జీర్ణించుకోలేకపోతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారి తొత్తు అయిన నమస్తే తెలంగాణ దినపత్రిక (కరపత్రము ) లో ఆకాశ రామన్న ఎవరో రాసిన దానిని ప్రచురితం చేసి సీతక్కను కాంగ్రెస్ పార్టీని పార్టీ నాయకులను అబద్ధపు వార్తలతో దెబ్బతీయాలని చూసిన ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారు మునుముందుగా ఇలాంటి తప్పుడు రాతలు రాస్తే ఇక సహించబోమని ప్రజలే తగు బుద్ధి చెప్తారని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.పత్రికల నైతిక విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మరియు మీకు జ్ఞానోదయం కలగాలని సమాజంలో పేరు ప్రతిష్టలు రావాలంటే వాస్తవాన్ని మాత్రమే ప్రజలకు వివరించాలని వజ్జ సారయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, లావణ్య వెంకన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్. ఇర్ప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి .గుమ్మడి సమ్మయ్య కొత్తగూడ టౌన్ అధ్యక్షులు, మల్లెల రణధీర్ స్థానిక కొత్తగూడ మాజీ సర్పంచ్.బోయినేని ప్రశాంత్ రెడ్డి కొత్తగూడ యూత్ అధ్యక్షులు ముడిక సంతోష్ యాదవ్, బొల్లం ఐలయ్య కోనాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు. బూర్కా పుష్పలత నరేందర్ మాజీ ఎంపిటిసి కొత్తగూడ తోలే%శీ% అనంతరావు రాజం సాంబయ్య టౌన్ గ్రామ కమిటీ కోశాధికారి. బోడ ఈరియా ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు. సోలెం వెంకన్న మండలం నాయకులు. సిరిగిరి సురేష్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్, దేవర శ్యాంసుందర్.గొందిరాజు మండల నాయకులు. తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**-సైబర్ సెక్యూరిటీ బ్యూరో సీఐ రాజు**




గద్వాల జూలై 02 (వుదయం ప్రతినిధి) సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త గా ఉండాలని, ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల పెట్టుబడి అని జోగులాంబ గద్వాల్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిఐ రాజు అన్నారు.జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా బుధవారం గద్వాల్ పట్టణం లో కొట్టం కాలేజ్ విద్యార్థుల కు, సైబర్ అవేర్నెస్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనతో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సైబర్ నేరగాళ్లు ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని సీఐ కళాశాల యువతకు తెలియజేశారు. ప్రస్తుత కాలం లో జరుగుతున్న నేరాలు అయిన పీఎం కిసాన్ యోజన అంటూ ఏపీకే ఫైల్స్ వాట్సాప్ లో ఫార్వర్డ్ చేస్తున్నారు. ఈ ఏపీకే ఫైల్ ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురి అయి డబ్బులు పోయే అవకాశం ఉంటుంది. అలాగే జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు సీఐ అవగాహన కల్పించారు. మన ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల పెట్టుబడి అని, డబ్బులు ఎవ్వరు ఉరికే ఇవ్వరు అనే విషయాన్నీ ప్రజలు గ్రహించాలని అన్నారు. అలాగే బ్యాంక్ అదికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని, బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు యువత కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించు కోవాలని అన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అంటూ ఏదైనా ప్రభుత్వ శాఖ వారు అని ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దు అని అలాంటి వారు ఓటీపి అడుగరనే విషయాన్ని గ్రహించాలని అన్నారు. ప్రజలు, గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ ఎమ్ ఎస్ ఈ మెయిల్స్ ద్వారా గాని, వాట్సాప్ ట్వీట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దు. చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి %చీజచ్రా జూశీత్మీశ్రీ (www. cybercrime.gov.in లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమ%శీ%లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో కానిస్టేబుల్ రమేష్ ఆచారి, గద్వాల్ టౌన్ సైబర్ వారియర్ బి రాజు, కలాశాలల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల ముందస్తుగా నాట్లు వేసుకోవాలి.

**-అకాల వర్షాల నుంచి రైతుల పంటలను రైతులను కాపాడడమే లక్ష్యం.**
**-పాకాల రామక్కతల్లికి ప్రత్యేక పూజలు.**
**-లాంఛనంగా పాకాల సరస్సు నీటిని విడుదల.**
**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**





ఖానాపురం జూలై 2 (వుదయం ప్రతినిది): ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నల పంట పొలాలు ఖరీఫ్ సీజన్లో గాని, రబీ సీజన్లో గాని అకాల వర్షాలను వడగళ్ల వర్షాలకు ప్రకృతి వైపరీత్యాలను రైతుల పంట పొలాలు తట్టుకొని రైతులు నష్టపోకుండా ఉండడం కోసమే ముందస్తుగా పాకాల సరస్సు నీటిని లాంఛనంగా విడుదల చేస్తున్నట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండల రైతులకు ఆయకట్టు రైతులకు కలిపారు. మండలంలోని అశోక్ నగర్ శివార్లోని పాకాల సదస్సు నీటిని బుధవారం ఉదయం పాకాల రామప్ప తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి రామక్కతల్లికి గొర్రెపోతుని బలిచ్చి ఐబీ అధికారులు శాస్త్రవేత్తలు నాయకులతో కలిసి ఎమ్మెల్యే నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలను ఆయకట్టు రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో రైతులు నాట్లు వెనుకకు వేయడంతో వేసవి కాలంలో రైతుల పంట పొలాలు పొట్ట దశలో ఉండగానే ప్రకృతి వైపరీత్యంతో అకాల వర్షాలు కురవడం రైతుల పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లడం రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని ఇలాంటి సంఘటనలు పురాతము కాకుండా ముందస్తుగానే వ్యవసాయ శాఖ అధికారుల సలహా సూచనల మేరకు ఆగస్టులో విడుదల చేసే నీటిని జూలైలోనే విడుదల చేస్తున్న మండల ప్రజలకు ఆయకట్ట రైతులకు తెలుపుతూ, రైతులు ముందస్తుగా నార్లు కోసుకు నాట్లు వేసుకొని మరలా రెండో పంటను కూడా ముందస్తుగానే నార్లు పోసుకుని నాట్లు వేసుకొని పంటలు పూర్తి చేసుకోవాలని ఆయకట్టు రైతులకు ఎమ్మెల్యే తెలుపుతూ, రెండో పంట పూర్తిగానే పాకాల కాలువ లైనింగ్ చివరి వరకు పూర్తిగా మరమ్మతులు చేసే విధంగా ఉంటుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం వర్షాకాలం సీజన్లో కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించాలని అధికారులకు నాయకులకు తెలుపుతూ, అలాగే రెండో పంట పూర్తి కాగానే మొదటి నుంచి చివరి ఆయకట్టు వరకు కాంక్రీట్ తో లైనింగ్ పనులు పూర్తి చేస్తామని రైతులకు తెలిపారు ఇట్టి విషయాన్ని రైతులందరూ గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్.జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జానయ్య, ప్రొఫెసర్. వెంకటనారాయణగౌడ్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,ఇరిగేషన్ ఈఈ సుదర్శన్, తహసిల్దార్ నంగునూరి రమేష్, డిఈ రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి, పిసిసి సభ్యుడు రంజిత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మూడెం ఎల్లగౌడ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తాఫా, నాయకులు వేములపల్లి వెంకటప్రసాదరావు, మండవ ప్రసాదరావు, మూడు పూల్ సింగ్, మార్కెట్ డైరెక్టర్ గట్టి సారంగపణి, కోరే రాములు, బొబ్బ విద్యాసాగర్ రావు, ప్రభాకర్, భాను ప్రసాద్, రికార్డు అసిస్టెంట్ బైరబోయిన ఐలేష్ ఐబి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సమస్యలు పరిష్కరించడం కోసం ముందుంటాను

**-నీటి సమస్యలు తీర్చిన డాక్టరేట్ కాకర్ల భీమయ్య**



నారాయణపేట టౌన్ జూలై 02(వుదయం ప్రతినిధి) నారాయణపేట పట్టణంలోని మూడవ వార్డు శాంతినగర్ లోని బిలాల్ మజీద్ దగ్గర గత నాలుగు రోజుల నుండి నీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అవార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్యలకు వార్డు ప్రజలు మొరపెట్టుకున్నారు. గత నాలుగు రోజుల నుండి మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఎదుర్కొన్నట్లు వారి ముందు వాపోయారు. వెంటనే స్పందించి వార్డులోని బోరు మరమ్మతులు చేసేందుకు దాదాపు 3 వేల రూపాయల సొంత ఖర్చులతో మరమ్మత్తు చేయించి కాలనీవాసుల నీటి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ కాకర్ల భీమయ్య మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం గత కొన్ని సంవత్సరాల నుండి తన సొంత ఖర్చులతో వాటిలోని బోర్లను,రోడ్డుకు మరమ్మతులు, తదితర సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న కాకర్ల భీమయ్యకు తమిళనాడులోని యూనివర్సిటీ వారు తమ సేవలను గుర్తించి గత రెండు నెలల క్రితం డాక్టరేట్ అవార్డు అందించడంతో సేవా కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాల్సి ఉందన్నారు. చేసిన సేవలను గుర్తించి తనను గౌరవించడం ఎంతో సంతోషంగా ఉ ందన్నారు. దీంతో వార్డులోని ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవార్డు ప్రజలు యాసీన్, జాకీర్, నజీర్, చిన్న నజీర్, సత్యప్ప, కే లక్ష్మణ్, శ్రీకాంత్, శ్రీనివాస్, హుస్సేన్, సమీర్, చెన్నమ్మ, సత్యమ్మ, వసంతం మాలతో పాటు తదితరులు పాల్గొన్నారు. కాగా వార్డు సమస్యలను వారి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి మనమత్తులు చేయించినందుకు అవార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ధర్మసాగర్ మండలంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.





ధర్మసాగర్ జులై 02(వుదయం ప్రతినిధి) హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం కేంద్రంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు వరంగా మారిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వేలేరు మండలానికి చెందిన 17మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 17లక్షల 01వెయ్యి 972రూపాయల చెక్కులను అలాగే ధర్మసాగర్ మండలానికి చెందిన 71మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 71లక్షల 08వేల 236రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దరఖాస్తు చేసుకున్న 3నుండి 4నెలలలో లబ్ధిదారులకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారులకు పారదర్శకంగా అందజేస్తున్నట్లు వెల్లడించారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు వేలేరు మండలంలో 1061మందికి 9కోట్ల 85లక్షల 91 వేల 750 రూపాయలు, ధర్మసాగర్ మండలంలో 2139 మందికి 18కోట్ల 67లక్షల 18వేల రూపాయలను అందజేసినట్లు తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పేద ప్రజల సంక్షేమనికి కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న బియ్యం పంపిణీ, సన్నాలకు 500రూపాయల బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడివో, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల బకాయిలు వెంటనే చెల్లించాలి.

**-టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి.**



వెల్దండ జులై 2 (వు దయం ప్రతినిధి) 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పదవీవిరమణ అనంతర ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు, వెల్దండ హైస్కూలు తెలుగు ఉపాధ్యాయుడు మసనం యాదగిరి ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం వెల్దండలో ప్రధానోపాధ్యాయులు ఆర్. రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో చావ రవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు నిర్వహించాల్సి వచ్చిందని, ఈ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. లేకుంటే పోరాటాలకు ఉపాధ్యాయ, ఉద్యోగులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రతినెల రూ 700 కోట్ల బకాయిలు విడుదల చేయాలని నిర్ణయించామని చెప్పారు కానీ గత నెల 180 కోట్లు మాత్రమే విడుదల చేశారు. నిర్ణయించిన ప్రకారం బకాయిలు విడుదల చేయాలని, పిఆర్సీ అమలు గడువు దాటి రెండు సంవత్సరాలు గడిచినందున వెంటనే పిఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం ప్రమాదంలో ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని , ఊరి బడిని కాపాడుకోవాల్సిన అవసరం సమాజానికి ఉందన్నారు. యాదగిరి లాంటి అంకితభావం కలిగిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని నూతన ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్ కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ చిన్నయ్య, ఉమ్మడి పాలమూరు జిల్లా యూటీఎఫ్ పూర్వ అధ్యక్షులు ఎపి మల్లయ్య,జిల్లా కోశాధికారి బాల్ రాజ్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నెహ్రూ ప్రసాద్,మండల విద్యాధికారి ఎస్. చంద్రుడు గారు, మండల అధ్యక్షులు శ్రీకాంత్, సీనియర్ బాధ్యులు ఆర్. లక్ష్మణ్, చంద్రశేఖర్, నీరటి జైపాల్, మండల కోశాధికారి కె. వెంకటయ్య పాల్గొన్నారు. రాజస్వ ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసులు, వి. అంజయ్య, కె. శ్రీనివాసులు, మండల పూర్వ అధ్యక్షుడు నాగభూషణం, మండల పూర్వ ప్రధాన కార్యదర్శి బి. రవి, పుష్పలత, గంగా భవాని, సాజిదా తదితరులు పాల్గొన్నారు. చివరగా యాదగిరి గారిని ఘనంగా సన్మానించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు సొంతింటి కల సాకారం

**కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్**



వెల్దండ జులై 2 ( వు దయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా నే పేదలకు సొంత ఇంటి కల సాకారం అయిందని కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్ అన్నా రు.బుధవారం మండల పరిధిలోని కళ్యాణ్ వాగు తండాలో నిరుపేదలకు మంజూ రైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకర్ నాయక్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడారు... విడతలవారీగా నిరు పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లకు రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో గుండా ల దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ అరుణ్ నాయక్ పంచా యతీ కార్యదర్శి నంద కిశోర్ మాజీ సర్పంచ్ కుమార్ మాజీ ఎంపిటిసి కార్డురాం నర్సింగ్ నాయక్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల విభజన చేయాలి అడిషనల్ కలెక్టర్ కు వినతి



నారాయణపేట టౌన్ జూలై 02(వుదయం ప్రతినిధి) నారాయణపేట మున్సిపాలిటీ లో పెరుగున్న జనాభా కు అనుగుణంగా వార్డ్ ల విభజన చేసి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కు వినతిపత్రం అందచేశారు.నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని ఒకటి,ఐదు, ఏడు,ఎనిమిది వార్డ్ లు విస్తీర్ణంలో అన్నిటికంటే పెద్దగా ఉన్నాయని,ఈ వార్డ్ లు వేగంగా అభివృద్ధి చెంది జనాభా పెరిగిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.అదేవిధంగా గత మున్సిపల్ ఎన్నికల్లో నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులలో ఒక్కో వార్డులో సుమారుగా 100నుండి150 ఓటర్ల చొప్పున పక్క రాష్ట్రాలలో నివసించే వారు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి,ఏకంగా ప్రభుత్వం కార్యాలయాల అడ్రస్ లపై(ప్రస్తుతం ఉన్న డియస్పి,పోలీస్ స్టేషన్) ఓటర్లుగా నమోదు చేసుకున్నారని,వాటిని పరిశీలించి తొలగించాలని కోరారు.పారదర్శకంగా ఎన్నికల ఓటర్ లిస్టును రూపొందించి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారని కోరారు.అదేవిధంగా టి.వి టవర్ దగ్గర కొత్తగా నిర్మాణం చేస్తున్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణంను కొందరు ఉద్దేశ్య పూర్వకంగా అడ్డుకొంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.వినతి పత్రం అందచేసిన వారిలో పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం, సీనియర్ నాయకులు గందే. చంద్రకాంత్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మయిన్లు బండి. వేణుగోపాల్,సరాఫ్ నాగరాజు,సుధాకర్,వకీల్ సంతోష్,పళ్ళ.అనిల్, చిన్నయ్య తదితరులు ఉన్నారు.

# రైతు ఫిర్యాదు పై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్

జయశంకర్ భూపాలపల్లి జులై 02(వుదయం ప్రతినిధి) ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించిన ధాన్యంలో నష్టం వాటిల్లిందని ఓ బాధిత రైతు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పందించి వెంటనే విచారణకు ఆదేశాలు జారీ చేశారు మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన వేమనపల్లి మాధవ్ అనే రైతు తను పండించిన దాన్యం సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో 301 బస్తాల దొడ్డు రకం వడ్లను విక్రయించగా మొత్తం ధాన్యం 123 క్వింటల్లా 60 కిలోలు తూకం కావడంతో 109 క్వింటాళ్ల 60 కిలోల సంబంధించిన డబ్బులు తన అకౌంట్లో జమ అయ్యాయని మిగతా ధాన్యానికి



సంబంధించి డబ్బులు రావడం లేదని ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిని అడగగా సమాధానం దొరకకపోవడంతో పలువురు అధికార పార్టీ నాయకుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో బాధిత రైతు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణకు సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించడంతో బుధవారం జిల్లాలోని డిసిఓ కార్యాలయం నుండి ఓ అధికారి మహాదేవపూర్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో విచారణ చేపట్టినట్లు బాధిత రైతు తెలిపారు ధాన్యం విక్రయంలో నష్టపోయానంటూ ఫిర్యాదు చేసిన వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి తనకు న్యాయం చేసే విధంగా ఆదేశాలు జారీ చేసినందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు బాధిత రైతు కృతజ్ఞతలు తెలిపారు

# జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : అఖిలపక్ష నేతలు



మధిర జూలై 2 (వుదయం ప్రతినిధి): జులై 9న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్షాల నేతలు పిలుపునిచ్చారు.బుధవారం మధిర బోడెపూడి భవనంలో సిపిఐ,సిపిఎం, కాంగ్రెస్,తెలుగుదేశం పార్టీల నేతల సమావేశం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న అఖిలపక్షాల పార్టీ నేతలు మాట్లాడారు.

కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సమ్మెతో కనువిప్పు కలగాలన్నారు.44 కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్ లుగా మార్చడాన్నివ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.కార్పొరేట్ సంస్థలకు కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్రను ప్రజలందరూ ఖండించాలన్నారు.ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మార్నీడు పుల్లారావు, సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, సిపిఎం మండల కార్యదర్శి మంద సైదులు,సిపిఐ నేతలు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు, ఏం ఏ రహీం, అన్నవరపు సత్యనారాయణ,చెరుకూరి వెంకటేశ్వరరావు,సిపిఎం నేతలు వడగంటి మురళి,శిలం నరసింహారావు,తెరప్రోలురాధాకృష్ణతదితరులుపాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా మరియు ఆయిల్ పామ్ గెలల కోత పండగ మహోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ .

ఊర్కొండ న్యూస్ జూలై 02(వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఈరోజు ఊరుకొండ మండలంలోని మాదారం గ్రామనికి చెందిన రైతు నీల శ్రీకాంత్ %ం/శీ% వెంకటయ్య తన వ్యవసాయ క్షేత్రంలో 10.19 ఎకరాల విస్తీర్ణంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చేతుల మీదుగా చేపట్టడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సోదరులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకోవాలని, నెల నెల స్థిరమైన ఆదాయం ఆయిల్ పామ్ తో సాధ్యం, నీటి వినియోగం ఎక్కువగా ఉన్న పంటలవైపు రైతులు మరలకుండా ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నారు అని సూచించడం జరిగింది అంతేకాకుండా ఒక ఎకరం వరి



సాగు చేసే నీటితో మూడు నుంచి నాలుగు ఎకరాల ఆయిల్ పామ్ సాగును చేపట్టొచ్చని తెలిపారు. పంట నాలుగో సంవత్సరం నుండి కాపు కొచ్చి 30 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని తెలిపారు .అకాల వర్షాలు గాని వడగండ్లు గాని ,కోతుల బెడద, పందుల బెడద ఈ పంటపై ప్రభావం చూపదు కావున ఆసక్తిగల రైతు సోదరులు ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా మాదారం గ్రామంలో పామాయిల్ నాటి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని తొలిసారిగా ఆయిల్ ఫామ్ మొదటి పంట గెలలను మలే కృష్ణ రెడ S/O ప్రతాప్ రెడ్డి గారి వ్యవసాయ క్షేత్రంలో జిల్లా కలెక్టర్ గారిచే కోయడం జరిగింది. ఇప్పటివరకు జిల్లాలో 7036 ఎకరాలకు ఆయిల్ పామ్ సాగు అయింది .ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం వెంకటేశం.కల్వకుర్తి ఉద్యాన శాఖ అధికారి %ఎ%.మహేశ్వరి ఎమ్మార్వో , అగ్రికల్చర్ ఆఫీసర్,ఫ్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సాంకేతిక నిర్వాహకుడు ఫణి కుమార్ జోనల్ మేనేజర్ , క్లస్టర్ అధికారి k . మహేష్, క్లస్టర్ అధికారులు, ఊరుకొండ మండలం రైతులు పాల్గొనడం జరిగింది.

# రైతు ఫిర్యాదు పై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జులై 02(వుదయం ప్రతినిధి) ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించిన ధాన్యంలో నష్టం వాటిల్లిందని ఓ బాధిత రైతు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పందించి వెంటనే విచారణకు ఆదేశాలు జారీ చేశారు మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన వేమనపల్లి మాధవ్ అనే రైతు తను పండించిన దాన్యం సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో 301 బస్తాల దొడ్డు రకం వడ్లను విక్రయించగా మొత్తం ధాన్యం 123 క్వింటల్లా 60 కిలోలు తూకం కావడంతో 109 క్వింటాళ్ల 60 కిలోల సంబంధించిన డబ్బులు తన అకౌంట్లో జమ అయ్యాయని మిగతా ధాన్యానికి సంబంధించి డబ్బులు రావడం లేదని ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిని అడగగా సమాధానం దొరకకపోవడంతో పలువురు అధికార పార్టీ నాయకుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో బాధిత రైతు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణకు సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించడంతో బుధవారం జిల్లాలోని డిసిఓ కార్యాలయం నుండి ఓ అధికారి మహాదేవపూర్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో విచారణ చేపట్టినట్లు బాధిత రైతు తెలిపారు ధాన్యం విక్రయంలో నష్టపోయానంటూ ఫిర్యాదు చేసిన వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి తనకు న్యాయం చేసే విధంగా ఆదేశాలు జారీ చేసినందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు బాధిత రైతు కృతజ్ఞతలు తెలిపారు

# సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహనా కలిగి ఉండాలి

**-ఎస్సై పి. కుశ కూమార**

కొత్తగూడ జులై 02(వుదయం ప్రతినిధి ):సైబర్ నేరాలపై విద్యార్థులు అవ గాహన కలిగి ఉండాలని, ఎస్.ఐ పి.కుశ కూమార్ అన్నారు.బుధవారం మండలం లోని జడ్.పి.హెచ్.ఎస్. పోగుళ్లపల్లి పాఠశాలలో సైబర్ సెక్యూరిటీ, చైల్డ్ అబ్యూస్, డ్రగ్స్ పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు కు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎన్ భాస్కర్ అధ్యక్షులుగా వ్యవహరించగా ,ముఖ్యఅతిథిగా ఎస్సై పి .కుశ కుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మొబైల్ లేదా ల్యాప్టాప్ ను వాడే సందర్భంలో చాలా జాగ్రత్తలు పాటించాలని తెలియని నంబర్ల యొక్క కాల్స్ ను లిఫ్ట్ చేయకూడదని తెలియని లింకుల



యొక్క క్లిక్ చేయకూడదని తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయినట్లయితే 1930 నంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు. అదేవిధంగా మహిళలపట్ల, విద్యార్థులపట్ల అసభ్యంగా ప్రవర్తించకూడదని, ఒకవేళ ఎవరైనా ప్రవర్తించినట్లయితే ఫోక్సో చట్టం అమలు చేస్తామని తెలిపారు. యువత విద్యార్థులు డ్రగ్స్ బారినపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తద్వారా వారి జీవితాలను బాగుపరచుకోవాలని ఆ క్రమంలో దేశాభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్. సుమన్, డి. సుధాకర్ ఎండి. పాషామియా వి. నర్సయ్య ,ఓ. సాంబయ్య, జే. జుమ్యాలాల్, ఎం. సూరయ్య, సిహెచ్. బేబీ ,శ్రీలత, వి .మాధవి, వి.మదన్మోహన్ మరియు టీ. బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బెగుళూర్ ఇసుక క్వారీలో లోడింగ్ చేయడం లేదని లారీ డ్రైవర్ల ధర్నా



జయశంకర్ భూపాలపల్లి జులై 02(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహణ కొనసాగే బెగుళూర్ ఇసుక క్వారీలో లోడింగ్ జరపడం లేదని దాదాపు 100 మంది దాకా లారీ డ్రైవర్లు బుధవారం ఆందోళనతో మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీపాదరావు విగ్రహం వద్ద జాతీయ రహదారిపై బేటాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించి నిరసనలు తెలిపారు గత వారం క్రితం ఇసుక లోడింగ్ కోసం ఆన్లైన్లో డిడి బుక్ చేసుకుని బెగళూర్ క్వారీకి వచ్చిన లారీలలో క్వారీ నిర్వాహకులు ఇసుక లోడింగ్ జరపడం లేదని డ్రైవర్ లు ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత శాఖ అధికారులకు అడుగుదామంటే ఎవరు అందుబాటులోకి రావడం లేదని క్వారీ వద్ద ఉన్న సిబ్బంది స్పందించడం లేదని క్వారీ నిర్వాహకులు తమ సొంత లారీలలో ఇసుక లోడింగ్ చేసుకుంటూ పలుకుబడి ఉన్న వారి లారీలను అదనపు చార్జీలు తీసుకుంటూ లోడింగ్ చేస్తున్నారని లారీ డ్రైవర్లు ఆరోపించారు గత వారం రోజుల నుండి క్వారీ వద్ద కురుస్తున్న వర్షాలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఖర్చులకోసం పెంట తీసుకు వచ్చిన డబ్బులు సైతం అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు తమ సొంత లారీలకు స్థానిక లారీలకు ప్రాధాన్యత ఇస్తూ లోడింగ్ చేయడానికి బెగళూర్ క్వారీని నిర్వహిస్తున్నారా అలాంటప్పుడు ఆన్లైన్లో బుకింగ్ కోసం ఇసుక క్వాంటిటీ ఎందుకు పెట్టాలని సంబంధిత శాఖ అధికారులను ప్రశ్నిస్తున్నామని అన్నారు ఇప్పటికైనా వెంటనే క్వారీలో లారీలను ఇసుక లోడింగ్ జరపాలని డిమాండ్ చేశారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ధర్నా కార్యక్రమం నిర్వహించే లారీ డ్రైవర్లను అదుపులోకి తీసుకొని వదిలిపెట్టినట్టు సమాచారం.?

# ఇంటర్మీడియట్ గురుకుల డిగ్రీ అతిథి అధ్యాపకులను రెన్యువల్ చేసి .

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులు ఏం పాపం చేసినారు?**



తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయమైన విద్య అందించడంలో అతిథి అధ్యాపకుల పాత్ర కీలకం. కానీ గత సంవత్సరం పనిచేసిన వారిని ఇప్పటికీ రెన్యువల్ చేయకపోవడం వల్ల విద్యావ్యవస్థలో ఒక అధ్యాపకుడు ఉన్న కాడ గందరగోళ పరిస్థితి ఏర్పడ్డాయి. ప్రతి సంవత్సరం అతిథి అధ్యాపకులకు అన్యాయం జరుగుతుంది .అన్ని రకాల అర్హతలు ఉన్న త్రీ మెన్ కమిటీ ద్వారా ఎంపికైన ప్రభుత్వం వారుసంబంధించిన వారు గానీ ఎలాంటి చొరవ తీసుకోవడం అనేది దారుణమైన విషయం. అకాడమిక్ ప్రారంభమై నెల అయిపోయి రెండే నెల గడుస్తున్నా డిగ్రీ అతిథి అధ్యాపకుల విషయంలో ప్రభుత్వం వారు ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం. అతిథి ఆధ్యాపకులు ఎదురుచూపులతో కాలం గడుస్తుంది. ఇంటర్మీడియట్ గురుకుల డిగ్రీ అతిథి అధ్యాపకులని తక్షణమే రెన్యువల్ చేసిన విధంగా .అతిథి అధ్యాపకుల విషయంలో ఉద్యోగ భద్రత కల్పించాలి. సంవత్సరంలో ఏడు నెలలు పని భారం వేతనాలు లేకున్నా ఓర్పుతో బాధ్యతతో అధ్యాపక వృత్తి ఇష్టపడి నమ్మిన వృత్తి కోసం పనిచేస్తున్న. అతిథి అధ్యాపకులను వెంటనే రెన్యువల్ చేయాలి ..ప్రతి సంవత్సరం త్రీ మెన్ కమిటీ పేరుతో డెమోలు నిర్వహించడం అనవసరం. కాలయాపనతో కూడుకున్న వ్యవహారం. గత సంవత్సరం పనిచేసిన అనుభవం కలిగిన డిగ్రీ అతిథి అధ్యాపకులను నేరుగా కొనసాగించాలి ..తెలంగాణ రాష్ట్రంలో పది యూనివర్సిటీల పరిధిలో 149 ప్రభుత్వ డిగ్రీ కళాశాల జూన్ 4 నుంచి ద్వితీయ తృతీయ సంవత్సరం తరగతులు ప్రారంభమైనప్పటికీ మరియు జూన్ 30 నుండి మొదటి సంవత్సరం విద్యార్థులు క్లాసులు ప్రారంభమవుతాయి లెక్చరర్లు లేక కళాశాలలో సరిగా నడవడం లేదు.. 30 నుంచి 90 శాతం వరకు గెస్ట్ లెచ్చర్లపై ఆధారపడే కళాశాలలో విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి ..పాఠ్యాంశం అర్థం కాక విద్యార్థులు వెనుకబడే పరిస్థితి ఏర్పడుతుంది. ఒక్క నెలలోనే రెండు నెలల పాఠ్యాంశాన్ని బోధించాల్సిన పరిస్థితి వస్తుంది .దీంతో విద్యార్థులకు న్యాయమైన అర్థవంతమైన సమయానుకూలంగా పాఠాలు అర్థంకాక విద్యా నాణ్యతపై ప్రభావం చూపుతుంది . ప్రభుత్వం తక్షణమే రెన్యువల్ పై నిర్ణయం తీసుకోవాలి ...విద్యాశాఖ సెక్రటరీ మరియు కమిషనర్లు ఆదేశాలు జారీ చేసి ఉపాధ్యాయులకు మరియు గెస్ట్ లెక్చరర్లకు న్యాయం చేకూరేలా స్పందించాలి

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వెలమ పరపతి సంఘం.

**అధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వరరావు.**



ఖానాపురం జులై 2 (వుదయం ప్రతినిధి): మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన వెలమ పరపతి సంఘం సభ్యుడు పడిదల భూపాల్ రావు భార్య పడిదల లత ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి కుటుంబాన్ని నర్సంపేట వెలమ పరపతి సంఘం అధ్యక్షుడు బస్సు వెంకటేశ్వర్ రావుతో పాటు సంఘం సభ్యులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెలమ పరపతి సంఘం డివిజన్ అధ్యక్షుడు మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి వెలమ పరపతి సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలమ పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి తక్కలపల్లి సంపత్ రావు, ఉపాధ్యక్షులు అర్చన పెల్లి విద్యాసాగర్ రావు, కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి ప్రవీణ్ రావు, విద్యాసాగర్ రావు, పోలసాని రవీందర్ రావు, బాబురావు, గండ్ర రాజు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల జూలై 02 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 99 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 28 లక్షల 14 వేల రూపాయల విలువ గల చెక్కులను 86 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం కింద మంజూరైన 86 లక్షల 9 వేల రూపాయల విలువ గల చెక్కులను స్థానిక పొన్నాల గార్డెన్స్ లో లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ అయ్యాయని రైతు పక్ష పాతి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తామని రాష్ట్రంలో అత్యధిక ఇందిరమ్మ ఇండ్ల ను జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు సన్న బియ్యం ఉచిత కరెంట్ గృహ జ్యోతి ఇందిరమ్మ ఇండ్ల రుణమాఫీ మహిళ సంఘాల ఆర్థిక చేయూత వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని రాష్ట్రంలోనే అత్యధిక గోదాం ల నిర్మాణం జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్నాయన్నారు జాబితా పూర్ లో 12 కోట్ల తో నిర్మాణం చేపట్టడం జరిగిందని గోదాం ల నిర్మాణంతో రైతులకు లాభ సాటి ధర వచ్చే వరకు నిల్వ చేసుకోవచ్చునని హమాలీ కూలీలకు చాలా ప్రయోజనం కలుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుందం నారాయణ రెడ్డి చెరుకు జాన్ మండల ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబనికి 5వేలు ఆర్థిక సహాయం అందించిన

**-ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి జూలై 3 (వుదయం ప్రతినిధి):మండలం గన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం అనిల్ కుమారుడు గడ్డం రాజ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, వరంగల్ బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్బంగా, వారిని హాస్పిటల్ లో పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 5,000 రూపాయలు ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వరువటి శ్రీనివాన్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి,స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు ఊళ్లేంగాల సుధాకర్, మాజీ సర్పంచ్ లు కుక్కల భాస్కర్, బెల్లి పెద్దాపురం, పార్టీ నాయకులు రాజీడీ గజేందర్ రెడ్డి, ఎండీ రంజాన్, భద్రి, గడ్డం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ ఫ్యాకల్టీలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి హృదయ రాజ్**



గద్వాల జులై 02 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టు నందు ఒకేషనల్ విభాగంలో గెస్ట్ ఫ్యాకల్టీ ఎమ్ఎల్టి సబ్జెక్టు లో బోధించడానికి ఎండి పాథాలజీ/మైక్రోబయాలజీ/ బయోకెమిస్ట్రీ/డిసిపి, ఎంఎస్సి మైక్రోబయాలజీ/బయోకెమిస్ట్రీ / ఎంఎల్‌టి, బి. ఫార్మసీ/ఎంఎస్సీ జెనెటిక్స్ఎం బిబిఎస్/ ఎంబిబిఎస్(హెూమ్)/బిహెచ్ఎంఎస్సీ జీడీ క్లినికల్ బయోకెమిస్ట్రీ, అర్హత కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు. 02-07-2025 నుండి 05-07-2025 శనివారం వరకు ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కార్యాలయం గద్వాల నందు విద్యార్హతలకు సంబంధించిన జిరాక్స్ కాపీలను దరఖాస్తు ఫారంకు జతచేసి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల లోపు సమర్పించ గలరని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి హృదయ రాజ్ తెలిపారు

# నేరాల నియంత్రణకు సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేయండి

**-బిజెపి పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి**



అలంపూర్ జులై 02 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో అయిజ పోలీస్ స్టేషన్ లో పట్టణ ప్రజలతో కలిసి పట్టణంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయండని ఎస్ఐతో మాట్లాడి వారి జమ్మెదారు జయన్న కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ అయిజ పట్టణంలో పెరిగిన జనాభా దృష్ట్యా, రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య ఎదురవుతున్నది. అలాగే ప్రతి గురువారం నిర్వహించే సంత కారణంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతుంది. నిత్యం అయిజ మండలంలోని 28 పైగా గ్రామ ప్రజలు, మల్లకల్ మండలంలోని 30 పైగా గ్రామ ప్రజలు, గట్టు మండలంలోని 20 పైగా గ్రామ ప్రజలు, వడ్డపల్లి మండలంలోని 10 పైగా గ్రామ ప్రజలు మరియు ఇటిక్యాల మండలంలోని కొన్ని గ్రామాలకు చెందిన ప్రజలు, వ్యాపారులు వస్తుంటారు. ఇలా అయిజ పట్టణంకు వచ్చి వెళ్లే వారిలో మంచి వారితోపాటు, దొంగతనాలు చేసేవారు కూడా ఉంటారు. అలాంటి దొంగలను పట్టుకోడానికి పట్టణం ఇరువైపులా సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేయగలరని కోరారు. సీసీ కెమెరాలు ఉండటం వలన సమస్య వచ్చినప్పుడు, పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు. మేము పోలీస్ స్టేషన్లో ఉన్నప్పుడు అయిజ పాత బస్టాండ్ లో ద్విచక్ర వాహనం దొంగలించారని, ఏక్లాస్ పురం చెందిన బాధితులు స్టేషన్కు రావడం జరిగింది. కావున 45 రోజుల్లోపు సీసీ కెమెరాలను పట్టణం ఇరువైపులా అమర్చవలసిందిగా కోరుతున్నాము. లేని పక్షంలో, ధర్నాలు చేపడతామని అయిజ పట్టణ ప్రజల తరఫున మీకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బి.నాగరాజు, రామ్, రాఘవేంద్ర, సంతోష్, వెంకటేష్, రాముడు, వేణు, రాముడు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన

**అడ్వకేట్ పి వెంకటేష్ పాండు**



(గద్వాల జులై 2 వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తూ జిల్లా అడిషనల్ కలెక్టర్ వి.లక్ష్మీనారాయణకి ప్రమోషన్ వచ్చిన సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ అడ్వకేట్ పాండు లీగల్ అడ్వైసర్ సీసీ అసోసియేషన్ అడ్వైసర్ వెంకటేష్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు..

# రహదారి పై గుంతలు ఇలా. ప్రయాణం ఎలా.



హాసన్ పర్తి, జులై 3 (వుదయం ప్రతినిధి) : హన్మకొండ లోని గోపాల్ పూర్ క్రాస్ రోడ్డు ప్రధాన రహదారి కూడలి గుంతల మయంగా మారింది. నిత్యం వాహనాల తో రద్దీగా ఉండే ప్రధాన రహదారి పై ఇలా గుంతలు పడడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. భారీ వాహనాలు రావడంతో ద్విచక్ర వాహనదారులు, ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి, గుంతలను పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# అల్లినగరం ప్రభుత్వ పాఠశాలకు బీరువా వితరణ



మధిర జూలై 2 (వుదయం ప్రతినిధి) అల్లినగరం గ్రామ వాస్తవ్యులు సూర్యదేవర వినయ్ కుమార్ అల్లినగరం పాఠశాలకు 15వేల రూపాయలు విలువ చేసే ఐరన్ బీరువాను డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెల్ల మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ. దాతలు ఇచ్చే ఈ సహకారాన్ని అందిపుచ్చుకుంటూ పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తామని గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు ఎం స్వామి,అంగన్వాడీ టీచర్స్ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడులను సహించేది లేదు.

**-దాడికి గురైన బీఆర్ఎస్ పార్టీ నాయకుని పరామర్శ.**

**-మాజీ ఎంపీపీ వేములపల్లి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని.**



ఖానాపురం జూలై 2 (వుదయం ప్రతినిది): కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులుపై దాడి చేస్తే సహించేది లేదని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కర్నే వెంకన్నను ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దౌర్జన్యంగా దాడి చేసిన ఘటనను తీవ్రంగా పరిగణిస్తూ దాడికి గురైన నాయకుని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బందారపు శ్రీనివాస్ గౌడ్, నాయకులు భూష అశోక్, తక్కలపల్లి బాబురావు, సొంటి లక్ష్మణ్, పోతరాజు కట్టయ్య, మండల కోటి, మజ్జిగ రవి, ఎమ్మ రమేష్, తోట సాంబయ్య, తొగర్ శంకర్, కాని గంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాట్రపల్లి సెయింట్ మేరీ పాఠశాలను పర్మిషన్ రద్దు చేయాలి

**TSF, BSF, TGVP పాఠశాల ముందు ధర్నా.**



రాయపర్తి జులై 2 (వుదయం ప్రతినిధి): మండలంలోని కాట్రపలి సెయింట్ మేరీపాఠశాలనువిద్యార్థినాయకులు టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునిల్, టిజివిపి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మేడ రంజిత్, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడపాక రాజేందర్ సందర్శించి పాఠశాల స్థితిగతులను పరిశీలించి ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా కనీస వసతులు, అర్హత ఉన్న బోధన సిబ్బంది లేకుండా, వ్యవసాయ భూమి లో డి టి సి పి ఓ నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా 1.25.ఎకరం ఇరవై ఐదు గుంటలలో రేకుల షెడ్డులల్లో పాఠశాల నడుపుతున్నారు. రేకుల షెడ్డులల్లో పాఠశాల నిర్మించి నడుపుతున్నారు. రేకులు షెడ్డులలో విద్యార్థులకు జరగరానిది జరిగితే ఎవరుబాధ్యతవహిస్తారు. కాట్రపల్లి సెయింట్ మేరీ పాఠశాల యాజమాన్యం.ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ప్రైవేట్ పాఠశాలకు గుర్తింపు ఇవ్వాలంటేపక్కా బిల్డింగ్ తప్పనిసరి. కానీసెయింట్ మేరీ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం అడుతున్నారు. జిల్లా కలెక్టర్ , జిల్లా విద్యాధికారి వెంటనే కాట్రపల్లి సెయింట్ మేరీ పాఠశాల గుర్తింపు రద్దుచేసి యజమాన్యంపై తక్షణమే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జరిపోతుల వంశీ కృష్ణ,నాగారం మణితేజ, రామంచ శ్రీను,నాగరాజు, విజయ్, రవి, రమేష్, కార్తీక్, బన్నీ , అరుణ్,రాంబాబు, రాజా రవి, చందు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన వీరన్న గుడిలో అంగరంగ వైభవంగా బోనాలు సమర్పణ.

**మాజీ ఎంపీపీ వేములపల్లి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని.**





ఖానాపురం జూలై 2 ( వుదయం ప్రతినిధి): మండలంలోని రంగాపురం గ్రామంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించుకున్న కుల దేవుడు బీరన్న గుడిలో కురుమ కులస్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కురుమ కుల దేవుడికి బోనాలు సమర్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాన్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బందరపు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తక్కలపల్లి బాబురావు, మాచర్ల కొమ్మాలు, బుస అశోక్, డేగల సదయ్య, తాళ్ల కొమ్మాలు, మజ్జిగ రవి, కుల పెద్దలు కడారి ఐలయ్య, ముదురు కట్టయ్య, కడారి ఐలయ్య, కడారి నర్సయ్య, కొండే మహేష్, కడారి రామచంద్రు, కొండే నరసయ్య, అమృత కుమార్ స్వామి, ఒగ్గు కథ కళాకారులు భక్తులు గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఫిర్యాదు పై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జులై 02(వుదయం ప్రతినిధి) ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించిన ధాన్యంలో నష్టం వాటిల్లిందని ఓ బాధిత రైతు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పందించి వెంటనే విచారణకు ఆదేశాలు జారీ చేశారు మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన వేమనపల్లి మాధవ్ అనే రైతు తను పండించిన దాన్యం సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో 301 బస్తాల దొడ్డు రకం వడ్లను విక్రయించగా మొత్తం ధాన్యం 123 క్వింటల్లా 60 కిలోలు తూకం కావడంతో 109 క్వింటాళ్ల 60 కిలోల సంబంధించిన డబ్బులు తన అకౌంట్లో జమ అయ్యాయని మిగతా ధాన్యానికి సంబంధించి డబ్బులు రావడం లేదని ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిని అడగగా సమాధానం దొరకకపోవడంతో పలువురు అధికార పార్టీ నాయకుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో బాధిత రైతు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణకు సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించడంతో బుధవారం జిల్లాలోని డిసిఒ కార్యాలయం నుండి ఓ అధికారి మహాదేవపూర్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో విచారణ చేపట్టినట్లు బాధిత రైతు తెలిపారు ధాన్యం విక్రయంలో నష్టపోయానంటూ ఫిర్యాదు చేసిన వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి తనకు న్యాయం చేసే విధంగా ఆదేశాలు జారీ చేసినందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు బాధిత రైతు కృతజ్ఞతలు తెలిపారు

# ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో నోట్ బుక్స్ పంపిణీ




ధర్మపురి జులై 02(వుదయం విలేకరి): పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 320 జి దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా ముఖ్య అతిధిగా ఎంఈఓ సీతా లక్ష్మీ పాల్గొని బుధవారం దుబ్బల గూడెం ప్రాథమిక పాఠశాలలో పేద గిరిజన విద్యార్థులకు సుమారు 6 వేల రూపాయల విలువగల నోట్ బుక్స్,పెన్నులు,ఇతర సామాగ్రి ఎంఇఓ తో కలిసి పంపిణీ చేశారు.అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా దుబ్బల గూడెం ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీ యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యుడు కొలిచాల శ్రీనివాన్, ప్రధానోపాధ్యాయురాలు కాశెట్టి.శారద,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్, సెక్రటరీ సర్జరావు, కోశాధికారి పప్పుల శ్రీనివాస్, జోనల్ చైర్పర్సన్ పిన్న శ్రీనివాస్,డిసి జక్కు రవీందర్, భీమనాతి అశోక్, క్లబ్ ఎల్సిఎఫ్ రాపర్తి నరసయ్య, ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ గట్ల శ్రీనివాస్,లయన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కట్ట శ్రీహరి అక్కనపల్లి సతీష్, రిటైర్డ్ ప్రధానోపాధ్యా యురాలు రాపర్తి విజయలక్ష్మి, భీమనాతి మంగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలి

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే





జయశంకర్ భూపాలపల్లి జులై 02(వుదయం ప్రతినిధి)ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు.బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు మండలంలో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ.సంపత్ రావు, చిట్యాల సీఐ డి.మల్లేష్ , టేకుమట్ల ఎసై డి.సుధాకర్, సీసీ ఫసియుద్దిన్ పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

### -మండల ఎన్నికల ఇంచార్జి రంగు కుమార్

పెద్దవంగర, జూలై 2 (వుదయం ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ జెండా ఎగడం ఖాయం అని స్థానిక సంస్థల ఎన్నికల మండల ఇంచార్జి రంగు కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. పెద్దవంగర గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గ్రామ పార్టీ అధ్యక్షురాలు నిమ్మల విజయ శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడారు. ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫెయిల్ అయిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. బీఆర్ఎస్ గతంలో ప్రతి ఆరు నెలలకోసారి క్రమం తప్పకుండా రైతు బంధు పెట్టుబడి సాయం అందించి రైతాంగాన్ని ఆదుకుందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ఎప్పుడు రైతు భరోసా వేస్తుందో అర్థంకాని పరిస్థితి నెలకొందని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో



మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, ఫాక్స్ డైరెక్టర్ అనపురం రవి, మాజీ ఉపసర్పంచ్ శ్రీరాం రాము, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్, యూత్ అధ్యక్షుడు అనపురం రాజు, మండల ప్రచార కార్యదర్శి గద్దల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలు , సీజనల్ వ్యాధుల నివారణ పై అవగాహన సదస్సు.



పాలేరు జులై 2 వుదయం ప్రతినిధి. తిరుమలాయపాలెం మండలం.తిరుమలాయపాలెం మండలంలోని దమ్మాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రైతువేదిక నందు ప్రకృతి వైపరీత్యాల నివారణ చర్యలు, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకొనవలసిన జాగ్రత్తలు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న ఎమ్ డి వో ,. ఎస్ కే. సిలార్ సాహెబ్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో గతంలో వరదల వల్ల ప్రభావితం అయిన ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తంగా ఉండెలా చేయాలని , గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించి వివరములు నమోదు చేయాలని, గ్రామస్థాయిలో ఉండే సిబ్బంది అందరూ వారి కార్యస్థానంలో అందుబాటులో ఉండాలని .

గ్రామస్థాయిలో ఉండే అధికారులు, మండల స్థాయి అధికారులు, ఆపదమిత్ర సభ్యులు, ఎన్.జి.ఓ. సభ్యులు, మత్స్యకారులు, గజ ఈతగాళ్లు తదితరులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని . వాతావరణ పరిస్థితులపై జిల్లా నుంచి వచ్చే తాజా సమాచారం ఎప్పటికప్పుడు గ్రామస్థాయి , మండల స్థాయి వాట్సాప్ గ్రూప్ నందు పోస్ట్ చేయవలెను ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు చెరువులు , పంటకాలువల నీటి ప్రవాహం పర్యవేక్షిస్తూ గ్రామస్థాయి , జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వాలి పునరావాస కేంద్రాలను ముందస్తుగా గుర్తించి అక్కడ త్రాగునీరు , మరుగుదొడ్లు పరిశీలన చేసి ఏర్పాట్లు చేయాలి మురుగు నీరు నిల్వ ఉన్న వాడకంలో లేని బావులు , గుంతల్లో మత్స్య శాఖ వారిచే గంబుషియా చేపలను తెప్పించి వదలవలెను విద్యుత్ శాఖ అధికారులు , సిబ్బంది అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మందులు నిల్వ ఉంచుకోవాలి . పోలీస్ శాఖ అధికారులు గ్రామస్థాయిలో పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచి గ్రామస్థాయి అధికారులతో సమన్వయంతో పనిచేయాలి ఏదైనా అత్యవసర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినచో యన్.డి.ఆర్.యఫ్. , యస్.డి.ఆర్.యఫ్. సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చేవరకు వేచి చూడకుండా మండల స్థాయిలో (20) మంది నిపుణులను అందుబాటులో ఉంచాలి పశు వైద్య సిబ్బంది వరద ప్రభావిత ప్రాంతాల్లో పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి ప్రతి గ్రామంలో మైక్ సెట్ అందుబాటులో ఉంచుకోవాలి క్షేత్రస్థాయిలో పంచాయతీ రాజ్ , వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది కలిసి సమన్వయంతో పనిచేయాలి ముందుగా వర్షపు నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించాలి పారిశుధ్య మెటీరియల్ సిద్ధంగా ఉండాలి ఇప్పటి నుండే గ్రామపంచాయతీల పరిధిలోని అంతర్గత రహదారులు, సైడ్ డ్రైన్స్ శుభ్రపరచవలెను వాడకంలో లేని బావులను గుర్తించి వాటిని గ్రావెల్ తో నింపాలి ఆయిల్ బాల్స్ సిద్ధంగా ఉంచాలి గంబుషియా చేపల కొరకు మత్స్య శాఖ వారికి ఇండెంట్ ఇవ్వాలి ప్రభుత్వ పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ స్కూల్స్ నందు పరిసరాలు మరియు పైకప్పులను వర్షపు నీరు సజావుగా వెళ్లేలా శుభ్రపరచవలెను, అట్టి చెత్తను గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా కంపోస్టు షెడ్ నకు తరలించాలి గ్రామాల్లో ప్రతి మంగళవారం శుక్రవారం డ్రైడే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి గత సంవత్సరం డెంగ్యూ కేసులు నమోదు అయిన ప్రదేశాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలి మంచినీటి ట్యాంకులు, చేతిపంపుల వద్ద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి క్లోరినేషన్ చేసి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయాలి టైర్ షాపులు యజమానులకు ముందస్తుగా టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చుడాలని నోటీసులు జారీ చేయాలి. అతిక్రమించిన వారిపై జరిమానా విధించాలి కొబ్బరి బోండా షాపులు, నాన్ వెజ్ షాపుల నిర్వాహకులతో మాట్లాడి వ్యర్థాలను డంపింగ్ యార్డు వద్దకు వారే స్వయంగా తరలించేలా నోటీసులు జారీ చేయాలి ఎటువంటి సీజనల్ , అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి మంచినీటి సరఫరా, పైప్ లైన్ లీకేజీలు ఎప్పటికప్పుడు నివారించాలి వరదలు , విపత్తులకు సంప్రదించవలసిన ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ : 1077 కి ఫోన్ చేసి తెలపాలని మండలంలోని అందరు అధికారులు సమన్వయం తో పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. యస్.కె.సిలార్ సాహెబ్, యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి, వైద్యాధికారిణులు వసుంధర, మహిధర్ రెడ్డి, ఆర్.డబ్ల్యు.యస్. ఇంజనీర్ ఖలీల్, ఐసీడీఎస్ సూపర్ వైజర్స్, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్ రామకృష్ణ, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు , గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: జేఏసీ పిలుపు

### -కేంద్రం కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలి: వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్



భద్రాద్రి కొత్తగూడెం జులై 02 (వుదయం ప్రతినిధి)కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని, కోల్ ఇండియా, సింగరేణి సంస్థలకు బొగ్గు బ్లాక్ లను కేటాయించాలని ఏఐటీయూసీ , ఐఎన్టియూసి, సిఐటియు, టిబిజికేఎస్ నాయకులు పేర్కొన్నారు. కొత్తగూడెం ఏరియా జీకే ఓ సి, ఏరియా స్టోర్ లో ఐఎన్టియూసి పిట్ కార్యదర్శి గోపు కుమారస్వామి అధ్యక్షతన జరిగిన పిట్ మీటింగ్ లో ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏఐటియుసి సెంట్రల్ కమిటీ మెంబర్ జి వీరస్వామి , సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి , టిబిజికేఎస్ కాపు కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని కోరారు .దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం పేద పెడచెవిన పెడుతుందని పేర్కొన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ అమలు అయితే పర్మిట్ ఉద్యోగ స్థానంలో ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వస్తుందని, యూనియన్లను నిర్వీర్యం చేసే విధంగా , యూనియన్ రిజిస్ట్రేషన్ రద్దు అధికారం రిజిస్ట్రార్ కు కల్పించబడిందని, భవిష్యత్తులో కొత్త యూనియన్ రిజిస్ట్రేషన్ ప్రారంభము అయ్యే అవకాశాలు లేవని తెలిపారు. మేనేజ్మెంట్ తన ఇష్టం వచ్చిన వారిని గుర్తింపు సంఘంగా నియమించుకోవచ్చని ఈ కోడ్ లో ఉందని అన్నారు. సీఎం పిఎఫ్ కాంట్రిబ్యూషన్ 12 శాతం నుండి 10 శాతానికి తగ్గించే విధంగా ఉందని దీని మూలంగా ఉద్యోగులకు రిటైర్డ్ అయ్యే సమయానికి లక్షలాది రూపాయలు నష్టం జరుగుతుందని కంపెనీకి నష్టం వస్తే పీఎఫ్ అమౌంట్ నుండి రిక్వైరీ మినహాయింపు పొందవచ్చు అని తెలిపారు. లేబర్ ఇన్స్పెక్టర్ పేరు ఫెసిలిటేటర్ గా మార్చారని కార్మికులకు అనుకూలంగా ఉండే అతను యాజమానికి అనుకూలంగా మారే అవకాశాలు ఉన్నాయని ఈ కోడ్లో ఉందని తెలిపారు. కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర , ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9 సమ్మె జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, గట్టయ్య, విజయగిరి శ్రీనివాస్, గడప రాజయ్య, ఎండి గౌస్, సంధ్య బోయిన శ్రీనివాస్, నటరాజ్, మోహన్, విప్లవ్ , భీముడు, గడల నరసింహారావు, పి.వి. లక్ష్మీనారాయణ, హీరాలాల్, విజయ్, కొమరయ్య , పోశం శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రోగనిరోధక అధికారి ఆకస్మిక తనిఖీ.

### డి ఐ ఓ డాక్టర్ చందు నాయ క్.

పాలేరు జూలై 2 (వుదయం ప్రతినిధి): తిరుమలాయపాలెం మండలం.టీకా కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ డెంగ్యూ నివారణపై ముందస్తు చర్యలు చేపట్టాలని డిఐఓ డాక్టర్ చంద్రునాయక్ అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని మాదిరిపురం అంగన్వాడి కేంద్రం, కాకరవాయి ఆరోగ్య ఉపకేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన సాధారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా టీకాల అధికారి (డీఐఓ) డాక్టర్ చంద్రునాయక్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ కార్యక్రమం సుబ్లేడ్ పీహెచ్‌సీ పరిధిలో జరుగుతున్న నేపథ్యంలో అక్కడి వైద్య అధికారిణి డాక్టర్ బి.వసుంధర తన పరిధిలో ఉన్న హాస్పిటల్స్‌లో నిర్వహిస్తున్న టీకా కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ డీఐఓ కు అవసరమైన సమాచారం అందించారు.ఈ సందర్భంగా డీఐఓ రిజిస్టర్లు,టీకాల సంచులు,టీకాలు,పెండింగ్ జాబితా,తల్లి-శిశు ఆరోగ్య కార్డులు (ఎంపీసీ కార్డులు) తదితర రికార్డులను పరిశీలించారు.లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్రమైన డయేరియా నియంత్రణ పక్షవారపు కార్యక్రమం (ఐడీసీఎఫ్),డెంగ్యూ నివారణ చర్యల




అమలుపై ఆరోగ్య సిబ్బందిని ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.సెషన్లు సమయానికి నిర్వహించాలనీ,రిజిస్టర్లు నిబంధనల మేరకు పూర్తిగా నిర్వహించాలనీ సేవల పట్ల మరింత బాధ్యతగా వ్యవహరించాలని డీఐఓ డాక్టర్ చంద్రునాయక్ సూచనలు చేశారు.

# కూతురు పుట్టిన రోజు మందు దావత్ ఇచ్చే తండ్రి చూసాం.

### కూతురు పుట్టినరోజున రక్తదానం చేసిన తండ్రి.మా సతీష్..

పరకాల జూన్ 2: పరకాల పట్టణంలోని మమతా నగర్ కు చెందిన రాసమల్ల ప్రియాంక -సతీశ్ కూతురు. హన్విక సాయిపుట్టినరోజు సందర్భంగా రక్తదానం ఇచ్చిన తండ్రి. రాసమల్ల సతీష్.ఈ సందర్భంగా రాసమల్ల సతీష్ గారు మాట్లాడుతూ లిఅన్ని దానాల కన్నా రక్తదానం మిన్నలి అనే ఉద్దేశం మీద ఒక్కసారి రక్తదానం ఇస్తే నలుగురి ప్రాణాలు కాపాడిన వారు అవుతారని, అదే ఉద్దేశంతో మా పాప పుట్టిన మొదటి పుట్టిన రోజు నుండి నేడు 10వ సంవత్సరాలు పుట్టినరోజు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రతి సంవత్సరం రక్తదానం ఇవ్వడం జరుగుతుందని నేటితో నా బంగారు తల్లి నా కూతురు 11వ సంవత్సరంలోకి అడిగి పెడుతున్న సందర్భంగా లితలసీమియా వ్యాధిగ్రస్తులకి హన్మకొండ రెడ్ క్రాస్లి ఆధ్వర్యంలో రక్తదానం చేయడం జరిగింది. నేను చేయడంతో పాటు నాతోపాటు నా మిత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జగిరింది. లిఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న రాసమల్ల సతీష్ గారి దంపతులను మలక్కపేట భక్తాంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ అంబిరు మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్. మడికొండ శ్రీను, ప్రముఖ వ్యాపారవేత్త వెనిశెట్టి సురేష్, దేవేందర్ పిట్ట, రంజిత్, సతీష్లి పలువురు మిత్రులు కూతురుపై ప్రేమతో ఈ సంవత్సరం రక్తదానం చేస్తున్న రాసమల్ల సతీష్ గారిని ఆదర్శంగా తీసుకొని మరెన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.




# జులై 4న కాంగ్రెస్ సమ్మేళన సభను విజయవంతం చేయండి

### నియోజకవర్గం ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జులై 2,(వుదయం ప్రతినిధి),ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన సందర్భంగా జులై 4న లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించే గ్రామ స్థాయి, డివిజన్ అధ్యక్షుల సమ్మేళన సభ విజయవంతం చేయడం కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్.ఎల్.సి బస్వరాజు సారయ్య, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కో-ఆర్డినేటర్స్ శశికళ యాదవ రెడ్డి, గజ్జెల కాంతం, ఏ.పి మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ముఖ్య అతిథులుగా హల్ కాలనీ, గాజులరామారం లోని సి టీ ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సభకు ముఖ్య నాయకులు అందరూ హాజరై ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జ



ఖర్గే సందేశాన్ని అన్ని వర్గాల ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ ను పరిశీలించి సదుపాయాలు నిర్వహణపై చర్చించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు.



మధిర జూలై 2 (వుదయం ప్రతినిధి) తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకుమధ్యాహ్నం మధిర మార్కెట్ యార్డు ను అభివృద్ధి చేయడానికి చైర్మన్ పాలకవర్గం అనుమతితో సంబంధిత అధికారులు డిఈఈ ఎల్లేష్, సెక్రటరీ కె చంద్రశేఖర్ మార్కెట్ యార్డ్ ను పరిశీలించి అంచనాలను తయారు చేయుటకు అధికారులు కొలతలను తీసుకున్నారు. ఉన్న మౌలిక సదుపాయాలను యార్డ్ నిర్వాహణ తదితర అంశాలపై చర్చించినారు. ఈ కార్యక్రమంలో అధికారులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఏఎంసి డైరెక్టర్ అద్దంకి రవి,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల దుకాణం డీలర్ల సమావేశం



మధిర, జులై 2 (వుదయం ప్రతినిధి) ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో మధిర మండలం విత్తన మరియు ఎరువుల దుకాణం డీలర్లకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య మాట్లాడుతూ నాణ్యమైన విత్తనములు,ఎరువులు అందుబాటులో ఉంచాలని సూచించారు అలానే యూరియాను కృత్రిమ కొరత సృష్టించకుండా తగినంతగా రైతులకుఅందించాలని తెలిపారు. నిబంధనలను పాటించని డీలర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియాను పైపాటుగా వాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ మధిర విజయచంద్ర మాట్లాడుతూ డీలర్లు అందరూ స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు నిర్వహించాలని సూచించారు. రైతులకు కొనుగోలు చేసే వాటికి బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీలు చేసి స్టాక్ ను పరిశీలించి తగు సూచనలు పాటించాలని డీలర్లకు హెచ్చరించారు. రాయపట్నం గ్రామంలోని పచ్చిరొట్ట వేసిన పొలంను సందర్శించి రైతులతో పచ్చిరొట్ట ఎరువుల యొక్క ప్రయోజనాలను ప్రాముఖ్యతను రైతులకు వివరించారు.

# అత్యవసర సేవల (డయల్ 100) నెంబర్ కు భంగం ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు:

### -తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్

బెల్లంపల్లి, జులై2 (వుదయం ప్రతినిధి) తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అచులపూర్ గ్రామానికి చెందిన సైదాం మదునయ్య మద్యం మత్తులో ప్రతిరోజు అత్యవసర సేవలు అయిన డయిల్ 100 నెంబర్ కు కాల్ చేసి ఇబ్బందికి గురిచేయడం జరుగుతుంది. పలుమార్లు అతనిని స్థానిక పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చిన మార్పు రాకపోవడంతో బుధవారం మధునయ్య ను బుధవారం తాసిల్దార్ ముందు బైండోవర్ చేయడం చేసినట్టు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు. ఎస్ ఐ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ 100 డయల్ నెంబర్ ను అనవసర కారణాలతో ఫోన్ చేయరాదని అత్యవసర ఆపద సమయాల్లో ఆ నంబర్ ను సద్వినియోగం చేసుకోవాలని లేని పక్షంలో వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.





# మృతుని భౌతిక కాయానికి పూలమాల వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల



రాయపర్తి జూలై 2 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రానికి చెందిన ఎనగందుల ఉప్పలయ్య ,ఆనారోగ్యంతో మరణించగా,వారి భౌతిక క్షాయానికి పాలకుర్తికి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు అనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీనాయకులుపూలమాలలువేసినివాళు లర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ టీపిసిసి సెక్రెటరీబిల్లా సుధీర్ రెడ్డీ,మండల నాయకులు ఆకుల సురేందర్ రావు,మండల సీనియర్ నాయకులు మచ్చ నీలయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ ,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్ మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు%డ% తాజా మాజీ ఉపసర్పంచ్ ఎండిమహాముద్,కసరబోయిన శ్రీనివాస్,ఐత కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : కె ఎస్ అర్.



కుత్బుల్లాపూర్, జులై 2,(వుదయం ప్రతినిధి),కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇంద్రన్న కాలనీ, రాజీవ్ గృహకల్పలో పర్యటించారు. కాలనీలో జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీల మరమ్మతులు కాలనీలలో ఉన్న సమస్యలను స్వయంగా వచ్చి పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వారితో చర్చించి తగు పరిష్కారాలకు సలహాలు అందజేసారు. కాలనీ ప్రజలు కృతజ్ఞతతో కె ఎస్ ఆర్ ని శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రామచంద్రనాయక్, వెంకట్ రెడ్డి, గాలి నాయుడు, మల్లేష్, గట్టయ్య, శివ నాగరాజు యాదవ్, శ్రీను (ప్లంబర్), శీను, రవి, శ్రీరామ్ రెడ్డి, కురమయ్య, పితాని శ్రీనివాసరావు, మహిపాల్, అంజి, కనకరాజు, రామస్వామి, మోహన్ రెడ్డి, నవ్య, సరిత రెడ్డి, సత్యవతి, ధనలక్ష్మి, విజయలక్ష్మి, సరిత, రాధా, విజయ, లక్ష్మి, మాధవి, ఇంద్ర, ఐమది, జార్జి, చారి, సునీల్, భాష, వెంకట్రావు, ఎల్లయ్య, స్వామి, రాందాసు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బస్ సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందచేత



రామకృష్ణాపూర్/జూన్ 02 (వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ నుండి మంచిర్యాలకు బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ పార్టీ ఆద్వర్యంలో మంచిర్యాల బస్ డిపో డిఏం శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఏం మాట్లాడుతూ వారం రోజుల్లో బస్ సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఇప్పకాయల లింగయ్య ,మిట్ట పెల్లి శ్రీనివాస్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపెల్లి ఫౌల్, నక్క వెంకటస్వామి, కాదండి సాంబయ్య ,మామిడి గోపీ, వనం సత్యనారాయణ, ఎగుడ మొండి, మారపెల్లి రవి, పోలవేన చందర్, సిరికొండ రాయమల్లు తదితరులు పాల్గోన్నారు.

# అడవి పంది దాడిలో వృద్ధునికి తీవ్ర గాయాలు



లక్షెట్టిపేట, జూలై 02 (వుదయం ప్రతినిధి) : అడవి పంది దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. బుధవారం మండలంలోని ఎల్లారం గ్రామంలోకి సుమారు పది పదిహేను అడవి పందులు ప్రవేశించి మల్యాల లింగయ్య (79) అనే వృద్ధుడిపై దాడి చేశాయి. ఎల్లారం గ్రామంలో అడవి పందులు ప్రవేశించడంతో గ్రామంలోని ప్రజలు భయంతో తమ పంట పొలాల్లో కి వెళ్లడం లేదు గత సంవత్సరంలో అడవి పందుల దాడిలో ఒకరు మరణించారని గ్రామస్తులు తెలిపారు. ఉన్నతాధికారు స్పందించి అడవి పందుల బారి నుంచి తమను కాపాడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఫోటో రైట్ అప్: చికిత్స పొందుతున్న మల్యాల లింగయ్య

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

### -ఎంపిఓ అనిల్



బెల్లంపల్లి, జులై2 (వుదయం ప్రతినిధి) గ్రామంలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎంపిఓ అనిల్ కుమార్ అన్నారు. బుధవారం తాండూరు మండలం కొత్తపల్లి గ్రామాన్ని యాప్ ఇన్స్పెక్షన్ లో భాగంగా సందర్శించారు. గ్రామ పంచాయతీ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి ఇంటింటికి చెత్త సేకరణ తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని గ్రామంలో ఎక్కడ కూడా ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని కార్యదర్శి లక్ష్మన్ ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్ష కాలం దృష్టిలో త్రాగునీటి కి సంబంధించి వేడి చేసి చల్లార్చిన తర్వాతనే ప్రజలకు తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# హాస్పటల్ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సత్తుపల్లి జూన్ 2 (వుదయం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ విసన్నపేట గ్రామంలో సునూతనంగా ఏర్పాటు చేసిన అవిన్య మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభోత్సవ వేడుకలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. హాస్పటల్ నిర్వాహకులు వేంసూరు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి కంటే వెంకటేశ్వరరావు కుమారుడు కంటె సాగర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డ వెంకట కృష్ణ రెడ్డి, మారోజు సురేష్, పుచ్చకాయల శంకర్ రెడ్డి, గాదె శ్రీనివాసరావు, కుక్కపల్లి సుధాకర్, ఎర్ర రమేష్, మోరంపూడి శ్రీధర్, మిరియాల ప్రసాద్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి సిపిఐ లోకి భారీ చేరికలు

భద్రాద్రి కొత్తగూడెం జులై 02 ( వుదయం ప్రతినిధి) కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ప్రజలు సిపిఐ పార్టీని ఆదరిస్తున్నారని కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో జామ లా తండా గ్రామపంచాయతీలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బానోత్ అనిల్ నాయక్ నాయకత్వం లో సుమారు 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో నుండి సిపిఐ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయని అన్నారు. పార్టీలో చేరిన వారికి ఎస్ కే షాబీర్ పాషా ఎర్ర కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఇబ్బందులు వస్తే వారి తరపున అండగా నిలబడే పార్టీ ఒక్క సిపిఐ పార్టీ తప్పితే గాని మరొకటి లేదని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో సుజాతనగర్ మండలంలో అన్ని గ్రామాలలో రోడ్లు డ్రైనేజీలు, వీధిలైట్లను పూర్తి చేస్తున్నామని, త్రాగునీరు, సాగునీరు అందించి అభివృద్ధి సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల సిపిఐ మండల కార్యదర్శి దస్రు , సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు జక్కుల రాముల రైతు సంఘం నాయకులు తాళ్లూరు పాపారావు, ధర్మారావు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డు కేశవరావు, వీర్ల దుర్గాప్రసాద్, మాజీ ఎంపిటిసి మూడు గణేష్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# చినుకు పడితే వల్లంపల్లి రోడ్డు చిత్తడే చిత్తడి

### మంత్రివర్యా ఇప్పుడైనా దయ చూపండి

నారాయణపేట టౌన్ జూలై 02(వుదయం ప్రతినిధి) చిన్నపాటి వర్షం పడితే చాలు వల్లంపల్లి రోడ్డు చిత్తడే చిత్తడిగా మారుతుందని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం సాయంత్రం కురిసిన చిన్నపాటి వర్షానికి రోడ్డు మొత్తం గుంతల మాయమైందని ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామస్తులు అంటున్నారు. వర్షాకాలంలో రోడ్డు గుండా గ్రామానికి వెళ్లేందుకు దారి సైతం ఉండటం లేదని, పాదాచారులు సైతం నడిచేందుకు దారి లేకుండా ఉందని కురిసిన వర్షానికి రోడ్డు మొత్తం నీరు నిలబడి గ్రామానికి వెళ్లలేని పరిస్థితి ఉందని గ్రామస్తులు అంటున్నారు. మంత్రివర్య ఇప్పుడైనా దయ చూడండి మంత్రివర్యా వల్లంపల్లి రోడ్డు వైపు ఇప్పుడైనా దయచూపి రోడ్డు వేయాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు. వర్షాకాలం ప్రారంభం అయిన సందర్భంగా చినుకు పడితే చాలు రోడ్డంతా చిత్తడి చిత్తడిగా మారుతుందని గ్రామానికి వెళ్లలేని పరిస్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఎమ్మెల్యే కు వినతి పత్రం సమర్పించిన ముదిరాజ్ నేతలు.



జగిత్యాల జూలై 02 (వుదయం ప్రతినిధి) జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేసిన జగిత్యాల ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు జగిత్యాల మోతే గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 35 మోతే తాళ్ల దగ్గర మారెమ్మ గుడి దానికి సంబంధించి కబ్జా కు గురయ్యిందని మారెమ్మ గుడికి వెళ్లే దారి లేకుండా భక్తులు ఇబ్బంది పడుతున్నారని అట్టి దారిని ఏర్పాటు చేసే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే ని కలిసి వినతిపత్రం అందజేసినట్లు ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు తెలిపారు ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంబాల రామ్ కుమార్ సంఘం అధ్యక్షులు నీలం పెద్దలు ఉపాధ్యక్షులు రాజేష్ ప్రధాన కార్యదర్శి కట్ట గంగాధర్ సహాయ కార్యదర్శి కట్ట రాజం కోశాధికారి జైనపురం జగదీష్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ధర్మపురి జులై 02(వుదయం విలేకరి): కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన తీగల ధర్మారంలో చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మపురి మండల తీగల ధర్మారం గ్రామానికి చెందిన అలకుంట రాజశేఖర్ ఉపాధి నిమిత్తం దుబాయ్ లో పని చేస్తున్నాడు. అతనికి 8 సంవత్సరాల క్రితం ధర్మపురి గ్రామానికి చెందిన జ్యోతి అనే ఆమెతో వివాహం జరిగింది. ఇటీవల రాజశేఖర్ దుబాయ్ కి వెళ్లగా జ్యోతి తన పుట్టింటికి వెళ్లి ఉంటుంది. రెండు నెలల క్రితం జ్యోతి రాజశేఖర్ ని దుబాయ్ నుంచి రమ్మని ఫోన్ చేయగా వచ్చినాడు.నెల రోజుల క్రితం జ్యోతి రాజశేఖర్ తో గొడవ పెట్టుకుని తన తల్లి ఇంట్లో ఉంటుంది. మంగళవారం సాయంత్రం కొద్దిసేపు భార్య జ్యోతితో ఫోన్లో మాట్లాడి తను కాపురానికి రానంటుందని నేను బ్రతికి ఉండడం వృధా అంటూ పురుగుల మందు తీసుకొని పక్కనే ఉన్న మామిడి తోటలోకి వెళ్లి త్రాగగా అక్కడే ఉన్న ఆడబోసిన అల్లపు బాపు మహేందర్ తన వ్యక్తులు చూసి చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి న రాజశేఖర్ చికిత్స పొందుతూ బుధవారం రాజశేఖర్ కన్ను మూశాడు. రాజశేఖర్ తల్లి ఆలకుంట శంకరమ్మ ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.ఉదయ్ కుమార్ తెలిపారు.



# బిజినెస్

# పారిశ్రామికోత్పత్తి నేల చూపులు
# తొమ్మిది నెలల కనిష్టానికి పతనం

## నాలుగు రోజుల ర్యాలీకి బ్రేక్



దేశీయ స్టాక్ మార్కెట్లో నాలుగు రోజుల వరుస ర్యాలీకి తెరపడింది. బ్యాంకింగ్‌తో పాటు ఇతర షేర్లలో ఇన్వెస్టర్లు లాభాలు స్వీకరించడంతో ప్రామాణిక సూచీలు సోమవారం నష్టాల్లో ముగిశాయి. ఒక దశలో 576.77 పాయింట్లు పతనమై 83,482.13 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసిన సెన్సెక్స్.. చివరికి 452.44 పాయింట్ల నష్టంతో 83,606.46 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 120.75 పాయిం ట్లు కోల్పోయి 25,517.05 వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 18 నష్టాలు చవిచూడగా.. యాక్సిస్ బ్యాంక్, కోటక్ బ్యాంక్ షేర్లు 2 శాతానికి పైగా క్షీణించాయి. బీఎస్ఈలోని స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు మాత్రం 0.81 శాతం వరకు పెరిగాయి. రంగాలవారీ సూచీల్లో రియల్టీ, బ్యాంకింగ్ అర శాతానికి పైగా నష్టపోయాయి. క్యాపిటల్ గూడ్స్, సర్వీసెస్ సూచీలు మాత్రం ఒక శాతానికి పైగా పెరిగాయి. తెలంగాణకు చెందిన ఫార్మా కంపెనీ సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు పాశమైలారంలో ఉన్న ప్లాంటులో భారీ పేలుడు సంభవించడంతో కనీసం 12 మంది సిబ్బంది మరణించడంతో పాటు పలువురికి గాయాలయ్యాయి. అంతేకాదు, పలు పరికరాలు, మౌలిక వసతులు కూడా ధ్వంసమవడంతో ప్లాంట్‌ను 90 రోజుల పాటు మూసివేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో సిగాచీ షేరు ఒక దశలో 14.82 శాతం వరకు పతనమైంది. చివరికి 11.58 శాతం నష్టంతో రూ.48.79 వద్ద ముగిసింది.

## భారీగా తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర



గుడ్‌న్యూస్.. జూలై నెల శుభవార్తతో ప్రారంభమైంది. ఈ ఉదయం చమురు మార్కెటింగ్ కంపెనీలు ఎల్పీజీ సిలిండర్ల ధరలను తగ్గించడం ద్వారా సామాన్యులకు ఉపశమనం కలిగించాయి. ప్రతి నెల మొదటి తేదీన చమురు మార్కెటింగ్ కంపెనీలు గ్యాస్ సిలిండర్ల ధరలను సవరిస్తాయి. ఈ నెల సిలిండర్ రేటును తగ్గించాలని నిర్ణయించారు. దేశ వ్యాప్తంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించినట్లు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. 19కేజీల సిలిండర్ ధరను రూ.58.50 మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో ఢిల్లీలో సిలిండర్ రేటు రూ.1,665కు చేరింది. తగ్గించిన ధరలు ఇవాళ్టి(జులై1) నుంచి అమల్లోకి వచ్చాయి. అటు గృహ అవసరాలకు ఉపయోగించే డొమెస్టిక్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఇకపోతే, మారిన గ్యాస్ ధరలు స్థానిక పన్నుల ఆధారంగా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రేటు ఉంటుంది.



దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. డిమాండ్ సన్నగిల్లడంతో పారిశ్రామిక ఉత్పత్తుల విక్రయాలు పడిపోతున్నాయి. ప్రజల ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, వ్యయాలు పెరగడంతో కొనుగోళ్లు పడిపోతున్న ఫలితంగా మేలో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) తొమ్మిది నేలల కనిష్టానికి క్షీణించింది. కేంద్ర గణంకాల శాఖ సోమవారం వెల్లడించిన రిపోర్ట్ ప్రకారం.. ముఖ్యంగా తయారీ, విద్యుత్, మైనింగ్ రంగాలు పడకేయడంతో గడిచిన మేలో ఐఐపీ 1.2 శాతానికి పతనమయ్యింది. ఇది తొమ్మిది నెలల కనిష్ట స్థాయి కావడం ఆందోళనకరం. 2024 ఇదే మే నెలలో ఐఐపీ వృద్ధి 6.3 శాతం శాతంగా చోటు చేసుకుంది. దీంతో పోల్చితే అమాంతం పతనమయ్యింది. ఎన్ఎస్ఓ రిపోర్ట్ ప్రకారం.. గడిచిన నెలలో తయారీ రంగం వృద్ధి 2.6 శాతానికి పరిమితమయ్యింది. ఈ రంగం 2024 ఇదే నెలలో 5.1 శాతం పెరుగుదలను సాధించింది. ఇదే సమయంలో గనుల రంగం 6.66 శాతం వృద్ధిని సాధించగా.. గడిచిన మే నెలలో 0.1 శాతానికి క్షీణించింది. మరోవైపు విద్యుత్ రంగం ఉత్పత్తి 5.8 శాతం పెరిగింది. గతేడాది ఇదే నెలలో విద్యుత్ రంగం ఏకంగా 13.7 శాతం వృద్ధిని కనబర్చింది. 2025 ఏప్రిల్‌లో మిషనరీ, వాహనాలు, ఫ్యాక్టరీ, ముడి సరుకులు తదితర మూలధన వస్తువుల విభాగం మాత్రం 14.1 శాతం వృద్ధిని కనబర్చింది. ఇది ఇంతక్రితం ఏడాది ఇదే నెలలో 2.6 శాతంగా ఉంది. గడిచిన మే నెలలో కాస్మోటిక్స్, ఆహారం, పానియాలు, ఇంధనం, వస్త్రాలు, పాదరక్షలు తదితర కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్ గూడ్స్ ఉత్పత్తి 2.4 శాతానికి పడిపోయింది. 2024 ఇదే నెలలో కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్స్ ఉత్పత్తి వృద్ధి 2.8 శాతంగా ఉంది. ఇదే నెలలో మౌలిక వసతులు, నిర్మాణ రంగం ఉత్పత్తుల వృద్ధి 6.3 శాతంగా చోటు చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి మే కాలంలో స్థూలంగా పారిశ్రామిక ఉత్పత్తి సూచీ 1.8 శాతానికి పతనమయ్యింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో ఏకంగా 5.6 శాతం వృద్ధి చోటు చేసుకుంది. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి గీటురాయిగా భావించే పారిశ్రామికోత్పత్తి సూచీ పడిపోవడం.. మరోవైపు అమెరికా వాణిజ్య టారిఫ్ ప్రతికూల పరిణామాలు ఉపాధి, ఆదాయాలను దెబ్బతీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ప్రగతిపథంలో దూసుకెళ్తున్న భారత ఆర్థిక వ్యవస్థ



బలమైన దేశీయ డిమాండ్, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించడం, స్థితిస్థాపక బాహ్య రంగం, స్థిరమైన ఉపాధి అవకాశాలు.. వెరసి దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిస్థాపకతకు ఘనీయంగా దోహదపడ్డాయి. ప్రారంభ హై-ఫ్రీక్వెన్సీ సూచికలు ఆర్థిక కార్యకలాపాలు స్థితిస్థాపకంగా ఉన్నాయని తాజాగా విడుదలైన మే నెల ఎకానమీ రివ్యూ వెల్లడించింది. 2026 ఆర్థిక సంవత్సరంలో దేశ ప్రగతి సానుకూల పథంలో కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరానికి 'మే నెల ఎకనామిక్ సమీక్ష నివేదిక' కేంద్ర మంత్రిత్వ శాఖ శుక్రవారం (జూన్ 27) విడుదల చేసింది. ప్రపంచ వ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ భారత్ మాత్రం పురోగతి మార్గంలో దూసుకుపోతుంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలలు అధిక ఫ్రీక్వెన్సీ సూచికతో దూసుకుపోతున్నట్లు సమీక్ష నివేదిక తెలిపింది. మొత్తం మీద భారత ఆర్థిక వ్యవస్థ దృక్పథం సానుకూలంగానే ఉందని తాజా నివేదిక పేర్కొంది. బలమైన దేశీయ డిమాండ్, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించడం, స్థితిస్థాపక బాహ్య రంగం, స్థిరమైన ఉపాధి అవకాశాలు.. వెరసి దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిస్థాపకతకు ఘనీయంగా దోహదపడ్డాయి. ప్రారంభ హై-ఫ్రీక్వెన్సీ సూచికలు ఆర్థిక కార్యకలాపాలు స్థితిస్థాపకంగా ఉన్నాయని రివ్యూ సూచిస్తుంది. ఇ-వే బిల్లు ఉత్పత్తి, ఇంధన వినియోగం, ాపీ× సూచికలు వంటి ఎఖీ×లు నిరంతర స్థితిస్థాపకతను సూచిస్తున్నట్లు ఆర్థిక సమీక్ష పేర్కొంది. రబీ పంటల వృద్ధి, రుతుపవనాల సానుకూలతతో గ్రామీణ డిమాండ్ మరింత బలపడింది. విమాన ప్రయాణీకుల రద్దీ, హోటల్ ఆక్యుపెన్సీ పెరుగుదలకు విరామ, బిజినెస్ ప్రయాణాలు పెరగడం వల్ల అర్బన్ వినియోగం కూడా పెరుగడం శుభసూచకం. మరోవైపు నిర్మాణ రంగ పెట్టుబడులు, వాహన అమ్మకాలు వంటి రంగాలలో తగ్గుదల సంకేతాలు కనిపిస్తున్నాయి. వ్యవసాయ ఉత్పత్తి, ప్రభుత్వ జోక్యం వల్ల మే 2025లో రిటైల్, ఆహార ధరల ద్రవ్యోల్బణం క్షీణతను నమోదు చేసింది. దేశీయ సూచికలు ఎక్కువగా సానుకూలంగా ఉన్నప్పటికీ, బాహ్య పరిణామాల ఫలితంగా ఆర్థిక మార్కెట్లు అస్థిరతను ఎదుర్కొన్నాయి. 2025 ప్రారంభంలో వాణిజ్య రంగం తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఆ తరువాత రెండవ త్రైమాసికంలో పాక్షికంగా తగ్గుదల, ఆర్థిక మార్కెట్లలో గణనీయమైన అస్థిరతకు దోహదపడింది. అయితే మే నెలలో భారత ప్రభుత్వ బాండ్ మార్కెట్ కాస్త నిలదొక్కుకుంది. =దీ× రికార్డు స్థాయిలో మిగులు డివిడెండ్ ప్రకటించడం, ౡ4 ఖీ25 బలమైన వృద్ధి ఇందుక దోహదం చేసింది. తద్వారా మే 30 నాటికి దేశ ప్రభుత్వ బాండ్లపై రిస్క్ ప్రీమియం 182 బేసిస్ పాయింట్లకు దిగొచ్చింది. దేశ ఎగుమతులు మే 2025లో 2.8 శాతం వార్షిక వృద్ధి రేటును నమోదు చేశాయి. జూన్ 13 నాటికి విదేశీ మారక నిల్వలు 699 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇది 11.5 నెలల దిగుమతులను కవర్ చేస్తుంది. ఇతర ఆర్థిక వ్యవస్థలతో పోల్చితే రూపాయి మితమైన అస్థిరతను ఎదుర్కొంటున్నట్లు ఎకనామిక్ సమీక్ష వెల్లడించింది.

# మరో టీ20 లీగ్ వేలంలోకి రిషభ్ పంత్..
# మరికొంత మంది ఐపీఎల్ స్టార్లు కూడా!

# స్పోర్ట్స్



ఇంటర్నెట్ డెస్క్: గతేడాది జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో రిషభ్ పంత్‌ని లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ భారీ ధరకు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ వికెట్‌కీపర్ బ్యాటర్‌ని రూ.27 కోట్లు వెచ్చించి సొంతం చేసుకుంది. టోర్నీ చరిత్రలో నే ఇదే అత్యధికం. తాజాగా రిషభ్ పంత్ మరో టీ20 లీగ్ వేలంలోకి వచ్చాడు. దిల్లీ ప్రీమియర్ లీగ్ రెండో ఎడిషన్ కోసం జులై 6, 7 తేదీల్లో వేలం నిర్వహించనున్నారు. డీపీఎల్ ఆక్షన్‌లో రిషభ్ పంత్ తన పేరును నమోదు చేసుకున్నాడు. ఈ సారి డీపీఎల్‌లో న్యూ ఔటర్ దిల్లీ, న్యూ దిల్లీ పేరిట రెండు కొత్త ఫ్రాంఛైజీలు చేరాయి. దీంతో ఫ్రాంఛైజీల సంఖ్య ఎనిమిదికి చేరింది.

### తనపై వచ్చిన మీమ్స్‌పై మౌనం వీడిన కావ్య మారన్

2024లో జరిగిన డీపీఎల్ తొలి ఎడిషన్ ద్వారా దిగ్వేశ్ రాఠీ, ప్రియాంశ్ ఆర్య వంటి ప్రతిభావంతులు వెలుగులోకి వచ్చారు. అనంతరం ఐపీఎల్ ఫ్రాంఛైజీల దృష్టిని ఆకర్షించారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సారి దిగ్వేశ్, ప్రియాంశ్‌తోపాటు ఐపీఎల్ స్టార్లు ఇషాంత్ శర్మ, ఆయుష్ బదోని, హర్షిత్ రాణా, హిమ్మత్ సింగ్, సుయాశ్ శర్మ, మయాంక్ యాదవ్, అనుజ్ రావత్ డీపీఎల్ వేలం బరిలో నిలిచారు.

### సెహ్వాగ్ తనయులు కూడా!

మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ ఇద్దరు కుమారులు ఆర్యవీర్ సెహ్వాగ్, వేదాంత్ సెహ్వాగ్ కూడా డీపీఎల్ వేలంలో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ వేలంలో 'బి' కేటగిరీలో ఉన్నట్లు సమాచారం. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అన్న కుమారుడు ఆర్యవీర్ కోహ్లీ కూడా దిల్లీ ప్రీమియర్ లీగ్ వేలంలో ఉంటాడని సమాచారం. విరాట్ చిన్ననాటి కోచ్ రాజ్‌కుమార్ శర్మ దగ్గర ఆర్యవీర్ కోహ్లీ మెళకువలు నేర్చుకుంటున్నాడు.

## జైస్వాల్‌పై గంభీర్ ఆగ్రహం!.. 'వేటు' తప్పదన్న డస్కాటే!



ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో టీమిండియా ఓటమికి ప్రధాన కారణాల్లో ఒకటి ఫీల్డింగ్ వైఫల్యం. కీలక సమయాల్లో కీలక క్యాచ్‌లు నేలపాలు చేసి.. ప్రత్యర్థి జట్టు బ్యాటర్లకు దాదాపు ఆరుసార్లు మనోళ్లు 'లైఫ్' ఇచ్చారు. అందుకు బదులుగా ఓటమి రూపంలో భారీ మూల్యమే చెల్లించారు. ఇక ఫీల్డర్ల తప్పిదాలు గమనిస్తే ప్రధాన దోషిగా యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ పేరు చెప్పవచ్చు. ఆరింటిలో నాలుగు క్యాచ్‌లు అతడే జారవిడిచాడు. ముఖ్యంగా ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ వీరుడు, గెలుపునకు పునాది వేసిన బెన్ డకెట్ ఇచ్చిన క్యాచ్‌ను జైసూ వదిలేయడం తీవ్ర ప్రభావం చూపింది.

### జైస్వాల్ ఫీల్డింగ్ తీరుపై గంభీర్ ఆగ్రహం

ఈ నేపథ్యంలో జైస్వాల్ ఫీల్డింగ్ తీరుపై హెడ్‌కోచ్ గౌతం గంభీర్ గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. అతడితో క్యాచింగ్ ప్రాక్టీస్ చేయించిన గౌతీ.. ఈ సందర్భంగా గట్టిగానే క్లాస్ పీకినట్లు తెలుస్తోంది. అంతేకాదు.. ఫీల్డింగ్ విషయంలో జైసూని డిమోట్ చేయాలని నిర్ణయించినట్లు రెవ్‌స్పోర్ట్జ్ పేర్కొంది. టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ డస్కాటే సోమవారం నాటి మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలు ఈ విషయాన్ని దాదాపు ధ్రువీకరించింది. "క్యాచింగ్ విభాగం మరింత దృఢంగా మారాలి. ఇంగ్లండ్‌లో కనీసం నాలుగు ప్రధాన క్యాచర్లు ఒక్కోసారి కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది. యశస్వి కూడా మంచి క్యాచర్. ఇక ఇద్దరు స్పిన్నర్లను ఆడించినప్పుడు షార్ట్ లెగ్ ఫీల్డింగ్ స్థానం మరింత కీలకమవుతుందని చెప్తారు. అందుకే అక్కడ మేము ఒకరి కంటే ఎక్కువ మందిని సెట్ చేయాలని భావిస్తున్నాం. ఏదేమైనా యశస్వికి గల్లీ క్యాచ్ పాయింట్ నుంచి కాస్త విరామం ఇవ్వడం అవసరమే. ప్రస్తుతం అతడి ఫీల్డింగ్ తీరు బాగాలేదు. అయినా సరే అతడు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ఉండాలంటే ఈ బ్రేక్ ఇవ్వాలి" అంటూ స్లిప్ క్యాచింగ్ రోల్ నుంచి జైసూను తప్పిస్తామని డస్కాటే చెప్పకనే చెప్పాడు. ఇదిలా ఉంటే.. తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ సెంచరీ (101)తో అదరగొట్టాడు. కాగా ఐదు టెస్టులు ఆడేందుకు ఇంగ్లండ్‌కు వెళ్లిన టీమిండియా.. లీడ్స్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఇరుజట్ల మధ్య రెండో టెస్టు (జూలై 2-6) బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ స్టేడియంలో జరుగనుంది.

## రెండో టెస్ట్‌లోనే అరుదైన ఫీట్ సాధించిన సౌతాఫ్రికా ఆల్‌రౌండర్



సౌతాఫ్రికా పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ కార్బిన్ బాష్ తన కెరీర్‌లో రెండో టెస్ట్‌లోనే అరుదైన ఫీట్ సాధించాడు. సెంచరీ సహా ఐదు వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు. తద్వారా ఈ ఘనత సాధించిన నాలుగో సౌతాఫ్రికా ప్లేయర్‌గా, ఓవరాల్‌గా 40వ ఆల్‌రౌండర్‌గా రికార్డుల్లోకెక్కాడు. బాష్‌కు ముందు (సౌతాఫ్రికా) జిమ్మీ సింక్లైర్ (106, 6/26), ఏ ఫాల్కనర్ (123. 5/120), జాక్ కల్లిస్ (110, 5/90), జాక్ కల్లిస్ (139 నాటౌట్, 5/21) ఈ ఘనత సాధించారు. జింబాబ్వేతో తాజాగా ముగిసిన టెస్ట్ మ్యాచ్‌లో బాష్ ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో బాష్ తొలి ఇన్నింగ్స్‌లో అజేయ సెంచరీ (100) చేసి రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల ప్రదర్శన (5/43) నమోదు చేశాడు. ఈ మ్యాచ్‌లో బాష్ సహా డ్రి ప్రిటోరియస్ (153), ముల్డర్ (4/50, 147), కేశవ్ మహారాజ్ (3/70, 51), కోడి యూసఫ్ (3/42, 3/ 22) సత్తా చాటడంతో జింబాబ్వేపై సౌతాఫ్రికా 328 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ గెలిచిన తర్వాతి మ్యాచ్‌లోనే సౌతాఫ్రికా ఛాంపియన్‌లా ఆడి కొత్త టెస్ట్ సైకిల్‌ను (2025-27) ఘనంగా ప్రారంభించింది. రెండు మ్యాచ్‌ల సిరీస్ కోసం జింబాబ్వేలో పర్యటిస్తున్న సౌతాఫ్రికా ద్వితియ శ్రేణి జట్టుతో బరిలోకి దిగింది. అయినా ఛాంపియన్ ఆట ఆడి పసికూన జింబాబ్వేపై తమ పరాక్రమాన్ని చూపించింది. సీనియర్లు బవుమా, మార్క్రమ్, రబాడ లాంటి వారు ఈ సిరీస్ ఆడకుండా విశ్రాంతి తీసుకున్నారు. ఈ మ్యాచ్‌లో జింబాబ్వే ఓడినప్పటికీ వారి స్థాయికి మించి పోరాటం చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు సౌతాఫ్రికాకు ధీటుగా బదులిచ్చే ప్రయత్నం చేసింది. సీన్ విలియమ్స్ (137) అద్భుతమైన సెంచరీతో జింబాబ్వేను గట్టెక్కించే ప్రయత్నం చేశాడు. మరో ఎండ్ నుంచి ఎవరి సహకారం? లేకపోవడంతో అతని పోరాటం వృధా అయ్యింది. రెండో ఇన్నింగ్స్‌లో జింబాబ్వే పూర్తిగా చేతులెత్తేసింది. భారీ లక్ష్య ఛేదనలో ఆ జట్టు స్వల్ప స్కోర్‌కే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన అరంగేట్రం ఆటగాడు డ్రి ప్రిటోరియస్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఈ మ్యాచ్‌లో ప్రిటోరియస్‌తో పాటు డెవాల్డ్ బ్రెవిస్, కోడి యూసఫ్ అరంగేట్రం చేశారు. రెండో టెస్ట్ జులై 6 నుంచి బులవాయో వేదికగానే జరుగనుంది.

# పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ మున్సిపల్ కమిషనర్ రవీందర్

-ఒక మార్పు అభివృద్ధికి మలుపు



కోరుట్ల జూలై 02 (ప్రదయం ప్రతినిధి) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం పట్టణంలోని పలు వార్డులలో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ రవీందర్ పర్యవేక్షించారు ఒకసారి వాడి పారేశా సింగల్ యూస్ ప్లాస్టిక్ ను వినియోగించవద్దని ప్రజలకు సూచించారు వానాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు కాలువల్లో పేరుకుపోయిన చెత్త వ్యర్థాలను జెసిబి తో తొలగించారు కాలనీలో రోడ్ల పక్కన పెరిగిన ముళ్ళ పొదలను పిచ్చి మొక్కలను సిబ్బందిచే తొలగించి శుభ్రం చేయించారు రోడ్డుపై అక్కడక్కడ నిలువ ఉన్న నీటిని తొలగించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చడం జరిగింది. అలాగే సింగర్ యూస్ ప్లాస్టిక్ ని వాడొద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అశోక్ జవాన్లు వాడు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.

-ఆనందం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు.
-నేరవేరుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కళ.
-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల జూలై 02 (ప్రదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ప్రొసిడింగ్ పత్రాలను అందజేయడం జరిగింది అందుకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి టెంకాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం ఆనందం ఉందని ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఎన్ని ఏండ్లుగా ఎదిరి చూస్తున్న వారి కళ నెరవేరుతుండంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందని ఇందులో భాగంగా బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటినీ తప్పకుండా నెరవేరుతుందన్నారు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు



త్వరగా చేపట్టాలని కోరారు ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం అన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడమే కాకుండా అర్హులైన లబ్ధిదారులు అందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేపట్టిందన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి కోరారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం నర్సయ్య కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మండల కేంద్రాల నుండి హైదరాబాద్ కు బస్సు ప్రారంభం.

కోరుట్ల జూలై 02 (ప్రదయం ప్రతినిధి) జూలై 24 వ తేదీన కోరుట్ల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ అధికారులతో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండల కేంద్రాల నుండి ప్రతి రోజు రాత్రి హైదరాబాదు బస్సు నడపాలని ఎమ్మెల్యే ఆర్ఎం ని కోరగా సానుకూలంగా స్పందించిన ఆర్ఎం తేదీ 2 7 2025 బుధవారం మల్లాపూర్ నుండి ప్రతిరోజు రాత్రి 8 గంటల 45 నిమిషాలకు ఒక బస్సును ఇబ్రహీంపట్నం నుండి రాత్రి 9 గంటలకు ఒక బస్సు హైదరాబాద్ ప్రారంభం కానున్నాయని ఇట్టి బస్సులను ప్రజలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కోరారు

# సైబర్ నేరాల సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

సైబర్ నేరాలు సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం.

జగిత్యాల జూలై 02 (ప్రదయం ప్రతినిధి) జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు యువతకు ప్రజలకు సైబర్ భద్రత సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా పోలీసుల ఆద్వర్యంలో వివిద పోలీస్ స్టేషన్ల పరిదిలో సైబర్ నేరాల నివారనే లక్ష్యంగా విద్యార్థులకు యువతకు ప్రజలకు సైబర్ క్రైం పై అవగాహన కల్పించారు సైబర్ జాగక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా బుధవారం సైబర్ భద్రతతో పాటు ప్రస్తుతం ఓ ఎల్ ఎక్స్ మోసాలు ఏ పీ కె ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు క్రిప్ట్ బిట్కో ఫ్రాడ్స్ పిరమిడ్ యం ఎల్ యం ఫ్రాడ్స్ జంపుడు డిపాజిట్ ఫ్రాడ్స్ జంపెడ్ డిజిటల్ అరెస్ట్ జాబ్ ఫ్రాడ్ ఫైబర్ స్లేవరీ సైబర్ స్టాకింగ్ ఏపీకే ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు అదే విధంగా వాట్సప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన




జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు

# మంత్రితో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహుని దర్శించుకున్న

-నేరెళ్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాలగౌడ్



ధర్మపురి జులై 02(ప్రదయం విలేకరి): మండలంలోని నేరెళ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసారపు బాల గౌడ్ వారి కుటుంబ సమేతంగా బుధవారం ఎస్సి ఎస్టీ,మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ తో కలిసి యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ని దర్శించుకున్నారు.అనంతరం అర్చకులు మంత్రికి స్వామివారి శేషవస్త్ర ప్రసాదం అందజేశారు.వారి వెంట బాలాగౌడ్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# వివాహిత ఆత్మహత్య



అలంపూర్ జులై 02(ప్రదయం ప్రతినిధి) అయిజ మున్సిపాలిటీలోని రాయచూరు చౌరస్తాలో ఉంటున్న భువనేశ్వరి (25) వివాహిత మంగళవారం రాత్రి భర్త వెంకటేశ్ బయటకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త ఇంటికి రాగా తలుపు లోపల గడియ పెట్టి ఉండడంతో పగలగొట్టారు. ఫ్యాన్కు వేలాడుతూ అపస్మారక స్థితిలో ఆమె కనిపించింది. గద్వాల ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

మధిర జూలై 2 (ప్రదయం ప్రతినిధి) మధిర మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో గల శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ నందు బుధవారం మధిర పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐ లచ్చు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ అంజన బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగాఉండాలని సూచించారు. ఏ.ఎస్.ఐ లచ్చు మాట్లాడుతూ ఆన్లైన్ మోసాలు,సోషల్ మీడియాలో జాగ్రత్తలు,వ్యక్తిగత సమాచార గోప్యత,ఫిషింగ్,మాల్వేర్ దాడులు వంటి అంశాలపై అవగాహన



కల్పించారు.అలాగే సైబర్ నేరగాళ్లు ఉపయోగించే పద్ధతులు, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ఉండటం,బలమైన పాస్ వర్డ్లను ఉపయోగించడం వంటి వాటిపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించితెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్ చందు,బి.శ్రీనివాస రావు,మధిరపోలీస్అధికారులు,సిబ్బంది,పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ అమలయ్యే విధంగా చూడాలి



జన్నారం, జూలై 2(ప్రదయం విలేకరి) బీసీ రిజర్వేషన్ల సాధనలో విఫలమైతే రాష్ట్రంలోని బీసీ నాయకులందరికీ పసుపు, కుంకుమ, గాజులు పంపిణీ చేస్తామని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం మహిళా విభాగం నాయకురాలు కుమ్మరి కోడూరు లీలావతి ప్రజాపతి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ ప్రక్రియను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలయ్యే విధంగా చూడాలని,స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు 42 శాతం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకటించిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం బిసి బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి రాష్ట్ర గవర్నర్ ఆమోదం పొంది ఢిల్లీకి పంపించడం జరిగిందన్నారు.రాష్ట్రంలోని బీ సీ సంఘాల నాయకుల ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోతున్నారంటు ఆవెు వాపోయారు.ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



జన్నారం, జూలై 2(ప్రదయం విలేకరి) సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ సుధాకర్ నాయక్ సూచించారు.బుధవారం జన్నారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు.టీబీ, సికిల్ సెల్, సీజనల్ వ్యాధులపై ఓరియంటేషన్ ట్రైనింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులపై ప్రజలందరూ జాగ్రత్త వహించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ లక్ష్మి, సూపర్వైజర్లు, ఎంఎల్ హెచ్పి లు పాల్గొన్నారు.

# మంచి మనసు చాటుకున్న యాదవులు

జన్నారం, జూలై 2(ప్రదయం విలేకరి) జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో గల ప్రభుత్వ పల్లె దవాఖానకు యాదవులు ఫ్రిడ్జ్ ను అందజేశారు.బుధవారం రోజున కలమడుగు యాదవ సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో కొనుగోలు చేసిన నూతన ఫ్రిడ్జిని డాక్టర్ దుర్గం గంగాదేవి కి అందజేసి తమ మంచి మనసును చాటుకున్నారు.ఈ సందర్భంగా యాదవ్ సంఘంకు డాక్టర్ గంగాదేవి కృతజ్ఞతలు తెలిపారు.ఈ



కార్యక్రమంలో ఏఎన్ఎం లు విశ్వాస,సులోచన, ఆశా వర్కర్లు సువర్ణ, శైలజ యాదవ సంఘం సభ్యులు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



జన్నారం, జూలై 2(ప్రదయం విలేకరి) విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే పెట్టాలని జన్నారం ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ సూచించారు.బుధవారం రోజున జన్నారం పట్టణంలో గల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని వంట గదిలో విద్యార్థులకు వండుతున్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని,విద్యార్థులు ఏకాగ్రతతో బాగా చదువుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పొనకల్ పంచాయతీ ఈఓ రాహుల్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అయతి ను పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జు



ఖానాపూర్, జూలై 2(ప్రదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,గుస్సాడి కళా బృందం టీం లీడర్ కనక సుదర్శన్ కుమార్తె అయతి ను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడుమ బొజ్జు పటేల్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్లతో మాట్లాడి అయతి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లను ఆదేశించారు.అనంతరం తనవంతుగా ఇరవైఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోయం మారుతి,తదితరులు ఉన్నారు.

# అడవి పంది దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు

లక్షెట్టిపేట, జూలై 02 (ప్రదయం ప్రతినిధి) : అడవి పంది దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. బుధవారం మండలంలోని ఎల్లారం గ్రామంలోకి సుమారు పది పదిహేను అడవి పందులు ప్రవేశించి మల్యాల లింగయ్య (79) అనే మృదుడిపై దాడి చేశాయి. ఎల్లారం గ్రామంలో అడవి పందులు ప్రవేశించడంతో గ్రామంలోని ప్రజలు భయంతో తమ పంట పొలాల్లో కి వెళ్లడం లేదు గత సంవత్సరంలో అడవి పందుల దాడిలో ఒకరు మృతి చెందారని గ్రామస్తులు తెలిపారు. ఉన్నతాధికారు స్పందించి అడవి పందుల బారి నుంచి తమన్ను కాపాడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# చక్కని ఆరోగ్యం



## రెడ్ వైన్ తో మీ అందం మరింత పెంచుకోండి ...!

మద్యపానం తాగడం ఆరోగ్యానికి హానికరం ఈ విషయం అందరికి తెలిసిందే.మందు తాగితే ఆరోగ్యానికి హానికరం అని తెలుసు. కానీ రెడ్ వైన్ విషయంలో మాత్రం ఇది వర్తించదట. ఈ రెడ్ వైన్ అనేది తాగడం వల్ల మనకు ఆరోగ్యంతో పాటు ఆడవాళ్లకు చర్మ సౌందర్యం కూడా సొంతమౌతుందని నిపుణులు చెబుతున్నారు. రెడ్ వైన్ వల్ల దంత వ్యాధులు, అలాగే బరువు తగ్గించుకోవడం, మతి మరుపును నుండి ఉపశమనం పొందడానికి రెడ్ వైన్ గ్రేట్ గా సహాయపడుతుంది. రెడ్‌వైన్‌లోని ప్రత్యేక గుణాలు రోగ నిరోధక శక్తిని పెంచి ఆడవాళ్ళలో వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తాయి..

ఇప్పటికి అందంగానే యవ్వనంగా ఉంటారట. రెడ్ వైన్ తో తలకి స్నానం చేస్తే జుట్టు మందంగా పెరుగుతుంది అలాగే నల్లటి మెరిసేలాంటి జుట్టు మీ సొంతం అవుతుంది. రెడ్‌వైన్ తీసుకోవడం వలన ఆడవాళ్లు సులభంగా బరువు కూడా తగ్గుతారట. రెడ్ వైన్ తాగడం వలన మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందనీ,ఈ కొలెస్ట్రాల్ గుండెను ఆరోగ్యంగా వుంచుతుందని పరిశోధనలో తేలింది. వైన్ ఉపయోగించిన తర్వాత మొటిమలను నివారించడానికి బాగా సహాయపడుతుంది. అంతే కాదు ఇది మొటిమలకు కారణం అయ్యే ఫ్రీరాడికల్స్ డ్యామేజ్ ను అరికడుతుంది.

చక్కగా మెరిసేటి మరియు క్లియర్ స్కిన్ సహజంగా పొందడానికి, రెడ్ వైన్ తో ప్రతి రోజూ ముఖాన్ని పది నిముషాలు మసాజ్ చేయాలి..

దీని వల్ల మంచి రిజల్ట్ పొందుతారు. మొటిమలు పోయి కాంతివంతమైన చర్మం మీ సొంతం అవుతుంది. డ్రై రెడ్ వైన్ మీ చర్మం మీద డైరెక్ట్ గా ఉపయోగించవచ్చు. ఇది మీ చర్మానికి టోనింగ్ గా మరియు మృదువైన చర్మ సౌందర్యాన్ని అందిస్తుంది. చర్మంపై ఉన్న మృత కణాలను తొలగిస్తుంది.మీ చర్మం ఇప్పటికి యవ్వనంగా మెరుస్తుంది.. !

## మెరిపించే ఆపిల్!



రోజుకో ఆపిల్ తింటే ఆరోగ్యం. మరి దాన్ని అందాన్ని పెంచుకోవడానికి ఉపయోగిస్తే మరిన్ని ప్రయోజనాలు... అవేంటంటే! ఉడకబెట్టిన ఆపిల్ గుజ్జులో కప్పు పాలు, రెండు చెంచాల ఓట్స్, కొద్దిగా తేనె కలపాలి. దీన్ని ముఖం, మెడ, చేతులకు రాసుకుంటే టాన్ తొలగిపోతుంది. పావుకప్పు ఆపిల్ గుజ్జుకి కోడిగుడ్డులోని తెల్లసొన, టేబుల్ స్పూన్ నిమ్మరసం, రెండు చెంచాల ఆలివ్‌నూనె కలిపి తలకు పట్టించాలి. అరగంటయ్యాక గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా చేస్తే జుట్టుకి పోషణ అంది ఆరోగ్యంగా ఉంటుంది.

పావుకప్పు ఆపిల్ గుజ్జులో చెంచా ఉలవపిండి, కలబంద గుజ్జు, కొద్దిగా తేనెని కలిపి పేస్ట్‌లా చేయాలి. దీన్ని ఒంటికి నలుగులా పెట్టుకుంటే చర్మంపై ఉన్న మురికి, మృతకణాలు తొలగి చర్మం నునుపుగా మారుతుంది. మొటిమలు, వాటి తాలూకు మచ్చలతో ముఖం కాంతివిహీనంగా మారినప్పుడు ఇలా చేయండి. పావుకప్పు ఆపిల్ గుజ్జులో చెంచా పాలపొడి, కొద్దిగా తేనె, టీస్పూన్ తులసి కలపాలి. దీన్ని రోజూ ఉదయాన్నే ముఖానికి రాసుకుని పావుగంటయ్యాక కడిగేస్తే మచ్చలు దూరమవుతాయి.

## జలుబు బాధపెడుతుంటే



మిరియాలు, బెల్లం, పెరుగు కలుపుకుని సేవించండి. దీంతో ముక్కు దిబ్బడ తగ్గిన జలుబు నుంచి ఉపశమనం కలుగుతుంది. ప్రతి రోజు నీటిని బాగా మరగబెట్టి చల్లార్చి తాగితే జలుబు నుంచి త్వరగా ఉపశమనం కలుగుతుందంటున్నారు వైద్యులు. పాలలో జాజికాయ, అల్లం, కుంకుమ పువ్వు కలుపుకుని ఉడకబెట్టండి. ఉడకబెట్టిన తర్వాత నీరు సగానికి వస్తే గోరువెచ్చగా ఉన్నప్పుడే సేవించండి. దీంతో జలుబు నుంచి ఉపశమనం కలుగుతుంది.

ఏడు- ఎనిమిది మిరియాలు నెయ్యిలో వేంచుకున్న వెంటనే సేవించాలి. ఆ తర్వాత గోరు వెచ్చని పాలను సేవించాలి. దీంతో శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి జలుబు తగ్గుముఖం పడుతుంది. తమలపాకు రసంలో లవంగాలు, అల్లం రసాన్ని తేనెలో కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని సేవించిన వెంటనే జలుబు మటుమాయం. అజీర్ణం, గొంతు నొప్పి వంటి సమస్యలతో బాధపడుతుంటే... పరగడుపున ఒక గ్లాసు గోరువెచ్చటి నీటిలో చిటికెడు జీలకర్ర పొడి, టీ స్పూన్ నిమ్మరసం, టీ స్పూన్ తేనె కలుపు కుని తాగాలి. ఇలా వారం రోజులు చేస్తే పూర్తిగా ఉపశమనం లభిస్తుంది.

## అనేక రకాల ఔషధ గుణాలు వున్న పసుపు కలిపిన పాలు



మనం రోజు వంటింట్లో వాడే పదార్థాలలో పసుపు ఒకటి. పసుపు ఉంటే చాలు మనం ఏ వ్యాధినైనా ఇట్టే ఎదుర్కొవొచ్చు. ఎందుకంటే దీంట్లో అనేక రకాల ఔషధ గుణాలు ఉన్నాయి. పసుపును నిత్యం తీసుకోవడం వల్ల మనకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది.

పాలలో పసుపు కలుపుకుని తాగితే చాలా ప్రయోజనాలున్నాయి. పసుపు పాలు తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. సాధారణంగా అందరికీ పసుపు, పాల కాంబినేషన్ గురించి తెలిసే ఉంటుంది. ఒక గ్లాసు పాలలో ఒక చెంచా పసుపు, ఒక చెంచా తేనె, కొద్దిగా నెయ్యి వేసి చిటికెడు మిరియాల పొడి వేసి బాగా కలిపి వీటిని రోజూ రాత్రి పడుకోబోయే ముందు తాగితే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

రుతుక్రమం సమయంలో శరీరంలో విడుదలయ్యే హార్మోన్ల ప్రభావం ఫలితంగా పొత్తి కడుపు, ఇతర ఒంటి నొప్పులు బాధిస్తాయి. ఈ నొప్పుల నుంచి ఉపశమనం పొందాలంటే పసుపు పాలు సేవించాలి. పాలలో సెరటోనిన్ అనే బ్రెయిన్ కెమికల్, మెలటోనిన్‌లు ఉంటాయి. ఇవి పసుపులో ఉండే వైటల్ న్యూట్రియంట్స్‌తో కలిసి ఒత్తిడిని తొలగించటానికి తోడ్పడతాయి.

దీంతో మానసిక స్వాంతన చేకూరి హాయిగా నిద్ర పడుతుంది. అజీర్తి, ఛాతీలో మంట వంటివి ఈ పసుపు పాలు తాగితే తగ్గిపోతాయి. కీళ్ల నొప్పుల నుంచి తప్పించుకోవచ్చు. ఇంకా రక్తపోటు నియంత్రణలో వుంచుతాయి. కేన్సర్ వచ్చే అవకాశాలను బాగా తగ్గిస్తుంది. కనుక పసుపు పాలను తాగుతూ వుంటే అనారోగ్యాలను దరి చేరనివ్వదు.ఈ పాలలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటి ఇన్‌ఫ్లేమటరీ గుణాలుంటాయి కనుక రోగ నిరోధక శక్తిని బలోపేతం అవుతుంది. జీవక్రియల పనితీరు మెరుగవుతుంది. దీనివల్ల అదనపు బరువు తగ్గి కంట్రోల్‌లో వుంటుంది. కీళ్ల వాపులు, నొప్పులు తగ్గాలంటే పసుపు పాలను క్రమం తప్పకుండా తాగాలి. ఈ పాలు తాగటం వల్ల కీళ్ల కదలికలు, కండరాల పటుత్వం పెరుగుతాయి. పసుపు పాలలో ఉండే పోషకాలు రక్త ప్రసరణను మెరుగుపరిచి రక్తం శుద్ధి చేస్తుంది. మీరు రెగ్యులర్ గా పసుపు, పాలను తీసుకుంటేనే ఈ ప్రయోజనం మీకు కనపడుతుంది.

## కూరగాయలు, పండ్లని డిటర్జెంట్స్‌తో క్లీన్ చేయాల్సిన అవసరం లేదు



రోజురోజుకి కరోనా వైరస్ విస్తరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. దీంతో ప్రతి ఒక్కరూ వైరస్ నుంచి తమని తాము కాపాడుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంట్లో వాడే ప్రతి వస్తువుని జాగ్రత్తగా వాడడం. తెచ్చుకుంటున్న వస్తువులని జాగ్రత్తగా ఒకటికి రెండు సార్లు కడగడం ఇలా చేస్తున్నారు. లాక్ డౌన్ కారణగా కూడా బయటికి వెళ్లడం లేదు.

ఒకేసారి ఇంట్లోకి కావాల్సిన వస్తువులని తెచ్చి పెట్టుకుంటున్నారు. ఇంటికి కావాల్సిన రేషన్ సరుకులు నెలకోసారి తెచ్చిపెట్టుకోగా, కూరగాయలు, ఆకు?రలు వారానికి ఓ సారి తెచ్చి పెట్టుకుంటున్నారు. అయితే, కూరగాయలు, పండ్లు తెచ్చుకుంటున్నారు. వాటిని శుభ్రం చేసుకునే విషయంలో ఎన్నో అనుమానాలు. వాటిపై బ్యాక్టీరియా, క్రిములని నాశనం చేయాలని మళ్లీ మళ్లీ కడగటం, డిటర్జెంట్స్, డెటాల్, శానిటైజర్స్‌తో క్లీన్ చేసి వాటిని క్లీన్ చేసి అరగంట పాటు ఆరబెట్టి వాడుకుంటున్నారు. మరి ఇలా డిటర్జెంట్స్‌తో క్లీన్ చేయడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.

ఎందుకంటే ఇలా క్లీన్ చేశాక వాటిని మళ్లీ సరిగ్గా కడగకపోతే వాటిపై డిటర్జెంట్స్ ఉంటాయని, అవి లేనిపోని సమస్యలకు కారణం అవుతాయని చెబుతున్నారు. అందుకే డిటర్జెంట్స్‌తో కూరగాయలను క్లీన్ చేయకపోవడమే మంచిదని చెబుతున్నారు.

కూరగాయలు, పండ్లు క్లీన్ చేసేందుకు ఓ చక్కని ఉపాయం ఉంది. అదేంటంటే ఉప్పు, పసుపు కడిగిన నీటిలో కూరగాయలను ఓ 10 నుంచి 15 నిమిషాలు ఉంచి వాటిని శుభ్రంగా కడిగి ఉడికించి తింటే మంచిదని చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల ఎలాంటి క్రిములైనా పోతాయని ఏ సమస్యలు రావని చెబుతున్నారు. ఇక చర్మం పల్చగా ఉన్న కూరగాయలు, పండ్లు అంటే టమాటోలు, బెర్రీస్, ద్రాక్ష వంటి వాటిని మంచి నటితో కడగటం మంచిదని చెబుతున్నారు. వీటిని నీటిలో కాసేపు నానబెట్టి కడిగితే మంచిదని చెబుతున్నారు. కూరగాయలు, పండ్లని డిటర్జెంట్స్‌తో క్లీన్ చేయాల్సిన పని లేదు.

## ముఖంపై జిడ్డు వదలాలంటే.. ఈ టిప్స్ ట్రై చేయాల్సిందే..!!

సాధారణంగా చాలా మంది జిడ్డు చర్మంతో బాధపడుతుంటారు. కాలం ఏదయినా వీరికి చర్మం జిడ్డుగానే కనిపిస్తుంటుంది. చర్మం నుండి అధిక జిడ్డు స్రవించడం వలన వివిధ రకాల దుష్ప్రభావాలు ఉన్నప్పటికీ అందులో ముఖ్యంగా మనల్ని వేధించే సమస్య మొటిమలు మరియు వాటి వల్ల వచ్చే మచ్చలు అని చెప్పవచ్చు. అదే సమయంలో మేకప్ చేసుకున్న తక్కువ సమయంలోనే మళ్లీ నిర్జీవంగా మారుతుంది. అందుకే ఈ జిడ్డు చర్మాన్ని వదిలించుకోవడానికి ఎన్నో రకాల క్రీములు వాడతారు. కానీ, ఫలితం లేక సతమతమవుతారు.

అయితే ఇప్పుడు చెప్పుకోబోయే టిప్స్ పాటిస్తే.. జిడ్డు చర్మానికి చెక్ పెట్టవచ్చు. సిట్రిక్ లక్షణాలు కలిగిఉన్న నిమ్మరసం మీ చర్మం నుండి అదనపు జిడ్డును సమర్ధవంతంగా పీలుస్తుంది. ఒక కాటన్ బాల్ ని తాజా నిమ్మరసంలో ముంచండి, దాన్ని మీ ముఖం, మేడపై సున్నితంగా అప్లై చేయండి. ఇలా వారానికి రెండు సార్లు మంచి ఫలితం పొందొచ్చు. అలాగే ముఖానికి మరీ ఎక్కువగా కాకుండా కొద్దిగా తేనెని రాసుకుని, ఆరిన తరువాత కడిగేసుకుంటే చక్కని ఫలితాన్ని గమనించవచ్చు.

అదేవిధంగా, ఐస్ మనం చర్మంలో ఉన్న అధిక జిడ్డు సమస్యను పరిష్కరించగలదు. ఐస్ ముక్కని నేరుగా కాకుండా ఒక మెత్తటి కాటన్ వస్త్రంలో ఉంచి ముఖం మీద రుద్దడం వలన జిడ్డు సమస్యను నివారించగలం. అలాగే ఒక స్ప్రే సీసాలో నీళ్లు తీసుకుని అందులో చెంచా ఉప్పు వేయాలి. ముఖం మీద ఆ నీటిని తరచూ స్ప్రే చేసుకుంటూ తుడుచుకోవాలి. కళ్లపై మాత్రం ఆ స్ప్రే పడకుండా చూసుకోవాలి. ఈ నీళ్ల వల్ల జిడ్డు సమస్య క్రమంగా తగ్గుముఖం పట్టడం మీరే గమనిస్తారు. ఇక



విటమిన్ సి, సిట్రిక్ యాసిడ్ అధికంగా లభించే వాటిల్లో టొమాటో ఒకటి. జిడ్డు చర్మతత్వం ఉన్నవారు టొమాటో ముక్కతో ముఖంపై మర్దన చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

## పల్లీలు తింటున్నారా.. అయితే ఈ విషయాలు తెలుసుకోండి..!!

పల్లీలు లేదా వేరుశెనగపప్పు.. ఇవి ప్రతి ఒక్కరి ఇంట్లోనూ ఉంటాయి. ప్రతి రోజు పల్లీలను ఏదో రకంగా వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. అయితే పేదవాడి జీడిపప్పుగా అభివర్ణించే వేరుశనగ పప్పుల్లో పౌష్టికాహార గుణాలు పుష్కలంగా ఉన్నాయి. అందుకే రోజుకో గుప్పెడు పల్లీలు తినండి.. ఆరోగ్యంగా ఉండండి.. అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వేరుశెనగలోని అన్ శాచురేటెడ్ ఫ్యాట్ మీ గుండెను ఆరోగ్యంగా ఉండేలా కాపాడుతుంది. హార్ట్ స్ట్రోక్ మరియు కరోనరీ హార్ట్ డిసీజ్ ను తగ్గిస్తుంది.

ఒక పిడికిలి వేరుశెనగ పప్పు తింటే వచ్చే ప్రొటీన్ల



బలం పాలు, కోడిగుడ్డు తిన్నాకూడా రాదు. ఎందుకంటే.. పాలలోని ప్రొటీన్లు నెయ్యిలోని కొవ్వు పదార్థాలు రెండూ వేరుశెనగపప్పులోఉన్నాయి. అలాగూ వేరుశనగలో ఉన్న క్యాల్షియం ఎముకలు కండరాలను గట్టి పరుస్తుంది. వారంలో కనీసం మూడు సార్లు వేరుశనగను ఆహారంలో తీసుకుంటే ఎముకలకు సంబంధించిన సమస్యలు రావని వైద్య నిపుణులు అంటున్నారు. పల్లీలు తినడం వల్ల శరీరంలో సెల్స్ డ్యామేజ్ కాకుండా రక్షణ కల్పిస్తుంది.

ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్స్ అల్జీమర్స్ వంటి వ్యాధులను బారిన పడకుండా మనల్ని కాపాడుతుంది. అదేవిధంగా, పల్లీల్లోని ప్రత్యేక పోషకాలు శరీరంలోని చెడు కొవ్వుని తగ్గించి.. మంచి కొవ్వుని పెంచుతాయి దీని వల్ల బరువు తగ్గాలనేకునేవారికి మేలు జరుగుతుంది. అందుకే పల్లీలు రెగ్యులర్‌గా మీ డైట్‌లో చేర్చుకోమని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. వేరుశనగలోని ఇనుము రక్తహీనతను నివారించి హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుతుంది. మరియు జీర్ణశక్తిని కూడా పెంపొందిస్తుంది. అలాగే ప్రతి రోజు పల్లీలు తింటే వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని అంటున్నారు ఆరోగ్య నిపుణులు.

## జాగ్రత్తలు అవసరం



పిల్లలన్నాక పక్క తడుపుతారు. కానీ అస్తమానం పక్క మార్చలేక, దుప్పట్లు ఉతకలేక డైపర్ తొడిగేస్తుంటారుచాలామంది. ఏ బైటికి వెళ్లినప్పుడో బట్టలు పాడవకుండా డైపర్ వేయడంలో తప్పు లేదు కానీ... రోజంతాడైపర్ వేసి ఉండటం వల్ల ఒక్కోసారి పిల్లలకు ర్యాషెస్ వచ్చేస్తుంటాయి. పాపం దురద, మంట పిల్లల్నివేధిస్తుంటాయి. అందుకే డైపర్ల విషయంలో కొన్ని జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. – వేసేముందు ఓసారి వేడి నీటిలో ముంచిన బట్టతో శుభ్రంగా ఒళ్లు తుడిచి, తర్వాత పొడి బట్టతో తుడవండి. చక్కగా పౌడర్ రాసి అప్పుడు డైపర్ వేయండి.– డైపరే కదా అని అలా వదిలేయకండి. తరచూ చెక్ చేయండి. పాస్ పోసినా, మల విసర్జన చేసినా వెంటనే తీసి శుభ్రం చేయండి. కాసేపు అలా వదిలేసి ఒళ్లు ఆరిన తర్వాతే డైపర్ వేయండి.– డైపర్ మామూలుగా తొడిగేస్తుంటారు చాలామంది. కొన్నిసార్లు కొన్ని డైపర్ల వల్ల పిల్లలకు కంఫర్ట్ ఉండదు అన్న విషయాన్ని గమనించరు. మరీ టైట్‌గా ఉన్నా, మెటీరియల్ పడకపోయినా పిల్లలు ఇబ్బంది పడటమే కాదు, చర్మ సమస్యలు కూడా వస్తాయి జాగ్రత్త.– ఒకవేళ డైపర్ వల్ల ర్యాషెస్ కనుక వస్తే అవి తగ్గే వరకూ మళ్లీ డైపర్ వేయకండి.– ర్యాషెస్ వచ్చిన చోట ఆలివ్ ఆయిల్‌తో కాసేపు మసాజ్ చేసి, వేడి నీటితో కడిగేయండి. తరచూ అలా చేస్తూ ఉంటే త్వరగా తగ్గిపోతాయి. కొబ్బరి నూనె అయినా ఫర్వాలేదు.– అన్నిటికంటే ఉత్తమం ఏమిటంటే.. బైటికి వెళ్లినప్పుడు తప్ప ఇంట్లో ఉన్నప్పుడు డైపర్ వేయకండి. కాస్త గాలి తగలనిస్తూ ఉండటం చాలా అవసరం. పిల్లలకు కూడా హాయిగా అనిపిస్తుంది.– ఈ జాగ్రత్తలు కనుక తీసుకోకుండా డైపర్ విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే సేఫ్టీ కోసం వాడే డైపరే డేంజరస్ గా మారి... పిల్లలకు చర్మసంబంధిత సమస్యలు, అలర్జీలు రావడం మాత్రం ఖాయం.

## తులసి ఆరోగ్యాన్నే కాదు అందాన్ని పెంచడానికి ఉపయోగపడుతుంది.



1) రెండు చెంచాల తులసి రసంలో చెంచా పాలపొడి కొద్దిగా తేనె కలిపి ముఖానికి రాసుకోవాలి. ఇలా రోజు చేస్తే టాన్ తొలగి కాంతివంతంగా కనిపిస్తుంది. 2) రెండు చెంచాల తులసి రసంలో, ఒక చెంచా గంధం పొడి, రోజ్ వాటర్ కలిపి పేస్ట్ లా చెయ్యాలి.

దీన్ని ముఖానికి పూతలా వేసుకుంటే ముఖం తాజాగా మెరిసిపోతోంది.

3) ముఖంపై మచ్చలు ఉన్నప్పుడు చెంచా చొప్పున తులసి రసం, కలబంద గుజ్జు కలిపి.. దానికి కాసిన పాలు చేర్చి రాసుకోవాలి.

దీని వల్ల మొటిమలు వాటి తాలూకు మచ్చలు పోతాయి.


# సినిమా



## అందుకే చాలా ఆఫర్స్ వదులుకున్నాను

'తమ్ముడు'లో తాను పవన్ కళ్యాణ్ అభిమానినని.. తన పాత్రకు మహిళా ప్రేక్షకులంతా ఫిదా అవుతారంటున్నారు నటి సప్తమి గౌడ నితిన్ ప్రధానపాత్రలో శ్రీరామ్ వేణు దర్శకత్వంలో తెరకెక్కిన 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో ఆమె ఓ కీలకపాత్రలో కనిపించనున్నారు. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సప్తమి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇందులో తాను రత్న అనే పాత్రలో కనిపించనున్నట్లు చెప్పారు. 'తమ్ముడు' గురించి సప్తమి చెప్పిన విశేషాలు తన మాటల్లోనే.. 'కాంతార' సినిమా తర్వాత దర్శకుడు శ్రీరామ్ వేణు దగ్గర నుంచి "తమ్ముడు" కోసం కాల్ వచ్చింది. హైదరాబాద్ వచ్చి లుక్ టెస్ట్ ఇచ్చాను. అది ఓకే అయ్యాక.. డైలాగ్ వెర్షన్ చెప్పారు. హార్స్ రైడింగ్ నేర్చుకోమ న్నారు. అరకులో షూటింగ్ చేశారు. నితిన్ భుజానికి గాయం కావడంతో షూటింగ్ కొంత ఆలస్యమైంది. ఈ సినిమాలో వర్క్ చేయడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. కొండలు, గుట్టల్లో హార్స్ రైడింగ్ చేయాల్సి వచ్చింది. రోజూ మూడు, నాలుగు గంటలు హార్స్ రైడింగ్ చేయడంతో ఇబ్బందిపడ్డాను. కానీ ఆ సన్నివేశాలన్నీ బాగా వచ్చాయనే సంతృప్తి ఎంతో ఆనందాన్నిచ్చింది. అంబరగొడుగు అనే ఊర్లో ఉండే రత్న అనే అమ్మాయి పాత్రనాది. తను పవన్ కళ్యాణ్ అభిమాని. నా క్యారెక్టర్‌కు ఒక భిన్నమైన లవ్ స్టోరీ కూడా ఉంటుంది. 'కాంతార' లుక్‌లా ఉన్నా.. క్యారెక్టర్ మాత్రం డిఫరెంట్‌గా ఉంటుంది. "తమ్ముడు" సీరియస్ సబ్జెక్ట్.. ఇందులో నా క్యారెక్టర్ ద్వారా ఫన్ క్రియేట్ అవుతుంది. లయ, నితిన్ అంబరగొడుగు వచ్చినప్పుడు వారి జర్నీలో రత్న ఎలా భాగమైంది అనేది ఆసక్తికరంగా ఉంటుంది. వీళ్లిద్దరూ ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ ఉంటారు. రత్న రేడియో జాకీ కాదు. ఈ సినిమా రిలీజ్ అయ్యేలోగా పవన్ కళ్యాణ్ నటించిన 'తమ్ముడు' కచ్చితంగా చూస్తాను. "తమ్ముడు" సినిమా నటిగా నాకు మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నా. ఈ చిత్రంలో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర కాదు.. కానీ ప్రభావవంతమైన పాత్ర. దాన్ని రాసేటప్పుడు బాగా ఎంజాయ్ చేసినట్లు డైరెక్టర్ చెప్పారు. ఈ సినిమాకు ఫస్ట్ సెలెక్ట్ అయిన ఆర్టిస్ట్ నేనే. "తమ్ముడు"లో నాతో పాటు లయ, దిత్య, వర్ష, స్వసిక.. అందరివీ కీలకమైన పాత్రలే. డిఫరెంట్‌గా, పవర్ ఫుల్‌గా ఉంటాయి. లయ గారు స్ట్రిక్ట్ ఆఫీసర్‌గా కనిపిస్తారు. నేను, వర్ష ఫైట్ సీక్వెన్స్‌లోనూ నటించాం. సినిమాల్లో హీరోతో డ్యాన్స్ వేసే హీరోయిన్ క్యారెక్టర్స్ చూస్తుంటాం. కానీ ఇందులో ఫైట్ చేసే హీరోయిన్స్‌ను చూస్తారు. మహిళా పాత్రలను ఇంత బలంగా తెరకెక్కించినందుకు మహిళా ప్రేక్షకులు చాలా హ్యాపీగా ఫీలవుతారు. ఈ మూవీలో నితిన్‌తో నాకు లవ్ ట్రాక్ ఉంటుంది. మూవీలో రత్న, నితిన్ క్యారెక్టర్ కలవాలని ప్రేక్షకులు కోరుకుంటారు. దిల్ రాజు బ్యానర్‌లో చేయడం ఎంతో ఆనందంగా ఉంది. డైరెక్టర్ శ్రీరామ్ వేణు ఈ మూవీ కోసం ఎంతో కష్టపడ్డారు. మంచి అవుట్‌పుట్ కోసం టీమ్ ఎంతో శ్రమించింది. ఈ సినిమాను థియేటర్‌లో చూస్తేనే బాగా ఎంజాయ్ చేయగలరు. నాకు కమర్షియల్ మూవీస్ చేయడం ఇష్టం. "తమ్ముడు" ఆ తరహా సినిమానే. 'పుష్ప'లో రష్మిక చేసిన పాత్ర నాకు చాలా నచ్చింది. అలాంటి ఆఫర్స్ వస్తే చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. 'కాంతార' సక్సెస్ తర్వాత నాకు అదే తరహా పాత్రలు వచ్చాయి. అందుకే చాలా మూవీస్ వదులుకున్నాను. ఎక్కువ చిత్రాల్లో మీకు నేను కనిపించకపోవడానికి కారణమదే. డిఫరెంట్ రోల్స్ వస్తే తప్పకుండా చేస్తా. ప్రస్తుతం తెలుగులో మరో రెండు చిత్రాలతో పాటు తమిళంలో, కన్నడలో మూవీస్ చేస్తున్నా. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తా. భాషతో సంబంధం లేకుండా అన్ని చిత్రాల్లో నటించాలని కోరుకుంటున్నా.

## తమ్ముడు మీదే వీళ్లందరి ఆశలు




ఇంకో మూడు రోజుల్లో విడుదల కాబోతున్న తమ్ముడు మీద నిర్మాత దిల్ రాజు, దర్శకుడు వేణు శ్రీరామ్ సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నారనే విషయం నిన్న ఈవెంట్ లో అర్థమైపోయింది. ముందు రోజే ప్రీమియర్లు వేయడం రిస్కని తెలిసినా దానికి సిద్ధపడటం చూస్తే నమ్మకం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమా సక్సెస్ మీద ఒకరిద్దరు కాదు ఎందరో ఆశలు పెట్టుకున్నారు. ముందుగా చెప్పుకోవాల్సింది నితిన్ గురించే. గత కొన్నేళ్లుగా వరస ఫ్లాపులతో బాగా లోగా ఉన్న తనకు అర్జెంట్ గా బ్లాక్ బస్టర్ పడాలి. ఖైదీ తరహాలో కనిపిస్తున్న తమ్ముడు కంటెంట్ కనక మాస్ కి కనెక్ట్ అయితే బాక్సాఫీస్ వసూళ్లు క్యూ కట్టేస్తాయి. కాంతార ఫేమ్ సప్తమి గౌడ తమ్ముడుతోనే టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. ఇది సక్సెస్ అయితే మరిన్ని అవకాశాలు తలుపు తడతాయి. చాలా గ్యాప్ తీసుకున్న సీనియర్ హీరోయిన్ లయ ఇందులో అక్కగా చాలా ప్రాధాన్యం ఉన్న పాత్ర చేశారు. లేడీ క్యారెక్టర్ ఆర్టిస్టులకు మంచి డిమాండ్ ఉన్న టైంలో ఈవిడకు బ్రేక్ దొరికితే హైదరాబాద్ లోనే సెటిల్ కావచ్చు. టాలెంట్ ఉన్నా పెద్ద ఛాన్సులు దూరంగా ఉన్న వర్ష బొల్లమకు సైతం తమ్ముడు విజయం కీలకం. విరూపాక్ష తర్వాత మళ్ళీ ఆ స్థాయి మేజిక్ చూపించలేకపోయిన సంగీత దర్శకుడు అజనీష్ లోకనాథ్ తమ్ముడుతో హిట్టు కొడితే స్టార్ హీరోల పిలుపులు అందుకోవచ్చు. పవన్ కళ్యాణ్ లాంటి పెద్ద స్టార్ తో వకీల్ సాబ్ చేశాక వేణు శ్రీరామ్ కు టయర్ 1 హీరోల నుంచి పిలుపు రాలేదు. అందుకే తమ్మడు మీద కసితో పని చేశారు. సెంటిమెంట్, ఎమోషన్ కి యాక్షన్ జోడించి పెద్ద ప్రయోగమే చేశారు. సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్ స్ట్రీక్ ని తమ్ముడు కొనసాగిస్తుందని దిల్ రాజు భరోసాగా చెబుతున్నారు. మరి ఇందరి ఆశలు మోస్తున్న తమ్ముడుకి శకునాలు బాగున్నాయి. కుబేర ఫైనల్ రన్ వైపు వెళ్తోంది. కన్నప్ప వండర్స్ చేయడం కష్టమే. సో ఈ గ్యాప్ ని వాడుకోవడానికి నితిన్ కిదే గోల్డెన్ ఛాన్స్. పాజిటివ్ టాక్ రావడం ఆలస్యం కనీసం రెండు వారాల పాటు సాలిడ్ కలెక్షన్ల రాబట్టొచ్చు.



## డకాయిట్ నుంచి శృతి హాసన్ అవుట్.. అదేం లేదన్న అడివి శేష్!

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తోన్న తాజా డగాయిట్. క్షణం, గూఢచారితో సహా పలు తెలుగు సినిమాలకు కెమెరామెన్‌గా పనిచేసిన షానీల్ డియో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌లో సుప్రియ యార్లగడ్డ తెలుగు, హిందీ భాషల్లో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో అడివి శేష్ సరసన హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్ నటిస్తోంది. ఇద్దరు మాజీ ప్రేమికుల కథగా డకాయిట్‌ను తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించిన ఫైర్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. అయితే మొదట ఈ సినిమాలో హీరోయిన్‌గా శృతిహాసన్‌ను ఎంపిక చేశారు. కానీ ఆ తర్వాత ఊహించని విధంగా ఆమె ఈ మూవీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. అయితే ఆమె తప్పుకోవడానికి గల కారణాలు మాత్రం వెల్లడించలేదు. ఆ తర్వాత ఈ సినిమాలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్‌ను ఎంచుకున్నారు. తాజాగా శృతి హాసన్ మూవీ తప్పుకోవడంపై అడివి శేష్ స్పందించారు. శృతిహాసన్‌తో తనకు విభేదాలు తలెత్తాయని వచ్చిన రూమర్స్‌పై క్లారిటీ ఇచ్చారు. డకాయిట్ నుంచి శృతిహాసన్ తప్పుకోవడంపై ఎలాంటి వివాదం లేదని అడివి శేష్ అన్నారు. మా ఇద్దరి మధ్య విభేదాల వల్లే తాను తప్పుకుందని వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదన్నారు. ఇక్కడ ప్రధానంగా వర్కింగ్ స్టైల్ కుదరక పోవడం వల్లే తాను తప్పుకుందని తెలిపారు. అంతేకాకుండా శృతిహాసన్ కూలీ మూవీతో బిజీగా ఉన్నారని శేష్ తెలిపారు. అడివి శేష్ మాట్లాడుతూ..'కూలీతో ఆమె బిజీగా ఉన్నారు. సినిమా చేయడానికి నాకు చాలా టైమ్ పడుతుంది. ఆ ప్రాసెస్‌లో నాకు సింక్ అవ్వాలి. అంతే తప్ప ఇందులో ఎలాంటి వివాదం లేదు. మృణాల్ స్క్రిప్ట్ వినగానే ఓకే చెప్పారు. పది గంటలకు కథ చెప్పగానే.. మధ్యాహ్నం ఒంటిగంటకే ఓకే చేసింది. ప్రస్తుతం ఈ సినిమా అరవై శాతం పూర్తయింది' అని పంచుకున్నారు. కాగా.. డకాయిట్ మూవీని తెలుగు, హిందీలో ఒకేసారి తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## గేమ్ చేంజర్ డ్యామేజ్ ముందే తెలిసిపోయింది



ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ హీరోగా నటించే సినిమా.. పైగా తమిళ లెజెండరీ డైరెక్టర్ శంకర్, టాలీవుడ్ అగ్ర నిర్మాతల్లో ఒకరైన దిల్ రాజుతో కాంబినేషన్.. ఇలా గేమ్ చేంజర్ సినిమా అనౌన్స్ అయినపుడు మెగా అభిమానుల ఉత్సాహం అంతా ఇంతా కాదు. కానీ ఈ సినిమా రిలీజయ్యే సమయానికి ఆ ఉత్సాహం అంతా నీరుగారిపోయింది. సినిమా విపరీతంగా ఆలస్యం అయింది. పైగా టీజర్, ట్రైలర్ ఎగ్జైటింగ్‌గా అనిపించలేదు. దీనికి తోడు తొలి రోజు బ్యాడ్ టాక్ రావడంతో సినిమా దారుణమైన ఫలితాన్ని అందుకుంది. దిల్ రాజును ఈ సినిమా కొట్టిన దెబ్బ అలాంటిలాంటిది కాదు. ఆయన కెరీర్లోనే అత్యధిక నష్టాలు తెచ్చిపెట్టిన సినిమా ఇది. ఆ నష్టం రూ.100 కోట్ల పైమాటే అన్నది అంచనా. ఐతే ఈ సినిమా తనను ఆర్థికంగా పెద్ద దెబ్బ కొట్టబోతున్న విషయం రిలీజ్‌కు ముందే తనకు అర్థం అయిపోయిందని రాజు చెప్పాడు. కానీ సంక్రాంతికి వస్తున్నాం సినిమా మీద చాలా నమ్మకం ఉండడంతో తాను రికవర్ అవుతాననే ధీమా కూడా అదే స్థాయిలో వచ్చిందని రాజు చెప్పాడు. గేమ్ చేంజర్ తొలి రోజు పరిస్థితి చూడగానే అదెంత డ్యామేజ్ చేస్తుందన్న దానిపై తనకు అంచనా వచ్చిందని రాజు తెలిపాడు. ఇంకో మూడు రోజుల్లో సంక్రాంతికి వస్తున్నాం మ్యాజిక్ చేస్తుందనే నమ్మకంతో ఉన్నానని.. అనుకున్నట్లే ఆ సినిమా తనతో పాటు డిస్ట్రిబ్యూటర్లను, మొత్తంగా ఇండస్ట్రీని సేవ్ చేసిందని రాజు చెప్పాడు. గేమ్ చేంజర్‌తో పాటు తన సంస్థ సినిమానే అయిన సంక్రాంతికి వస్తున్నాంను ఈ సంక్రాంతికి రిలీజ్ చేయడానికి చిరంజీవి, రామ్ చరణ్ పెద్ద మనసుతో ఒప్పుకున్నారని రాజు వ్యాఖ్యానించాడు. గేమ్ చేంజర్ నష్టం వంద కోట్లు ఉండొచ్చా అంటే దాదాపు ఔనన్నట్లే మాట్లాడారు రాజు. సంక్రాంతికి వస్తున్నాం నుంచి వచ్చిన లాభాలను తానేమీ తీసుకోలేదని.. గేమ్ చేంజర్ వల్ల నష్టపోయిన తన డిస్ట్రిబ్యూటర్లకే పంచానని.. మొత్తం ఓవర్ ఫ్లోస్ అన్నీ వాళ్లకే వెళ్లాయని.. అందువల్ల వాళ్లు, ఇండస్ట్రీ సేవ్ అయిందని రాజు పేర్కొన్నాడు.

# ఇకపై అన్నిసేవలు ఒకేచోట!

భారతీయ రైల్వే కొత్త యాప్ 'రైల్ వన్' యాప్‌ని ప్రారంభించింది. ప్రయాణికులకు ఒకేచోట అన్ని సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో సూపర్ యాప్‌ని తీసుకువచ్చింది. ఐఆర్‌సీటీసీ రిజర్వ్‌డ్, అన్‌రిజర్వ్‌డ్, ప్లాట్‌ఫామ్ టికెట్లను బుక్ చేసుకోవడంతో పాటు పీఎన్‌ఆర్ స్టేటస్, రైలు స్టేటస్ ట్రాక్, కోచ్ పొజిషన్, రైల్ మదద్ సేవలు అందించడంతో పాటు అభిప్రాయాలను సైతం ఒకే యాప్ ట్రాక్ చేయనున్నది. స్పష్టమైన ఇంటర్‌ఫేస్ యూజర్లకు మరింత మెరుగైన అనుభవం అందించేందుకు యాప్‌ని పరిచయం చేరసింది. భారతీయ రైల్వే వివిధ అన్ని సేవలను ఒకే చోట ఏకీకృతం చేస్తుంది. కొత్త రైల్ వన్ యాప్ గూగుల్ ప్లే స్టోర్, ఐఓఎస్ యాప్ స్టోర్ డౌన్‌లోడ్ చేరసుకునేందుకు అందుబాటులో ఉన్నది. గతంలో భారతీయ రైల్వేల సేవలకు వివిధ యాప్స ఉండేవి. దాంతో అన్ని పాస్‌వర్డ్లను గుర్తుంచుకోవడం ఇబ్బందికరంగా ఉండేది. ఈ యాప్‌తో ఒకేసారి సైన్ ఇన్ అవడంతో ఎక్కువ పాస్‌వర్డ్లు గుర్తుంచుకోవాల్సిన పని తప్పింది. యూజర్లు యాప్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత ప్రస్తుతం ఉన్న రైల్ కనెక్ట్ లేదంటే యూటీఎస్‌ఆన్‌మొబైల్ ఐడీని ఉపయోగించి లాగిన్ అవ్వొచ్చు. ఎం-పిన్, బయోమెటిక్ ద్వారా అకౌంట్స్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు. ఎంక్వైరీ కోసం మొబైల్ నంబర్/ఓటీపీ అథంటికేషన్ ద్వారా గెస్ట్ యాక్సెస్ సైతం అందుబాటులో ఉంది. ప్రస్తుతం ప్రయాణికులు ప్రస్తుతం వివిధ సేవల కోసం బహుళ యాప్‌లు, వెబ్‌సైట్‌లను యాక్సెస్ చేస్తున్నారు. టికెట్ల బుకింగ్ కోసం ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్, భోజనం ఆర్డర్ చేయడానికి ఐఆర్‌సీటీసీ ఫుడ్ ఆన్ ట్రాక్, ఫీడ్‌బ్యాక్ అందించేందుకు రైల్ మదద్, అన్ రిజర్వ్‌డ్ టికెట్ల కోసం యూటీఎస్, రైలు స్టేటస్ తెలుసుకునేందుకు నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్‌ను వినియోగిస్తున్నారు. టికెట్ల బుకింగ్ కోసం ప్రత్యేక హక్కులు




ఉన్న ఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ 100 మిలియన్స్ డౌన్‌లోడ్స్‌ను అధిగమించింది. ఈ యాప్ రైల్వేలోనే అత్యంత ప్రజాదారణ ఉన్న యాప్‌ను నిలిచింది. ఇతర ప్లాట్‌ఫామ్స్ సైతం టికెట్ బుకింగ్స్ కోసం ఐఆర్‌సీటీసీపైనే ఆధారపడుతుంటాయి. ఇదిలా ఉండగా.. ఇటీవల భారతీయ టికెట్ల బుకింగ్‌లో పలు మార్పులు చేసింది. ప్రయాణీకుల రిజర్వేషన్ వ్యవస్థలో గణనీయమైన మార్పులను అమలు చేస్తోంది. ప్రస్తుతం రైలు బయలుదేరడానికి నాలుగు గంటల ముందు చార్ట్ తయారవుతుండగా.. ఇకపై ఎనిమిది గంటల ముందే రైల్వే చార్ట్‌ను ప్రిపేర్ చేయనున్నది. దాంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పనున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు గంటలకు బయలుదేరే చార్ట్ ముందురోజు రాత్రి 9 గంటలకు చార్ట్ రెడీ అవుతుంది. మరో వైపు తత్కాల్ టికెట్ బుకింగ్‌లోనూ రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. తత్కాల్ టికెట్లు బుకింగ్‌కు ఆధార్ అథంటికేషన్ తప్పనిసరి చేసింది. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు రైల్వేశాఖ ఆధార్‌తో అనుసంధానించింది.

# బీహార్‌లో ఇదేమి చోద్యం... 100 కోట్ల రహదారి

**పాట్నా :** బీహార్‌లో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం మరోసారి బయటికి వచ్చింది. జెహానాబాద్ జిల్లాలో రూ.100 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణంలో దారుణమైన నిర్లక్ష్యం వెలుగు చూసింది. కొత్తగా రోడ్డు వేసిన అధికారులు.. దాని మధ్యలో చెట్లను తొలగించకుండానే వాటి చుట్టూ రోడ్డు వేయడం ఇప్పుడు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. నడిరోడ్డుపై చెట్లు తొలగించకుండానే కొత్త రోడ్డు వేయడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని.. స్థానికులు, ఆ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర భయభ్రాంతులకు గురి అవుతున్నారు. పాట్నా-గయా ప్రధాన రహదారిపై జెహానాబాద్ జిల్లాలో ఈ రోడ్డును నిర్మించారు. ఇక్కడ 7.48 కిలోమీటర్ల మేర కొత్తగా రోడ్డును విస్తరించారు. సాధారణంగా రోడ్డు విస్తరణ పనులు చేపడితే.. వాటికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలి. ఆ తర్వాతే రోడ్డును విస్తరించాల్సి ఉంటుంది. కానీ అధికారులు మాత్రం అలా చేయలేదు. రోడ్డు విస్తరణకు ముందు అటవీశాఖను అనుమతుల కోసం సంప్రదించారు. అయితే చెట్లను తొలగించడానికి 14 హెక్టార్ల భూమిని పరిహారంగా అటవీశాఖ కోరింది. అందుకు అధికారులు ఆ 14 హెక్టార్ల భూమిని ఇవ్వలేకపోయారు. దీంతో అటవీశాఖ చెట్లను తొలగించడానికి అనుమతి ఇవ్వలేదు. అటవీశాఖ అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో అధికారులు చెట్లను తొలగించకుండానే అలాగే రోడ్డు వేశారు. రోడ్డు మధ్యలో పెద్ద చెట్లు ఉండగా.. వాటి చుట్టూ రోడ్డును వేశారు. దూరం నుంచి చూస్తే ఆ రోడ్డు పచ్చగా అందంగా కనిపిస్తోంది. కానీ దగ్గరికి వెళ్తే మాత్రం అసలు ప్రమాదం తెలుస్తోంది. ఆ రోడ్డు "జిగ్‌జాగ్ గేమ్" లా ఉందని వాహనదారులు వాపోతున్నారు. ఆ రోడ్డుపై చెట్లు ఉండటం వల్ల చాలా ప్రమాదాలు జరిగాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం



చేస్తున్నారు. రూ.100 కోట్లతో ప్రమాదకరమైన రోడ్డును నిర్మించిన అధికారులపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా జరగరాని పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని అక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారుజఇంత జరుగుతున్నప్పటికీ ఇంకా అధికారులు మాత్రం ఆ సమస్యను పరిష్కరించలేదు. రోడ్డు మధ్యలోనే సమస్యను ఉంచారని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చాలా డబ్బు ఖర్చు చేస్తోందని.. కానీ ఇలాంటి నిర్లక్ష్యపు పనులతో ప్రజల పణాల ను ప్రమాదంలో పడేస్తున్నారని మండిపడుతున్నారు. వెంటనే చెట్లను తొలగించి రోడ్డును మంచిగా వేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇక ఈ రోడ్డుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. అధికారులపై నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం రోడ్ల కోసం రూ. వందల కోట్లు ఖర్చు చేస్తోందని.. మరోవైపు అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెట్లను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# భారత్ ఖతర్నాక్ ప్లాన్

**శ్రీహరికోట :** దేశ భద్రత కోసం 2029 చివరిలోపు 52 ఉపగ్రహాల ఉత్పత్తి, ప్రయోగాలు చేపట్టేలా పనులు వేగంగా పూర్తిచేయాలని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), మూడు ప్రైవేట్ కంపెనీలను కేంద్ర సర్కారు ఆదేశించింది. ఇందులో భాగంగా మొదటి ఉపగ్రహాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ప్రయోగించనున్నారు. 52 ఉపగ్రహాల్లో 21 శాటిలైట్లను అభివృద్ధి చేసి, ప్రయోగించే బాధ్యత ఇస్రోపై ఉంది. మిగతా ఉపగ్రహాలను మూడు ప్రైవేట్ కంపెనీలు తయారు చేస్తాయి. ఆయా ఉపగ్రహాలను త్వరగా లో ఎర్త్ ఆర్బిట్, జియోస్టేషనరీ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టేందుకు గడువులను కుదించే పనిలో ఉన్నామని సంబంధిత వర్గాలు మీడియాకు తెలిపాయి. ఉపగ్రహాల తయారీ కోసం ఒప్పందం చేసుకున్న మూడు ప్రైవేటు కంపెనీలకు కూడా ఈ మేరకు ఆదేశాలు అందాయని చెప్పాయి. ఉపగ్రహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆ మూడు కంపెనీలను చెప్పినట్లు తెలిపాయి. రూ.26,968 కోట్ల వ్యయంతో చేపట్టిన స్పేస్ బేస్డ్ సర్వేలెన్స్ (ఎస్‌బీఎస్) ప్రోగ్రాం 3వ దశలో భాగంగా ఈ ప్రాజెక్ట్ జరుగుతోంది. క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ 2023 అక్టోబర్‌లో దీనికి ఆమోద ముద్ర వేసింది. ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ ఆధ్వర్యంలో డిఫెన్స్ స్పేస్ ఏజెన్సీ ఈ ఉపగ్రహాలను లో ఎర్త్ ఆర్బిట్, జియోస్టేషనరీ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టే మిషన్‌కు నేతృత్వం వహిస్తోందిఎస్‌బీఎస్-3 ద్వారా చైనా, పాకిస్థాన్, హిందూ మహాసముద్ర పరిధిలోని ప్రాంతాలను విస్తృతంగా కవర్ చేస్తారు. తక్కువ రివిజిట్ టైం, మెరుగైన రిజల్యూషన్ దీని లక్ష్యం. అంతరిక్ష వ్యూహాన్ని సైతం మెరుగుపరిచే పనిలో భారత్ ఉంది. ఉపగ్రహాల ప్రాజెక్టుతో పాటు, సైనిక అవసరాల కోసం సమగ్ర అంతరిక్ష వ్యూహాన్ని



రూపొందిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో దేశీయ కార్టోసాట్ ఉపగ్రహాలు, విదేశీ కమర్షియల్ ఉపగ్రహాల సాయంతో పాకిస్థాన్ సైనిక చర్యలను ట్రాక్ చేశారు. ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ మే 12న ఇంఫాల్‌లోని సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో మాట్లాడుతూ.. 10 ఉపగ్రహాలు 24 గంటలు వ్యూహాత్మకంగా పనిచేస్తున్నాయని చెప్పారు. దేశ ప్రజల రక్షణ, భద్రతకు ఇవి ఉపయోగపడుతున్నాయని తెలిపారు. భారత్‌కి ఉన్న 7,000 కి.మీ తీరరేఖ, ఉత్తర సరిహద్దులపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇన్ స్పేస్ చైర్మన్ పవన్ కుమార్ గోయెన్‌కా కూడా భారత్ 5 ఏళ్లలో 52 ఉపగ్రహాల కన్స్టిలేషన్ ప్రవేశపెట్టే ప్రణాళికలో ఉన్నట్లు వెల్లడించారు. చైనా సైనిక అంతరిక్ష సామర్థ్యం వేగంగా పెరుగుతోంది. 2020లో 36 ఉపగ్రహాలు ఉండగా, 2024 నాటికి 1,000కు పైగా చేరాయి. వీటిలో 360 ఉపగ్రహాలు ఇంటెలిజెన్స్, సర్వైలెన్స్, రీకానసెన్స్‌కు ఉపయోగపడుతున్నాయి

## నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి గ్రీన్‌సిగ్నల్



**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ భేటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. జాతీయ క్రీడా విధానానికి కేంద్ర మంత్రి వర్గం పచ్చజెండా ఊపింది. దేశంలోని క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించిన కేంద్రం.. కొత్త క్రీడా విధానానికి ఆమోదం తెలిపింది. ఉపాధి లింక్డ్ ప్రోత్సాహక పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఉత్పాదక రంగంలో ఉద్యోగకల్పన ప్రోత్సహించేందుకు కొత్త పథకం తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా రాబోయే రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాల సృష్టికి ప్రోత్సాహకం ఇవ్వనుంది. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 99,446 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది. ఆగస్టు 1, 2025 నుంచి జూలై 31, 2027 వరకు సృష్టించే కొత్త ఉద్యోగాలకు ఈ పథకం వర్తిస్తుంది. కొత్తగా ఉద్యోగం కల్పిస్తే 15 వేల రూపాయల ప్రోత్సాహం ఇవ్వనుంది. ఈపీఎఫ్ రెండు వాయిదాలలో కేంద్ర ప్రభుత్వం చెల్లించనుంది. లక్ష రూపాయల లోపు జీతం వచ్చే ఉద్యోగులకు వర్తించనుంది. కొత్తగా ఉద్యోగం ఇచ్చిన కంపెనీలకు ప్రతినెల 3 వేల రూపాయల చొప్పున రెండు సంవత్సరాల పాటు ప్రభుత్వం చెల్లించనుంది. పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ పథకం కోసం లక్ష కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. ఆర్అండ్‌డి రంగంలో ప్రైవేట్ రంగం పెట్టుబడులను ప్రోత్సహించడానికి తక్కువ లేదంటే.. 0 వడ్డీరేట్లతో దీర్ఘకాలిక ఫైనాన్స్‌న? ప్రభుత్వం ఇవ్వనుంది. తమిళనాడు పారమాకుడి-రామంతపురం సెక్షన్ మధ్య నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 1,853 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది.

## ప్రభుత్వంలో నాయకత్వ మార్పు ఉండదు



కర్ణాటక సర్కారులో త్వరలో నాయకత్వ మార్పు జరగబోతోందని, సిద్ధరామయ్య ను తొలగించి సీఎం పదవిని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు కట్టబెట్టబోతున్నారని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఇవాళ కర్ణాటక కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి రణ్‌దీప్ సుర్జేవాలా బెంగళూరులో పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం కావడం ఆ ప్రచారానికి మరింత ఊపు తెచ్చింది. దాంతో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆ ప్రచారాన్ని మొగ్గ దశలోనే తుంచేశారు. ప్రభుత్వంలో ఎలాంటి నాయకత్వ మార్పు ఉండబోదని చెప్పారు. తాను నాయకత్వ మార్పును కోరుకోవడం లేదని, ముఖ్యమంత్రి పదవి కోసం తనకు ఏ ఎమ్మెల్యే మద్దతు అవసరం లేదని చెప్పారు. ప్రస్తుతం తమ దృష్టంతా స్థానిక సంస్థల ఎన్నికలు, 2028లో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలపై ఉందన్నారు. రణ్‌దీప్ సుర్జేవాలా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సమావేశమైంది ప్రభుత్వంలో నాయకత్వ మార్పుపై చర్చించేందుకు కాదని, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకాలపై చర్చించడానికని డీకే చెప్పారు. నాయకత్వ మార్పు జరగనుందంటూ ఎమ్మెల్యే ప్రచారం చేయడం మానుకోవాలని ఆయన సూచించారు. ఇకపై ఈ అంశాన్ని ప్రస్తావించే ఎమ్మెల్యేలపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## తమిళనాడులో భారీ పేలుడు



తమిళనాడులో ఘోర ప్రమాదం జరిగింది. పటాకుల తయారీ ప్రముఖ కేంద్రం శివకాశిలోని ఓ గోడౌన్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మరణించగా.. 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య పెరగొచ్చని అధికారులు చెబుతున్నారు. పేలుడు ధాటికి సత్తూరులోని బాణసంచా యూనిట్‌పై దట్టమైన పొగ అములుకుంది. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని బాణాసంచా గోడౌన్ నిర్వాహకులు చెబుతున్నప్పటికీ.. తరచూ ప్రమాదాలు మాత్రం జరుగుతూనే ఉన్నాయి.

## థాయిల్యాండ్ ప్రధాని షినవత్రాపై వేటు



**థాయిల్యాండ్:** థాయిల్యాండ్ ప్రధాని పెటంగటార్న్ షినవత్రాపై వేటు వేశారు. ఆ దేశ రాజ్యాంగ కోర్టు ఇవాళ ఆ సస్పెన్షన్ విధించింది. పొరుగు దేశం కంబోడియాతో జరిగిన ఫోన్ సంభాషణ కేసులో విచారణ చేపట్టిన కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ప్రధానమంత్రి పదవి నుంచి తప్పిస్తూ రాజ్యాంగ కోర్టు 7-2 తేడాతో తీర్పును వెలువరించింది. జూలై ఒకటో తేదీ నుంచి ప్రధాని షినవత్రా సస్పెన్షన్ అమలులోకి రానున్నది. కంబోడియాతో బోర్డర్ చర్చలు నిర్వహిస్తున్న వేళ.. షినవత్రా తన విలువలు మరిచినట్లు కన్జర్వేటివ్ సేనేటర్లు ఆరోపించారు. ప్రధాని ప్రవర్తన వల్లే బోర్డర్ సమస్య మరింత జఠిలమైందని, దాని వల్ల మే నెలలో సీమాంతర ఘర్షణలు చోటుచేసుకున్నట్లు సేనేటర్లు ఆరోపించారు. ఆ ఘర్షణల్లో ఓ కంబోడియా సైనికుడు ప్రాణాలు కోల్పోయాడు. చర్చలకు చెందిన ఫోన్ కాల్ లీక్ కావడంతో షినవత్రాపై ఆరోపణలు నమోదు అయ్యాయి. కంబోడియా రాజకీయవేత్తను అంకుల్ అని సంబోధించడం.. మిలిటరీ కమాండర్‌ను ప్రత్యర్థిగా భావిస్తూ కామెంట్ చేసినట్లు షినవత్రాపై ఆరోపణలు ఉన్నాయి. రాజ్యాంగ తీర్పును సవాల్ చేస్తూ మరో 15 రోజుల్లోగా ప్రధాని షినవత్రా తన వాదనలను వినిపించుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఆమె కేసును డిస్మిస్ చేస్తారు. ఈ సమయంలో తాత్కాలిక దేశ ప్రధానిగా.. డిప్యూటీ పీఎం సురియా జున్‌గ్రున్‌గ్రుంగిట్ విధులు నిర్వర్తించనున్నారు. ఒకవేళ పెటంగటార్న్ షినవత్రాను డిస్మిస్ చేస్తే, ప్రధాని బాధ్యతల నుంచి సస్పెండ్ అయిన రెండో వ్యక్తిగా ఆమె నిలుస్తారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.